PRAJASAKTI Regd.No. 15795/68

# ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 254 | విజయవాడ, గురువారం 17 ఏప్రిల్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 17 April 2025 | Rs

భారత్ చైనా సంబంధాలు బలపడాలి

- సిపిఎం కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన చైనా రాయబారి
- ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబికి అభినందనలు

7

ఢిల్లీ సూపర్ గెలుపు 8

రాజస్థాన్‌పై విజయంతో మళ్లీ టాప్‌లోకి క్యాపిటల్స్

## హిందూయేతరులను దేవాలయాల నిర్వహణకు

# అనుమతిస్తారా?

- కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ప్రశ్న
- వక్ఫ్ చట్టంలో 3 అంశాలపై స్టే కోసం పరిశీలన
- నేడు కొనసాగనున్న విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ (సవరణ) చట్టంలో చేసినట్లుగా, దేవాలయాలను నిర్వహించే సంస్థలలో హిందూయేతరులను చేర్చడానికి అనుమతిస్తారా.. అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు బుధవారం నిలదీసింది. హిందూ ఎండోమెంట్ల సలహా బోర్డులో హిందూయేతరులను ఎందుకు ఉంచకూడదు.. అని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. వక్ఫ్ సవరణ బిల్లు చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం బుధవారం ప్రారంభించింది.

వక్ఫ్ సవరణ చట్టంలో మూడు అంశాలపై స్టేకు అవకాశం ఉందని, కాబట్టి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడాన్ని పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను చేర్చడం, వక్ఫ్ ఆస్తులపై వివాదాలను పరిష్కరించడంలో కలెక్టర్ల అధికారాలు, వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను కోర్టులు డీ-నోటిఫై చేయడం వంటి నిబంధనలు ఇందులో ఉన్నాయి. అయితే ధర్మాసనం ఆ మేరకు ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. కానీ నేడు (గురువారం) ఈ విషయాన్ని మళ్ళీ విచారించనుంది. సవరణ చట్టంలోని కొన్ని నిబంధనలు తీవ్రమైన పరిణామాలను కలిగి ఉన్నాయని, అందువల్ల, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడాన్ని పరిశీలిస్తామని పేర్కొంది.

వక్ఫ్ బిల్లు చట్టబద్ధతను సవాల్ చేస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి, కాంగ్రెస్ ఎంపి మహమ్మద్ జావేద్, టిఎంసి ఎంపి మహువా మొయిత్ర, ఎస్‌పి ఎంపి జియా ఉర్ రెహమాన్, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హసన్, సిపిఐ, వైసిపి, డిఎంకె పార్టీలు, టివికె అధినేత విజయ్, జమైత్ ఉలేమా హింద్, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారాదని ధర్మాసనం ముందు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు. "చట్టం ప్రకారం" అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని కపిల్ సిబాల్ విన్నవించారు. "చట్టం ప్రకారం" అనే పదబంధం ఇస్లాం మిగతా 7లో

## రాష్ట్ర పరిస్థితిని

# అర్థం చేసుకోండి

- పన్నుల్లో వాటా 50 శాతానికి పెంచాలి
- స్థానిక సంస్థల గ్రాంట్లలో వెయిటేజీపై ప్రతిపాదనలు
- అమరావతికి 47 వేల కోట్లు కావాలి
- 16వ ఆర్థిక సంఘానికి సిఎం చంద్రబాబు నివేదన

## పునర్నిర్మాణానికి చేయూతనివ్వండి

పనగారియా బృందంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్, పయ్యావుల కేశవ్ తదితరులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రస్తుత రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అధిక నిధులు వచ్చేలా చూడాలని 16వ ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. బుధవారం సచివాలయంలో అరవింద్ పనగారియా నేతృత్వంలోని ఆర్థిక సంఘం బృందంతో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విభజన అనంతర పరిణామాలు, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు, 2019 నుంచి 2024 వరకు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎదుర్కొన్న గడ్డు పరిస్థితులను వివరించారు. రాష్ట్రాన్ని అదుకునేందుకు పన్నుల్లో వాటాను పెంచాలని ఆర్థిక సంఘాన్ని బాబు కోరారు. ప్రస్తుతం 41 శాతం వాటాను అన్ని రాష్ట్రాలకు పంచుతున్నారని, దీనిని 50 శాతానికి పెంచాలని సూచించారు. అలాగే హారిజాంటల్ డివల్యూషన్ల పంపకాల్లో దక్షిణాది రాష్ట్రాలకు వాటా నిధులు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నాటికి ఈ వాటా 15.80 శాతంగా ఉందని, దీనివల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాం లో దాదాపు 93 కేంద్ర పథకాలు రాష్ట్రంలో నిలిచిపోయాయని, వాటిల్లో తిరిగి 72 పథకాలను పునఃప్రారంభించామని ఈ సమావేశంలో చంద్రబాబు వివరించారు. ఇక కొత్త రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, ఇతర రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. వీటన్నింటికీ నిధుల కొరత ఉందని, అందుకే రాష్ట్రానికి ఎక్కువ నిధులు వచ్చేలా సిఫార్సులు చేయాలని కోరారు. ఇదే సమయంలో రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కొత్త ప్రయత్నాలను కూడా ఆయన ఆర్థిక సంఘానికి వివరించారు. ప్రధానంగా 2047 విజన్ సిద్ధం చేసుకుని, అన్ని రంగాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పి-4 విధానం ద్వారా అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా పైకి తీసుకువచ్చేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏడాదికి 15 శాతం వృద్ధితో తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లకు చేర్చేలా, నిరుద్యోగాన్ని రెండు శాతం కన్నా తక్కువ ఉండేలా, ఎగుమతులను 450 బిలియన్ డాలర్లకు పెంచేలా ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ఇవన్నీ సాధించేందుకు 40 లక్షల కోట్ల పెట్టుబడులు కూడా అవసరమవుతాయని పేర్కొన్నారు. అందుకే కేంద్రం నుంచి మిగతా 7లో

## అందరితో చర్చించాకే సిఫార్సులు

- కేంద్రం, శాఖలతో కూడా చర్చిస్తాం
- జనాభా ప్రాతిపదికపై వినతులు వస్తున్నాయి
- ఆర్థికసంఘం చైర్మన్ పనగారియా వెల్లడి
- 'హోదా'పై ముక్తసరి సమాధానం

2

16వ ఆర్థిక సంఘం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

## నిధుల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వండి

ఆర్థిక సంఘానికి సిపిఎం రాష్ట్ర కమిటీ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రం షరతుల మేరకు అమలు చేస్తున్న సంస్కరణ వల్ల రాష్ట్రం ఆర్థికలోటుతోపాటు తీవ్ర ఇబ్బందులు పడుతోందని, ఈ నేపథ్యంలో నిధుల కేటాయింపులో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. అరవింద్ పనగారియ ఆధ్వర్యాన రాష్ట్రానికి వచ్చిన ఆర్థిక సంఘం ప్రతినిధులకు బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటీ తరుపున రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి ట్యాక్సులు ఇతర రూపాల్లో వస్తున్న నిధుల్లో 50 శాతం వాటా రాష్ట్రాలకు ఇవ్వాలని ఈ వినతిపత్రంలో కోరారు. సంస్కరణలు రుద్దుతున్న కేంద్రం విభజన హామీలను మాత్రం అమలుచేయడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన ప్రత్యేక హోదా హామీని అమలు చేయలేదని, ఆర్థిక లోటు అంశాలను భర్తీ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ఖర్చు ఆదాయాన్ని మించిపోతోందని, వచ్చే పదేళ్ల వరకూ ఆర్థికలోటును పూడ్చేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర రుణాలను రద్దు చేయాలని కోరారు. స్థానిక సంస్థలకు ప్రత్యేక గ్రాంటు కేటాయించాలని కోరారు. కేంద్రం ప్రాయోజిత పథకాలకు రాష్ట్రాల వాటా నిమిత్తం లేకుండా కేంద్రం నిధుల విడుదల చేయాలని కోరారు. తుపానులు, వరదల ముప్పును అధిగమించేందుకు జాతీయ విపత్తు నిధులను పెంచాలని కోరారు. రాష్ట్రంలో విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో ఫార్మాతోపాటు అనేక పరిశ్రమల్లో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని, అటువంటి చోట్ల ప్రమాదాల నివారణకు, బాధితులను ఆదుకునేందుకు నిధులు కేటాయించాలని కోరారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం పూర్తి సాయం అందించాలని, ప్రపంచబ్యాంకు, ఇతర సంస్థల నుండి రుణం కాకుండా కేంద్రమే నిధులివ్వాలని కోరారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని ప్రధాని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ట్రైబల్ సబ్‌ప్లానులో 90 శాతం నిధులను కేంద్రమే భరించేలా చూడాలని కోరారు. పిజివిటిల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ రంగం కుచించుకుపోవడం, ప్రైవేటు రంగం పెరగడం అందులోనూ రిజర్వేషన్ల అమలు లేకపోవడంతో షెడ్యూలు కులాల అభివృద్ధికి అవకాశాలు తగ్గాయని, ఉపాధి లేక మిగతా 7లో

# 'ఉపాధి'కి లేని 'హామీ'

- రాష్ట్రంలో 100 రోజులు కూడా దొరకని పని
- వేతనమూ 14 శాతం తక్కువ
- ఏడాదిలో రూ.661 కోట్లు నష్టపోయిన ఉపాధి కార్మికులు
- 'లిబ్‌టెక్ ఇండియా' సర్వేలో వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు పని కల్పించి వారిని ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం అమలులో రాష్ట్రం వెనకబడింది. కార్మికుల సంఖ్య పెరిగినా ఉపాధి లేకపోవడంతో నిర్దేశించిన వేతనాన్నీ కార్మికులు పొందలేకపోయారు. లిబ్‌టెక్ ఇండియా సంస్థ 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకూ ఉపాధి హామీపై నిర్వహించిన సర్వే ఈ విషయం తేల్చింది. ప్రభుత్వ నివేదికల ఆధారంగానే తాము ఈ రిపోర్టు తయారు చేసినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో 27 జిల్లాలకుగానూ 17 జిల్లాల్లో ఉపాధి పని తగ్గి, ప్రతి కుటుంబం సగటున 6 శాతం(54.98 నుండి 51.62) పనిదినాలను కోల్పోయింది. దేశ వ్యాప్తంగా ఈ తగ్గుదల 3.6 శాతంగా ఉంది. బయట ఉపాధి దొరక్క పనికోసం నమోదు చేసుకుంటున్న కుటుంబాలు 3.1 శాతం పెరిగాయి. పని పొందిన కుటుంబాలు 0.8 శాతం మాత్రమే నమోదయ్యాయి. ఉపాధి పథకం కింద జాతీయస్థాయిలో ఏడుశాతం పనిదినాలు తగ్గితే ఎపిలో 5.2 శాతంగా ఉంది. 100 రోజులు పనిపొందిన కుటుంబాల సంఖ్య 14.8 శాతం నుండి 10.9 శాతంకు పడిపోయింది. జాతీయ స్థాయి సగటుతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. విజయనగరం జిల్లాల్లో అత్యధికంగా 17.8 శాతం, శ్రీసత్యసాయి జిల్లాలో 18.2 శాతానికి పనిదినాలు తగ్గాయి. వెనుకబడిన ప్రాంతాల్లోనూ ఉపాధి కల్పించలేని పరిస్థితి నెలకొంది. ఉపాధి పనుల్లో ఖర్చులకు సంబంధించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చిన తరువాత ఈ తరుగుదల మరింత పెరిగిందని నివేదికలో పేర్కొన్నారు. 2023తో పోల్చితే 2024 ఏప్రిల్‌లో 52.3 శాతం ఎక్కువ పనిదినాలు నమోదయ్యాయి. జులై 2023తో పోల్చితే 56.4 శాతం తగ్గాయి. సెప్టెంబరు, ఫిబ్రవరి మధ్య సభ్యత్వ నమోదులో పెరుగుదల కనిపించినా ఉపాధి పెరుగుదల లేదు. చట్టం ప్రకారం ప్రకటించిన వేతనంతో పోలిస్తే ఎపిలో కార్మికులు 14 శాతం తక్కువ(గత ఏడాది9.7 శాతం) వేతనం పొందారు. దీనివల్ల వారు పొందాల్సిన వేతనం రూ.661 కోట్లు నష్టపోయారు. ఒక్కో ఇంటికి వచ్చే ఆదాయం రూ.294 తగ్గింది. ఉపాధి కల్పన లెక్కల ప్రకారం రూ.13,484 పొందాల్సిన కుటుంబాలు రూ.13,198 మాత్రమే పొందాయి. అంతకు ముందున్న వేతనం ఇస్తే ఒక్కో ఇంటికి అదనంగా రూ.1531 పెరిగి ఆదాయం రూ.14,721 పొందేవారు. 2021 - 2022 తరువాత జాబ్‌కార్డుల్లో సభ్యుల సంఖ్య 1.95 లక్షల నుండి 2.72 లక్షలకు పెరిగినా పథకం అమలు చేయడంలోనూ, కార్మికులకు ఉపాధి కల్పించడంలోనూ ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపించింది.

## తదుపరి సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ బిఆర్ గవాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ గవాయ్ పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సిఫారసు చేశారు. మే 13న సిజెఐ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుంది. దీంతో 51వ సిజెఐగా జస్టిస్ గవాయ్ మే 14న బాధ్యతలు చేపడతారు. ఆయన సిజెఐగా 6 నెలలు పదవిలో ఉండనున్నారు. నవంబర్‌లో ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. కాగా, సిజెఐగా బాధ్యతలు నిర్వహించే రెండో దళిత వ్యక్తి జస్టిస్ గవాయ్. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న మిగతా 7లో

# దూసుకొచ్చిన మృత్యువు

- 'ఉపాధి' కార్మికులపైకి వ్యాను
- ముగ్గురు దుర్మరణం

మాణిక్యాలరావు గంగాదేవి పావని

ప్రజాశక్తి- మొగల్తూరు

వ్యాను అదుపు తప్పి ఉపాధి కార్మికులపైకి దూసుకెళ్లింది. దీంతో, ముగ్గురు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం చోటుచేసుకున్న ఈ విషాద ఘటనకు సంబంధించి ఎస్ఐ జి.వాసు తెలిపిన వివరాల ప్రకారం. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు పంచాయతీ సుబ్రహ్మణ్యేశ్వరం (నక్కావారిపాలెం) గ్రామానికి చెందిన ఉపాధి కార్మికులు నల్లంవారితోట, పెద్దపల్లవపాలెం గ్రామాల మధ్య ఉన్న పంట బోదెలో పూడిక తొలగించేందుకు కొలతలు తీసుకుంటున్నారు.

గుంటూరు జిల్లా నరసరావుపేట నుంచి మొగల్తూరు వంట నూనె లోడుతో వెళ్తున్న వ్యాను అదుపు తప్పి వారిపైకి దూసుకు వెళ్లడంతో సంఘటన స్థలంలోనే గుబ్బల గంగాదేవి (55), కడలి పావని (45) మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన గంగాదేవి భర్త మాణిక్యాలరావు (62), గుడాల సత్యనారాయణలను తొలుత నరసాపురం ప్రభుత్వాస్పత్రికి, పరిస్థితి విషమంగా ఉండడంతో ఆ తర్వాత భీమవరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మాణిక్యాలరావు మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. నరసాపురం ఆస్పత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు.

**ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గ్రామస్తుల ఆందోళన**

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, గాయపడిన ఉపాధి కార్మికునికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ నరసాపురం ప్రభుత్వాస్పత్రి వద్ద గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన గుడాల సత్యనారాయణకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## 'కియా' దొంగలు అరెస్ట్

- 8 మందికి రిమాండ్

ప్రజాశక్తి - పెనుకొండ

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ సమీపంలో ఉన్న కియా కార్ల పరిశ్రమలో 900 ఇంజన్లను దొంగిలించిన ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. ఎనిమిది మంది నిందితులను పెనుకొండ పోలీసులు అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కియా యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టిన పోలీసులు తమిళ నాడుకు చెందిన పటాన్ సలీం, వినాయక మూర్తి, మణికంఠ, ఆర్ముగన్, అర్జున్, మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరందరూ గతంతో కియా పరిశ్రమలో ఉద్యోగం చేసి తర్వాత మానేసినవారు. నిందితులను పెనుకొండ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. కోర్టు అనుమతితో పోలీసు కస్టడీకి తీసుకుని వారిని విచారణ చేసే అవకాశం ఉంది. నిందితులు దొంగలించిన ఇంజన్లను బోట్లకు, చెరుకు రసం మిషన్ల వారికి అమ్మినట్లు సమాచారం.

# ఆగని ఎన్‌కౌంటర్లు

- ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి
- ఈ ఏడాదిలో 140 మంది హతం
- అందులో 120 మంది బస్తర్‌లోనే మరణం

కొండగావ్ : మావోయిస్టులపై ఎన్‌కౌంటర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్, నారాయణ్‌పూర్ సరిహద్దుకు సమీపంలోని కొండగావ్ జిల్లాలోగల కిలాం-బార్గమ్ గ్రామాల్లో మంగళవారం రాత్రి ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. వారి నుంచి ఒక ఏకే47 రైఫిల్, మరికొన్ని పేలుడు పదార్థాలు దొరికినట్టు పోలీసులు తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జీ), బస్తర్ ఫైటర్స్ కాల్పులు జరిపినట్లు చెప్పారు . మృతుల్లో ఒకరు తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యుడు (డివిసిఎం) హల్దార్‌గా గుర్తించారు. ఆయనపై రూ. 8 లక్షల బహుమతి ఉంది. అలాగే ఏరియా కమిటీ సభ్యుడు (ఎసిఎం) రామేపై రూ. 5 లక్షల బహుమతి ఉంది.

**ఈ ఏడాదిలో 140కి చేరిన మృతుల సంఖ్య**

తాజా ఘటనతో ఈ ఏడాది ఎన్‌కౌంటర్లలో మరణించిన మావోయిస్టుల సంఖ్య 140కి చేరింది. వీరిలో 123 మంది బస్తర్ ప్రాంతంలోనే మరణించారు. కొండగావ్, బస్తర్ జిల్లాలను 'మావోయిస్టుల నుంచి విముక్తి' చేస్తామని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రకటించింది. ఇదే విషయాన్ని గత డిసెంబర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు తెలిపింది. అమిత్‌షా పెట్టిన డెడ్‌లైన్ ప్రకారం. ఛత్తీస్‌గఢ్‌లోని బిజెపి సర్కార్ మావోయిస్టులను ఖతం చేసే ప్రక్రియను మరింత ముమ్మరం చేసింది. అయితే ఎన్‌కౌంటర్ల పేరిట బిజెపి ప్రభుత్వం సృష్టిస్తున్న మారణహోమంపై ప్రజాసంఘాలు, పౌర సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## ఉర్దూ పరాయి భాష కాదు

- అది ఇక్కడ పుట్టిందే
- దానిని ఏ మతంతోనూ ముడిపెట్టలేము
- సుప్రీంకోర్టు తీర్పు

7

## ప్రైవేట్ పాఠశాలల్లో 28 నుంచి ఉచిత సీట్లకు దరఖాస్తులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో పేద పిల్లల ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరంలో ఒకటో తరగతి ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయని సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత గ్రామ సచివాలయం, మండల విద్యావనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి మే 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఇతర విషయాల కోసం సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించవచ్చని, అదే విధంగా టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు నమోదు చేయాలని ఆదేశించారు.

## ఇద్దరు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్ర శాసనమండలికి నూతనంగా ఎంపికైన ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, జి శ్రీనివాసులు నాయుడు బుధవారం శాసనసభ భవనంలోని తన ఛాంబర్‌లో మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు వారితో ప్రమాణం చేయించారు. అనంతరం శాసనమండలి నియమ, నిబంధనలకు సంబంధించిన పుస్తకాలతో కూడిన కిట్ బ్యాగ్‌ను ఎమ్మెల్సీలకు ఛైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, నూతన ఎమ్మెల్సీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసులకు ఎబిసిడి అవార్డులు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులకు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఎబిసిడి అవార్డులను బుధవారం అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పి అద్నాన్ నయూమ్‌అస్మి నేతృత్వంలోని టీమ్ హత్య కేసును చాకచక్యంగా ఛేధించినందుకు ప్రథమ బహుమతి, శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న నేతృత్వంలోని టీమ్ శిశువు హత్యకు సంబంధించి 26 ఏళ్ల పాత కేసును ఛేధించినందుకు ద్వితీయ బహుమతికి ఎంపిక చేశారు. విజయనగరం జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ నేతృత్వంలోని టీమ్ సైబర్ క్రైమ్ (డిజిటల్ అరెస్ట్) కేసును చాకచక్యంగా ఛేధించినందుకు తృతీయ బహుమతి, గుంటూరు జిల్లా ఎస్‌పి ఎస్ సతీష్‌కుమార్ నేతృత్వంలోని టీమ్ విజయవంతంగా చేబ్రోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక హత్య కేసును చాకచక్యంగా ఛేధించినందుకు కూడా తృతీయ బహుమతి అందజేశారు. సకాలంలో నిందితులను అరెస్ట్ చేసినందుకు పోలీస్ అధికారులను డిజిపి అభినందించారు.

## ప్రత్యేక హోదా ఇవ్వాలి

- ఆర్థిక సంఘానికి కాంగ్రెస్ వినతి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కేంద్ర ఆర్థిక సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ కోరింది. అదేవిధంగా స్థానిక సంస్థలకు గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయలేదని, పోలవరం నిర్వాసితులకు పునరావాసం, నిర్మాణంలో లోపాలపై న్యాయ విచారణ తదితర అంశాలను ప్రధానంగా ఆర్థిక సంఘం ముందు ప్రస్తావించింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి విజయవాడలోని నోవొటెల్‌లో 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను బుధవారం కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించారు.

**ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006**

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,**
**ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,**
**అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,**
**గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
**editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

## ఏ పద్ధతో నిర్ణయించలేదు

- అమరావతిలో 30 వేల ఎకరాలపై మంత్రి నారాయణ

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

అమరావతిలో ఎయిర్‌పోర్టు నిర్మాణం, స్మార్ట్ ఇండస్ట్రీస్‌కు, అవసరమైన 30 వేల ఎకరాల భూమిని సేకరించాలా, సమీకరించాలా అనే విషయాన్ని ఇంకా తేల్చలేదని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. బుధవారం ఉదయం వెలగపూడి సెక్రటేరియట్లో ఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతి నిర్మాణం అంటే మౌలిక వసతుల కల్పన మాత్రమే కాదని, జనాభా రావాలని, యువతకు ఉద్యోగాలు రావాలని ఇవి జరగాలంటే స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని అన్నారు. రైతుల భూముల ధరలు నిలవాలన్నా, పెరగాలన్నా పరిశ్రమల ఏర్పాటు ముఖ్యమని పేర్కొన్నారు. అమరావతిలో కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఉద్యోగాలు కల్పించాలని సిఎం నిర్ణయించారని తెలిపారు. దీనికోసం విదేశీ పెట్టుబడిదారులు వస్తారని, దీనికోసం ఎయిర్‌పోర్టు అవసరమని పేర్కొన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఐదువేల ఎకరాల భూమి అవసరమని అన్నారు. ఇప్పటికే అమరావతిలో 64 వేలకోట్ల విలువైన పనులకు ఆమోదం లభించిందని, చాలా వరకూ టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభమయ్యాయని చెప్పారు. దీనిపై కొంతమంది అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, వాటిని నమ్మొద్దని కోరారు.

## సోనియా, రాహుల్‌పై చార్జ్‌షీట్‌ను ఖండించిన ఎపిసిసి

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

నేషనల్ హెరాల్డ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీపై ఇడి చార్జ్‌షీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటే బిజెపికి భయం పట్టుకుందని, దేశంలో కాంగ్రెస్ ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతుందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సిబిఐ, ఇడిలను తన సొంత ఏజెన్సీలుగా వాడుకుంటుందన్నారు. మనీతో సంబంధం లేని కేసులో మనీ ల్యాండరింగ్ జరిగిందని ఆరోపించడం అత్యంత దారుణమన్నారు. బిజెపిపైనే ప్రజలు చార్జ్‌షీటు వేసే సమయం దగ్గరపడిందని తెలిపారు. అదాని వంటి వాళ్లకు దేశాన్ని ఎలా దోచి పెడుతున్నారో ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు.

# అందరితో చర్చించాకే సిఫార్సులు

- కేంద్రం, శాఖలతో కూడా చర్చిస్తాం
- జనాభా ప్రాతిపదికపై వినతులు వస్తున్నాయి
- ఆర్థికసంఘం ఛైర్మన్ పనగారియా వెల్లడి
- 'హోదా'పై ముక్తసరి సమాధానం

సమావేశంలో మాట్లాడుతున్న పనగారియా

**ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి**

అన్ని రాష్ట్రాలతో చర్చించిన తరువాతే అవసరమైన సిఫార్సులు చేస్తామని 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా చెప్పారు. బుధవారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రధానంగా ఏయే అంశాలతో సిఫార్సులు ఉంటాయన్నది వివరించారు. 28 రాష్ట్రాలకు వాటా నిధులను ఎలా పంపకాలు చేయాలన్నదానితోపాటు స్థానిక సంస్థలకు నిధుల విడుదల, ప్రకృతి వైపరీత్యాల నివారణకు నిధులు వంటి అంశాలపై సిఫార్సులు ఉంటాయని తెలిపారు. ఎస్‌జిఎస్‌టి, మద్యంపై పన్ను వంటివి నేరుగా రాష్ట్రాలకే దక్కుతాయని, మిగిలిన కీలక పన్నులు కేంద్రం వసూలు చేసి రాష్ట్రాలకు కొంత శాతం తిరిగి ఇస్తుందని చెప్పారు.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌తో కలుపుకొని 23 రాష్ట్రాల్లో అధ్యయనం చేసినట్టు ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. మరో ఐదు రాష్ట్రాల్లో కూడా త్వరలో పర్యటిస్తామన్నారు. రాష్ట్రాల్లో ప్రభుత్వం ఇతర వర్గాల నుంచి అభిప్రాయాలు తీసుకోవడంతోపాటు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర శాఖల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఆ తరువాతే రాష్ట్రపతికి పూర్తి స్థాయి సిఫార్సులతో నివేదిక సమర్పిస్తామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు తమ దృష్టికి అనేక అంశాలు తీసుకువచ్చారన్నారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రత్యేకంగా ఫోటో ప్రదర్శన కూడా చూపించి వివరాలను సమర్పించారన్నారు. ఆయన వివరణ ఆకట్టుకునేదిగా ఉందని ప్రశంసించారు. జనాభా ప్రాతిపదికన వాటా నిధులు పంపకాలు చేసే విషయంలో జననాల రేటుపై చంద్రబాబు చర్చించారని, ఇదే అంశంపై ఆసోం కూడా తమతో మాట్లాడగా, తమిళనాడు ప్రభుత్వం బహిరంగంగానే తమ అభిప్రాయాలను చెప్పిందని గుర్తు చేశారు. దీనిపై నిశితంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని పనగారియా వ్యాఖ్యానించారు. కొత్త కమిషన్ సిఫార్సుల్లో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఉంటుందా అన్న ప్రశ్నకు ఆయన ముక్తసరిగా సమాధానం చెప్పడం విశేషం. గతంలో ఈ అంశం ప్లానింగ్ కమిషన్ చూసేదని, తరువాత కాలంలో దీనిని రద్దు చేసిన తరువాత నీతీ అయోగ్ చూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. నీతీఅయోగ్ కూడా దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని మాత్రమే ఆయన సమాధానంగా చెప్పడం గమనార్హం. విలేకరుల సమావేశంలో ఆర్థిక సంఘం సభ్యులు మనోజ్ పాండా, అన్నే జార్జ్ మాథ్యూ, కమిషన్ కార్యదర్శి రిత్విక్ పాండే, జాయింట్ సెక్రటరీ కెకె మిశ్రాతోపాటు ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి నివాస్ జనార్ధన్ పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు ఆర్థిక సంఘం సహకరించాలి

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు పూర్తి స్థాయిలో సహకరించాలని 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగరియాను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. సచివాలయంలోని సిఎంఒలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులతో కలిసి ఆయన ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి గ్రామాన్ని డిజిటల్ పంచాయతీగా అభివృద్ధి చేసేందుకు వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయం, వ్యవసాయం, మార్కెట్ యార్డులు, రోడ్ల సదుపాయాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏకీకృత సేవల విధానం, సిబ్బంది నియామకాలతోపాటు నైపుణ్యం, సామర్థ్యాల పెంపు, క్షేత్రస్థాయిలో వ్యవస్థను బలోపేతం చేసేందుకు వీలుగా సమూల మార్పులు తీసుకొస్తున్నామన్నారు. గ్రామాల్లో కలప మొక్కల పెంపకం, ఎకో టూరిజం, అభివృద్ధి, సినిమా రంగం, మీడియా వ్యవస్థల నిర్వహణకు అనువైన పరిస్థితులు తీసుకురావడం, ఇతర స్థానిక ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపరచడంతో ఆర్థిక వృద్ధికి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు ఆర్థిక సంఘం సహకారం తప్పనిసరి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

## పన్నుల వాటాలో ప్రత్యేక బోనస్

- ఆర్థిక సంఘానికి వైసిపి విజ్ఞప్తి

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

పన్నుల వాటా లెక్కకు 2011 జనాభాను పరిగణనలోకి తీసుకున్నారని, 1971 తరువాత పలు రాష్ట్రాల్లో జనాభా తగ్గిందని, దీనివల్ల ఆయా రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని ఆర్థికశాఖ మాజీ మంత్రి, వైసిపి నేత బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. 16వ ఆర్థిక సంఘానికి వైసిపి తరఫున వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలని కోరారు. జనాభా నియంత్రించిన రాష్ట్రాలకు పన్నుల వాటాల్లో ప్రత్యేక బోనస్ ఇవ్వాలని కోరారు. 14వ ఆర్థిక సంఘంలో డాక్టర్ వైవి రెడ్డి రాష్ట్రాల వాటాను 32 శాతం నుండి 42 శాతానికి పెంచుతూ సిఫార్సు చేశారని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం డాక్టర్ ఎన్‌కె సింగ్ 41 శాతం ఇచ్చారని, 42 శాతం సిఫార్సు చేసినా వాస్తవంగా నిధులు వచ్చే సరికి పదిశాతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. అంటే రాష్ట్రానికి నికరంగా వచ్చేది 32 శాతమేనని తెలిపారు. కేంద్రం సెస్సులు, సర్‌ఛార్జీల పేరుతో కోత పెడుతోందన్నారు. ఈ నేపథ్యంలో పన్నుల వాటాలో 50 శాతం నిధులు రాష్ట్రాలకు ఇవ్వాలని వైసిపి తరఫున కోరామని వివరించారు. రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ తర్వాత 14, 15 ఆర్థిక సంఘాలు వచ్చాయని, 14వ ఆర్థిక సంఘం సమయంలో టిడిపి, 15వ ఆర్థిక సంఘం సమయంలో వైసిపి అధికారంలో ఉన్నాయని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 2014-19 మధ్యలో ఎక్కువ అప్పు చేశారని అన్నారు. 2019-20 మధ్యలో కోవిడ్ ఉన్నా వైసిపి ప్రభుత్వంలో చేసిన అప్పు శాతం తక్కువని పేర్కొన్నారు. ఈ లెక్కలను కేంద్ర ప్రభుత్వ విభాగాలే తేల్చిచెబుతున్నాయని వివరించారు. వైసిపి ప్రభుత్వంపై విషం చిమ్మిన వారందరూ ఇప్పుడు ఏమయ్యారని రాజేంద్రనాథ్ ప్రశ్నించారు. రాజధాని విషయంలోనూ ఇష్టం వచ్చినట్లు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి

- వక్ఫ్ చట్ట సవరణను విరమించుకోవాలి

విజయనగరంలో ర్యాలీ చేస్తున్న ముస్లిములు

**ప్రజాశక్తి - యంత్రాంగం**

వక్ఫ్ చట్ట సవరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ప్రజల మధ్య కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని పలువురు వక్తలు విమర్శించారు. వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ముస్లిము మైనార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నంద్యాల, విజయనగరం, పల్నాడులో భారీ నిరసన ర్యాలీలు నిర్వహించారు.

నంద్యాలలో గాంధీచౌక్ ముందు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజల మధ్య కేంద్ర ప్రభుత్వం చిచ్చు పెడుతోందని విమర్శించారు. హిందూ దేవస్థానంలో హిందువులు మాత్రమే ఉండాలని చెప్పడం ఎవరు కాదనరని, వక్ఫ్ బోర్డులో అన్యమతస్తులను చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, నాయకులు కెఎండి గౌస్ మాట్లాడుతూ... తిరుమలలో అన్యమతస్తులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పి, వక్ఫ్ సవరణకు మద్దతు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వక్ఫ్ సవరణ విరమించుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ... టిడిపి కూటమి ప్రభుత్వం ఈ బిల్లును వ్యతిరేకించాలని కోరారు. ముస్లిం జెఎసి నాయకులు అబ్దుల్ సమద్, ఎస్‌డిపిఐ నాయకులు ఏజాజ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో ముస్లిములు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఉర్దూ పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ మూడు లాంతర్లు మీదుగా ఎమ్‌జి రోడ్డు, గంట స్తంభం, కన్యకా పరమేశ్వరి జంక్షన్, సిఎంఆర్ జంక్షన్, బాలాజీ మార్కెట్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ముస్లిము మైనారిటీ నాయకులు మహమ్మద్ నిజాం, షకీర్ షేక్, అక్బర్ షరీఫ్, ఎమ్‌డి ఇక్బాల్, షేక్ ముస్తాదీన్, మున్వర్ బాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, డిబిఎస్‌యు నాయకులు పి.చిట్టిబాబు, బిఎస్‌పి నాయకులు పి.వెంకటరమణ మాట్లాడారు. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న వక్ఫ్ బోర్డును రద్దు చేసి ముస్లిముల మనోభావాలను దెబ్బతీసిందని, వక్ఫ్ ఆస్తులు ప్రభుత్వానికో లేదా ఏ సంస్థకో చెందినవి కావని, ముస్లిముల అభివృద్ధి కోసం పూర్వీకులు దానధర్మాలు చేసి ఇచ్చిన ఆస్తులని స్పష్టం చేశారు. ఈ ఆస్తులపై బిజెపి ప్రభుత్వం కన్నేసిందని, సవరణ పేరుతో వాటిని దోచుకోవాలని కుట్ర పన్నుతోందని విమర్శించారు. పల్నాడు జిల్లా మాచర్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి ముస్లిములు ర్యాలీ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి... రాజ్యాంగాన్ని కాపాడాలని నినదించారు. అనంతరం తహశీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని ఇచ్చారు. కారంపూడిలో ర్యాలీ నిర్వహించారు.

## ఉచ్చులో చిక్కుకుని చిరుత మృతి

మృతి చెందిన చిరుత

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ (అన్నమయ్య జిల్లా)**

అటవీ ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న చిరుత పులి ఫారెస్ట్ అధికారుల వైఫల్యం వల్ల మృతి చెందింది. ఈ ఘటన అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలోని పొన్నేటిపాలెం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పొన్నేటిపాలెం సమీపంలోని పోలాల వైపు నీటి కోసం వెళ్లిన ఆడ చిరుత ప్రమాదవశాత్తు వేటగాళ్ల వేసిన ఉచ్చులో చిక్కుకుంది. గమనించిన గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని అందించారు. ఫారెస్ట్ సిబ్బంది బీట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవి, ఎఫ్‌ఆర్‌ఒ జయప్రసాద్ రావు, సబ్ డిఎఫ్‌ఒ శ్రీనివాసులు అక్కడకు చేరుకున్నారు. చిరుతను రక్షించేందుకు తీసుకోవలసిన ప్రణాళికలను అధికారులు సిద్ధం చేయలేకపోయారు. ఉచ్చులో బిగిసుకున్న చిరుత విడిపించుకోవడానికి చాలా ప్రయత్నించింది. కొంతసేపటికి అది చిరుత మృత్యువాత పడింది. గ్రామస్తులు ఒక్కసారిగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరుతను కాపాడేందుకు ఒక చిన్న ప్రయత్నం చేయలేదని, అధికారుల నిర్లక్ష్యం వల్లే చిరుత చనిపోయిందని విమర్శించారు. ఆఖరికి చిరుత మతదేహాన్ని కిందకి దింపి పోస్టుమార్టం నిమిత్తం పశువుల ఆస్పత్రికి తరలించారు. చిరుత గర్భంతో ఉన్నట్లు, కడుపులో రెండు పిల్లలు ఉన్నట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైందని అధికారులు తెలిపారు.

## మరో 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో మరో 30 మార్కెట్ యార్డు కమిటీలకు ఛైర్మన్లను టిడిపి బుధవారం ప్రకటించింది. ఇప్పటికే రెండు దశల్లో 85 యార్డులకు ఛైర్మన్లను ప్రకటించింది. మూడో దశ కింద 30 కమిటీలకు ఛైర్మన్లను నియమించింది. వీటిల్లో 25 టిడిపి, జనసేన 4, బిజెపికి ఒకటి చొప్పున కేటాయించింది. త్వరలో మిగిలిన ఛైర్మన్లను టిడిపి ప్రకటించనుంది.

## శ్రీకాకుళం జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

- మాజీ ఎంపి మిడియం బాబూరావు

**ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి**

శ్రీకాకుళం జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ కో ఛైర్మన్, మాజీ ఎంపి డాక్టర్ మిడియం బాబూరావు డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఐటిడిఎలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలన్నా చట్టం ప్రకారం గ్రామసభల ఆమోదం లేకుండా చేయడానికి వీల్లేదన్నారు. జిల్లాల పునర్విభజనతో ఐటిడిఎ లేని అన్ని జిల్లాల్లో ఐటిడిఎలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పాలకుల తీరుతో జిసిసి నిర్వీర్యమైపోయిందని విమర్శించారు. అటవీ ఉత్పత్తుల కొనుగోలుకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో జిసిసి కొనుగోలు చేయడం మానేసిందని, ఇదే అదనుగా వ్యాపారులు, దళారులు గిరిజనుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ దోపిడీ సాగిస్తున్నారని వివరించారు. జిసిసి, అటవీశాఖకు మధ్య 2022లో ఒప్పందం జరిగిందని ఇది ఐదేళ్ల వరకు అమల్లో ఉంటుందన్నారు. దీని ప్రకారం అన్ని రకాల ఉత్పత్తులతోపాటు ప్రభుత్వం నిషేధం విధించిన వెదురు వంటి వస్తువులను గిరిజనులు సేకరించడానికి, అనుభవించడానికి, సంతల్లో అమ్ముకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే జిసిసికి నిధులు కేటాయించి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలని పలుమార్లు గవర్నర్లకు వినతిపత్రాలు అందించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఐదో షెడ్యూల్‌లో లేకపోయినా ఆరో షెడ్యూల్‌లోని నిబంధనల ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గ్రామసభ ఆమోదం లేనిదే పవర్‌ప్లాంట్లు, ప్రాజెక్టులు, గనుల తవ్వకం వంటి పనులు చేపట్టడానికి వీల్లేదని బూర్జ-సరుబుజ్జిలి మధ్య ప్రతిపాదిత థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.అప్పారావు, నిమ్మక అప్పన్న, జిల్లా ఉపాధ్యక్షులు సవర పురుషోత్తం పాల్గొన్నారు.

## 100 కౌంట్ రొయ్య రూ.270కి కొనాలి

- సిపిఎం డిమాండ్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రొయ్య కిలో 100 కౌంట్‌ను రూ.270కు కొనాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రొయ్యల ధరను నిర్ణయించేందుకు విజయవాడలో ట్రేడర్స్, రైతు ప్రతినిధులతో చర్చలు జరిపి నిర్ణయించిన రేట్లు రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా, ఏ మాత్రమూ న్యాయంగా లేవని తెలిపారు. 100 కౌంటు ఉత్పత్తికి రూ.250 ఖర్చు అవుతున్నట్లు రైతులు తెలిపారని, కానీ ధర రూ.230గా నిర్ణయించడం రైతులను నష్టపెట్టడం తప్ప ఆదుకోవడం కాదని పేర్కొన్నారు. ప్రతి కౌంటుకు ప్రస్తుతం నిర్ణయించిన ధరలకు ప్రభుత్వం కూడా కొంత మొత్తం అదనంగా కలిపి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ట్రంప్ ఆంక్షలకు ముందు కిలో రూ.260 ఉందని, ఆంక్షల తరువాత రూ.200లోపు పడిపోయిందని, ప్రస్తుతం రూ.225కు చేరిందని అన్నారు. అంటే ట్రేడర్లు రూ.5 పెంపుదలను మాత్రమే అంగీకరించారని పేర్కొన్నారు. ఇది ఏ మాత్రమూ గిట్టుబాటు కాదని, సమావేశంలో రైతుల కష్టాలు, నష్టాల కంటే ట్రేడర్లకు ఇబ్బందులు ఉన్నాయని ఎక్కువగా చర్చలు జరిగినట్లు ఉందని తెలిపారు. ట్రేడర్లకు ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం పరిష్కరించాలని, రైతుల కష్టాన్ని పంటకు ధర కల్పించడమనే అంశాన్ని తక్కువ చేసి చూడటం, రైతులను సర్దుకోవాలనడం సరికాదని పేర్కొన్నారు. . చంద్రబాబు చెబుతున్న పి4 ప్రకారం పైనున్న ఎగుమతిదారులు, బ్రోకర్లు కిందనున్న ఆక్వా రైతులకు న్యాయమైన ధర ఇచ్చి ఆదుకోవాలని, అందుకు ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫీడ్ ధరల నియంత్రణ, న్యాయమైన సీడ్, ఫీడ్, శీతల గిడ్డంగుల వసతి, కరెంటు రాయితీ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనివని పేర్కొన్నారు. వాటిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని, రైతులను ఆదుకోవాలని కోరారు. ధరల స్థిరీకరణ నిధి, ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా రొయ్యల రైతులను తక్షణం ఆదుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కష్టంతో వేలకోట్లు ఆదాయాన్ని పొందడమే కాకుండా రైతులను పట్టించుకోవాలని సూచించారు. తగు న్యాయం జరగకపోతే కార్యాచరణ రూపొందించుకోవాలని రైతులను కోరారు. ప్రభుత్వం అన్ని రైతు సంఘాలతోనూ చర్చలు జరపాలని సూచించారు.

## కాంట్రాక్టు కార్మికుల తొలగింపుపై పోరాటం

**ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపునకు వ్యతిరేకంగా పోరాట ఉద్యమం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి 1525వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో యూస్, డిఐటియు, జెఎంఎస్, విఎస్ఎంఎస్, విఎస్ఐయు, విఎస్‌పిఐయు తదితర యూనియన్ల నుంచి కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు పరంధామయ్య, సురేష్ బాబు మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కాంట్రాక్టు కార్మికుల తొలగింపు నిర్ణయాన్ని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం వెంటనే విరమించుకోవాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, ఉత్పత్తి పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కలిసి కోరినట్లు తెలిపారు.

## కులదురహంకార హత్యలకు కారకులను శిక్షించాలి : ఐద్వా

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

చిత్తూరు పట్టణంలో షేక్ యాస్మిన్ భాను మరణానికి కారణమైన తండ్రి షేక్ షౌకత్ అలీ, షేక్ మొహమ్మద్ లాలుపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుధవారం లేఖ రాశారు. నేటి సమాజంలో ప్రేమ వివాహాలను తల్లిదండ్రులు అంగీకరించలేకపోతున్నారని లేఖలో పేర్కొన్నారు. ప్రేమ వివాహం చేసుకున్న షేక్ యాస్మిన్ భాను తల్లిదండ్రుల దగ్గరే అనుమానాస్పదంగా మృతి చెందడం దారుణమన్నారు. ప్రేమ వివాహాన్ని జీర్ణించుకోలేక తల్లిదండ్రులే ఆమెను హత్య చేసినట్లు యువతి భర్త ఆరోపించినట్లు చెప్పారు. ఈ ఘటనలో పరారీలో ఉన్న యాస్మిన్ తండ్రిని తక్షణమే అరెస్టు చేయాలని, భర్త సాయితేజకు రక్షణ కల్పించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ కోరింది.

తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నరసింగాపురానికి చెందిన నిఖితను హత్య చేసిన కన్న తల్లి సుజాతను శిక్షించాలని కోరారు. తన కుమార్తె తమకంటే తక్కువ తరగతికి చెందిన వ్యక్తిని ప్రేమించడం, ఎంత చెప్పినా మనసు మార్చుకోకపోవడంతో తల్లి సుజాత కూతురైన నిఖితను హత్య చేసినట్లు తెలిపారు. సమాజంలో తమ కుటుంబం పరువు పోతుందనే భయంతో ఈ చర్యకు పాల్పడినట్లు సుజాత ఒప్పుకున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో వరుసగా పరువు హత్యలు జరగటం శోచనీయమన్నారు. కుల, మత ద్వేషాలతో కన్న పిల్లలను చంపడం, చంపించడం చేస్తున్నారని, వీటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. కులాంతర వివాహాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇటువంటి ఘటనల్లో దోషులను కఠినంగా శిక్షించాలని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## మే 20న ఆర్‌టిసి ఉద్యోగులు, కార్మికుల సమ్మె

- ఎస్‌డబ్ల్యూఎఫ్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

జాతీయ సమ్మెలో భాగంగా మే 20న కార్మిక సంఘాల పిలుపు మేరకు ఆర్‌టిసి కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొనేలా ఆర్‌టిసి యాజమాన్యానికి, ప్రభుత్వానికి సమ్మె నోటీసులు అందజేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. సమ్మె సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం విజయవాడ బందరు రోడ్డులోని ఎంబివికెలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, గౌరవ అధ్యక్షులు ఎస్‌కె జిలానీ బాషా అధ్యక్షతన జరిగింది. కర్తవ్యాలు, నిర్మాణాలను ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కమిటీ పలు తీర్మానాలు చేసింది. ఆర్‌టిసి కార్మికుల ఉద్యోగ భద్రత కోసం చట్ట, న్యాయ ప్రమాణాలు, యాజమాన్యం అమలు చేయాలని, పనిష్‌మెంట్ల విషయంలో చట్ట ప్రమాణాలు పాటించాలని, డ్రైవర్, కండక్టర్ల ఉద్యోగ భద్రతకు తీవ్ర అవరోధంగా ఉన్న జిఓ నెంబరు 70, 71లను రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానించింది. 1/2019 సర్క్యులర్ ప్రమాణాలను పాటించాలని, ఈ అంశాలపై రాష్ట్ర సదస్సు నిర్వహించి పోరాట కార్యక్రమాన్ని నిర్ణయించాలని కూడా సమావేశం తీర్మానించింది. ఇపిఎస్ ఆప్షన్ ఇచ్చిన వారందరికీ గతంలో ఆర్‌టిసిలో ఉన్న సౌకర్యాలన్నింటినీ తక్షణమే పునరుద్ధరించాలని, ఆర్‌టిసిలో గతంలో ఉన్న మెడికల్ స్కీములు అమలు చేయాలని కోరారు. స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని, గ్రాట్యూటీ ఫార్ములాను గతంలో ఉన్న విధంగా చట్ట ప్రమాణాల ప్రకారం మార్చాలని, ఆర్‌టిసి ఉద్యోగులకు తొలగించిన గ్రేడ్‌పేలను పునరుద్ధరించి 2022 పిఆర్‌సిలో చేర్చాలన్నారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య మాట్లాడుతూ.. దేశంలోని వివిధ ఆర్‌టిసిల పరిస్థితులను వివరించారు. మే 20న జరగనున్న సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి తమ ఫెడరేషన్ చేస్తున్న కృషితో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని, ఈ సమ్మె రవాణా రంగ కార్మికుల ఐక్యతను చాటి చెబుతుందన్నారు. విద్యుత్ బస్సులు నేరుగా ఆర్‌టిసి నిర్వహించాలని, మార్చి 23న చలో పార్లమెంట్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి పట్టాభిరామ్ దొర పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు 1,630 మందికి అవకాశం

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

హజ్ యాత్రకు ఈ ఏడాది రాష్ట్రం నుంచి 1,630 మందికి అవకాశం కల్పించినట్లు మైనార్టీశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ నెల 29 నుంచి ఈ యాత్రలు ప్రారంభమవుతాయని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. 1,170 మంది యాత్రికులు హైదరాబాద్ నుంచి బయలుదేరనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 236 మంది ఈ నెల 29న హైదరాబాద్ నుంచి మదీనాకు, రెండో విడతలో 934 మంది మే 19న హైదరాబాద్ నుంచి జెడ్డాకు ప్రయాణం ప్రారంభిస్తారని తెలిపారు. 452 మంది యాత్రికులు ఈ నెల 30న బెంగళూరు నుంచి మదీనాకు పయనమవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్, బెంగళూరులలో రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం అన్ని సౌకర్యాలూ కల్పించే చర్యలు చేపట్టామన్నారు. ఆరోగ్య రీత్యా హజ్ నిబంధనల మేరకు యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.

## బోరుగడ్డ అనీల్‌కుమార్‌కు రిమాండ్ పొడిగింపు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌పై గతంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బోరుగడ్డ అనిల్‌కమార్‌కు కోర్టు మరోసారి రిమాండ్ విధించింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న ఆయనను నరసరావుపేటలోని రెండవ అదనపు జూనియర్ సివిల్ కోర్టులో బుధవారం హాజరుపర్చగా రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి ఎన్.గాయత్రి ఉత్తర్వులిచ్చారు. బోరుగడ్డ అనిల్‌కుమార్‌పై గుంటూరు జిల్లా ఫిరంగిపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇదే న్యాయస్థానం గత నెల 24న రిమాండ్ విధించింది.

## హిమాచల్‌ప్రదేశ్ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమంలో భాగంగా రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో బుధవారం హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. హిమాచల్‌ప్రదేశ్ సంస్కృతి అందంగా ఉంటుందని, పురాతన ఆచారాలు, సంప్రదాయాలను నిలుపుకుంటుందని అన్నారు. హిమాచల్‌ప్రదేశ్ పర్వతాల భూమి అని, సిమ్లా, మనాలి, కులు, డల్హౌసి, ధర్మశాల వంటి అద్భుతమైన కొండ ప్రాంతాలు దేశంలోని అత్యంత ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాల్లో ఒకటన్నారు. కార్యక్రమంలో ముందుగా మధుబాబు తబలాపై సంప్రదాయ వాయిద్య సంగీతాన్ని వాయించారు. అనంతరం ధనుంజయ్ హిమాచల్‌ప్రదేశ్ జానపద పాటల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి ఎం హరిజవహర్‌లాల్ పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుపై ప్రభుత్వానికి నోటీసులు

**ప్రజాశక్తి-అమరావతి**

రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రోడ్లు, జిల్లా రోడ్లు, రూరల్ రోడ్లపై నిబంధనలకు వ్యతిరేకంగా స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటును తప్పుపడుతూ దాఖలైన పిల్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. రూల్స్‌కు విరుద్ధంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్సీ) గైడ్‌లైన్స్ ప్రకారం ఉండేలా చేయాలంటూ న్యాయవాది తాండవ యోగేష్ వేసిన పిల్‌లో ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఏం చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎపి రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఆర్‌డిసి), పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్, డిజిపి, ఆర్‌అండ్‌బి చీఫ్ ఇంజినీర్లతోపాటు రహదారులు భవనాలశాఖ చీఫ్ ఇంజినీర్‌లకు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

# బుల్డోజ్ పాలన రాష్ట్రానికి తేవొద్దు...

- ఇల్లు, ఇళ్ల పట్టాల సమస్య రాష్ట్రాన్ని పీడిస్తోంది: వి శ్రీనివాసరావు
- ఇల్లు లేని పేదల కోసం విశాఖలో సిపిఎం ఆందోళన

జివిఎంసి ఎదుట ఎండలో కూర్చుని నిరసన తెలుపుతున్న వి.శ్రీనివాసరావు, లోకనాథం, జగ్గునాయుడు, గంగారావు తదితరులు

**ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో**

'ఇల్లు, ఇళ్ల పట్టాల సమస్య రాష్ట్రాన్ని పీడిస్తోంది. ఇటీవల భీమవరం దగ్గర ఉండీలో పేదలు ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం కూల్చేసింది., బుల్డోజ్ రాజకీయ సంస్కృతి మన రాష్ట్రానికీ వచ్చిందా? పేదలను ఉద్ధరిస్తామని చెప్పి వారి ఉసురు తీసే పనులకు పాల్పడితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదలకు ఇల్లు, ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన నగరంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని గురజాడ జంక్షన్ నుంచి ఆశీల మెట్ట మీదుగా జివిఎంసి ప్రధాన కార్యాలయం వరకూ బుధవారం ర్యాలీ జరిగింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా పేదలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ర్యాలీ అనంతరం జరిగిన సభకు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అధ్యక్షత వహించారు. ఈ సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, దశాబ్దాల క్రితం పేదలు విశాఖకు ఉపాధి కోసం వచ్చి సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ అద్దె కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా పాలకులకు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు. 2014-2019 మధ్య టిడిపి హయాంలో టిడ్కో ఇళ్లు, గత వైసిపి ప్రభుత్వం 2019-2024 మధ్య కాలంలో జగనన్న కాలనీల పేరుతో ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి అరకొరగా నిర్మించి పేదలను మధ్యలోనే ముంచేశాయని వివరించారు. కొంతమంది లబ్ధిదారులకు విశాఖలో ధ్రువపత్రాలు మంజూరు చేసినా ఇల్లు అప్పగించలేదని తెలిపారు. టిడ్కో ఇళ్లకు టిడిపి హయాంలో రూ.25 వేలు కట్టించుకున్నారని, జగనన్న కాలనీలకు ఒక్కొక్కరి నుంచి రూ.35 వేలు తీసుకున్నారని, అయినా, ఒక్క ఇంట్లోనూ పేదవాడు ప్రవేశించే పరిస్థితి ఈనాటికీ లేదని అన్నారు. ఈ డబ్బులను పేదలు వడ్డీలకు తెచ్చి కట్టారని, అప్పు తీర్చలేక వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టడం లేదని తెలిపారు. కొత్త ఇళ్ల నిర్మాణానికి కనీసం రూ.5 లక్షలు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఇదేనా మీ వాట్సాప్ పాలన?**

ప్రభుత్వం తమది వాట్సాప్ పరిపాలనని, వాట్సాప్ ద్వారా 250 రకాల దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్తోందని వి.శ్రీనివాసరావు అన్నారు. ఇంటి కోసం దరఖాస్తు పెడితే వాట్సాప్‌లో పట్టా రావాలని, అదీ వాట్సాప్ పాలన అంటే అని, ఆ పరిస్థితి లేదని వి.శ్రీనివాసరావు అనడంతో అక్కడి జనం ఒక్కసారిగా సిపిఎం పేదల పార్టీ అంటూ నినాదాలు చేశారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ 'మండుటెండను సైతం లెక్కచేయకుండా వచ్చిన రెక్కాడితేగానీ డొక్కాడని వందలాది పేదలను చూసైనా టిడిపి కూటమి పాలకులకు మనసు కరగడం లేదా? కనీసం ఇల్లు, ఇంటి స్థలాలు, పట్టాలు ఇవ్వలేరా? అంటూ ప్రశ్నించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ గతంలో డీడీలు కట్టిన పేద లబ్ధిదారుల పేర్లను టిడిపి కూటమి పాలకులు రద్దు చేసినట్లు తెలుస్తోందని, జాబితాల నుంచి వారి పేర్లు తొలగిస్తే సిపిఎం క్షమించబోదని హెచ్చరించారు. డబ్బులు కట్టిన వారందరికీ ఇల్లు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ధర్నా శిబిరంలో బొట్టా ఈశ్వరమ్మ ప్రజా సమస్యలను ప్రస్తావించారు.

**ధర్నా శిబిరం వద్దకు వచ్చి హామీ ఇచ్చిన జివిఎంసి ఎడిసి**

జివిఎంసి ఎడిసి వర్మ ధర్నా శిబిరం వద్దకు వచ్చి 'టిడ్కో ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం నెల రోజుల్లో వివరాలు అందజేయాలని కోరిందని, జిఒ కూడా ఇచ్చిందని, గతంలో సిద్ధమైన జాబితాను ప్రభుత్వానికి పంపి పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వికుమార్, బి.జగన్, పి.మణి, జోన్ కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, పేదలు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన తహశీల్దార్, విఆర్‌ఒ

**ప్రజాశక్తి-మద్దిపాడు (ప్రకాశం జిల్లా)**

ప్రకాశం జిల్లా మద్దిపాడు తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు కలకలం రేపాయి. డెత్ సర్టిఫికెట్ మంజూరు కోసం రూ.90 వేలు లంచం డిమాండ్ చేసిన నేపథ్యంలో విఆర్‌ఒ, తహశీల్దార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం..దొడ్డవరం గ్రామానికి చెందిన అంకమ్మరావు అనే వ్యక్తి భార్య ఇటీవల చనిపోయారు. డెత్ సర్టిఫికెట్ కోసం తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించగా విఆర్‌ఒ అంకమ్మరావు, తహశీల్దార్ సుజన్‌కుమార్ రూ.90 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. రూ.90 వేల నగదును విఆర్‌ఒకు అంకమ్మరావు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. తహశీల్దార్ లంచం తీసుకోవాలని చెప్పడంతో తాను తీసుకున్నానని విఆర్‌ఒ చెప్పడంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.

## పవన్ కుమారుడిపై అనుచిత పోస్టు ...

- కర్నూలు వ్యక్తి అరెస్టు

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్కు శంకర్‌పై అనుచిత వ్యాఖ్యలతో పోస్టు పెట్టిన యువకుడిని గుంటూరు జిల్లా పత్తిపాడు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గత ఎన్నికల ముందు పవన్ కల్యాణ్‌కు, సినీ నటుడు అల్లు అర్జున్ మధ్య ఉన్న రాజకీయ వైరం నేపథ్యంలో కర్నూలు జిల్లాకు చెందిన పుట్టపాశం రఘు అలియాస్ పుష్పరాజ్.. మార్కు శంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారని గుంటూరులో జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. ఈ పోస్టుపై ప్రత్తిపాడుకు చెందిన సాంబశివరావు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్టు చెప్పారు. కర్నూలు వెళ్లి రఘు ఖాతాలను పరిశీలించినట్టు తెలిపారు. నిందితుడు ఐదు మొబైల్ ఫోన్‌ల ద్వారా 14 మెయిల్ ఐడిలను వాడి సోషల్ మీడియా ఎక్స్‌లో ఖాతాలను తెరిచారని వివరించారు. రఘు చేసిన పోస్టులను పరిశీలించామని, ఎక్కువగా మహిళలను కించపరిచేవిగా ఉన్నాయని తెలిపారు. మహిళల గౌరవానికి భంగం కలిగించడం, రెండు గ్రూపులను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినందుకు రఘుపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని మీడియా సమావేశంలో ఎస్‌పి వెల్లడించారు.

మిర్చిని రోడ్డుపై పోసి ఆందోళన చేస్తున్న రైతులు

## రోడ్కెక్కిన మిర్చి రైతులు

- గుంటూరు యార్డు వద్ద మిర్చిని రహదారిపై పోసి నిరసన

**ప్రజాశక్తి-గుంటూరు**

మిర్చి రైతులు మరోసారి రోడ్డెక్కారు. తాము విక్రయించిన పంటపై రూ.ఐదు వేలు బోనస్ ఇవ్వాలని, కనీస మద్దతు ధర రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు మిర్చియార్డు వద్ద రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మిర్చిని రహదారిపై పోసి ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం వరకూ ఆందోళన చేశారు. యార్డు అధికారులు, పోలీసులు పలుమార్లు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు మాట్లాడారు. గతేడాది రూ.23 వేలు ధర ఉండేదని, ప్రస్తుతం రూ.ఏడు వేలు, రూ.ఎనిమిది వేలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులకు కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద రూ.11,751లు మద్దతు ధర ప్రకటించడం అన్యాయమన్నారు. స్కీమ్ ప్రకటించి రెండు నెలలు అవుతున్నా ఇంత వరకూ విధి విధానాలు ప్రకటించలేదని తెలిపారు. దీంతో, ఈ స్కీమ్ ఎవరికి వర్తిస్తుందో? ఎవరికి వర్తించదో? స్పష్టత లేదన్నారు. తక్షణమే విధి విధానాలు ప్రకటించాలని, కొనుగోలు చేసిన ప్రతి క్వింటాలుపై రూ.ఐదు వేలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ వచ్చి రైతులతో మాట్లాడారు. బోనస్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని, పంట విక్రయించుకున్న రైతుల వివరాలను సేకరించామని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, తదితరుల పాల్గొన్నారు.

## ఐదేళ్ల కుమార్తెపై అత్యాచారం

- నిందితుడు అరెస్టు

**ప్రజాశక్తి -తగరపువలస (విశాఖపట్నం)**

తప్ప తాగిన ఓ కసాయి తండ్రి ఐదేళ్ల కుమార్తెపై అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన విశాఖ జిల్లా తగరపువలస పాత కృష్ణా కళాశాల సమీపంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. భీమిలి పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం తిప్పలవలస గ్రామానికి చెందిన భార్యభర్తలు ఉపాధి కోసం కొద్ది కాలం క్రితం విశాఖ ఫిషింగ్ హార్బర్ ప్రాంతానికి వచ్చారు. ఇద్దరూ కూలి పనులు చేస్తూ బతుకుతున్నారు. వారికి ఏడేళ్ల కుమారుడు, ఐదేళ్ల కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసైన అప్పన్న తరచూ భార్యతో గొడవలు పడుతుండేవాడు. ఈ క్రమంలో కుమార్తె, కుమారుడును వెంట తీసుకుని మంగళవారం రాత్రి తగరపువలస వచ్చాడు. మద్యం మత్తులో అర్ధరాత్రి వేళ జనసంచారం లేని కిరణా దుకాణం బయట కుమార్తెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. బాలిక కేకలు విన్న ఓ లారీ డ్రైవర్ చుట్టు పక్కల ఉన్న వారిని పిలిచి నిందితుడ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రక్తస్రావంతో ఉన్న బాలికను వైద్య పరీక్షలు నిమిత్తం కెజిహెచ్‌కు పోలీసులు తీసుకెళ్లారు. సంఘటనా స్థలాన్ని నార్త్ సబ్ డివిజన్ ఎసిపి అప్పలరాజు, సిఐ బి తిరుమలరావు పరిశీలించారు. నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.సిఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విఆర్‌సి సెంటర్‌లో నిరసన తెలుపుతున్న డిఎస్‌సి అభ్యర్థులు, డివైఎఫ్ఐ నాయకులు

## డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి

- నెల్లూరులో నిరసన

**ప్రజాశక్తి-నెల్లూరు**

తక్షణమే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనను భగ్నం చేసేందుకు పోలీసులు ఒకానొక దశలో ప్రయత్నించారు. పోలీసులతో చర్చలనంతరం డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే డిఎస్‌సి ఫైలుపై మొదటి సంతకం చేసి నియామకాలు చేపడతామని చంద్రబాబు హామీ ఇచ్చారని, టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా హామీకి దిక్కులేదన్నారు. అదిగో.. ఇదిగో అంటూ అభ్యర్థులను ఊరిస్తున్నారే తప్ప నోటిఫికేషన్ విడుదల చేయలేదని విమర్శించారు. డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఏడు సంవత్సరాలుగా అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం చర్యలు చేపట్టాలని, తక్షణమే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి రమణ జిల్లా అధ్యక్షులు బి.పి నరసింహ, వినోద్ కుమార్, డిఎస్‌సి అభ్యర్థులు పాల్గొన్నారు.

## 'చైతన్య'లో విద్యార్థి ఆత్మహత్య

**ప్రజాశక్తి -మధురవాడ (విశాఖపట్నం)**

చైతన్య కాలేజీలో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విశాఖ జిల్లా పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి మారికివలసలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక సిఐ బాలకృష్ణ కథనం ప్రకారం... విజయనగరం జిల్లా గరివిడి మండలం బద్రిప్రసాద్ కాలానికి చెందిన తిదా వేదాంత్ కార్తికేయ (15) ఇటీవల పదో తరగతి పరీక్ష రాశాడు. ఈ క్రమంలో జెఇఇ మెయిన్స్‌కు సన్నద్ధం చేసేందుకు కార్తికేయను అతని తండ్రి అచ్యుతరావు ఈ నెల 13న మారికవలస శ్రీచైతన్య కళాశాలలో చేర్పించారు. తనకు హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేదని, ఇంటిలో ఉండి డేస్కాలర్‌గా చదుకుంటానని తల్లిదండ్రులకు కార్తికేయ చెప్పాడు. దీంతో వారు మంగళవారం కాలేజీకి వచ్చి నచ్చజెప్పి వెళ్లారు. వారు వెళ్లిన తర్వాత తండ్రికి ఫోను చేసి తనకు హాస్టల్‌లో ఉండడం ఇష్టలేదని మరోసారి చెప్పాడు. దీంతో ఫస్టియర్ డేస్కాలర్‌గా, సెకెండియర్ హాస్టల్‌లో ఉండి చదువుకునేలా విద్యార్థిని తల్లిదండ్రులు ఒప్పించారు. కానీ బుధవారం ఉదయం కళాశాల హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని కార్తికేయ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల సిబ్బంది వెంటనే ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# చైనాపై ఆగని ట్రంప్ టారిఫ్‌ల విధ్వంసం

- 245 శాతానికి సుంకాల పెంపు
- బ్లాక్‌మెయిల్‌కు లొంగేది లేదన్న బీజింగ్

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై టారిఫ్‌ల విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా చైనా నుంచి చేసుకునే దిగుమతులపై టారిఫ్‌లను 245 శాతానికి పెంచారు. దీంతో అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్ర స్థాయికి చేరినట్లయ్యింది. చైనా తగ్గనంత వరకు తన తీరులో మార్పు ఉండబోదని యుఎస్ పేర్కొంది. తొలుత చైనాపై 10 శాతం సుంకాలు అమల్లో ఉండగా.. ఇటీవల క్రమంగా పెంచుతూ 145 శాతానికి చేర్చారు. తాజాగా సుంకాలను మరో 100 శాతం పెంచడం తీవ్ర ఆందోళనకరం.

ట్రంప్ ఎంత సుంకాలు విధించినా తాము భయపడే ప్రసక్తే లేదని చైనా తెగేసి చెప్పింది. మరోవైపు సమస్య పరిష్కారానికి తమ ద్వారాలు తెరిచే ఉన్నాయని ఆ దేశం పేర్కొంది. అమెరికాతో వాణిజ్య యుద్ధానికి తెరదించేందుకు తాము చర్చలకు సిద్ధమేనని మరోమారు స్పష్టం చేసింది. అమెరికా ఈ సమస్యను చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలనుకుంటే తమపై ఒత్తిడిని తీవ్రతరం చేయవద్దని సూచించింది. "యుఎస్ ముందు భయపెట్టడం, బ్లాక్ మెయిల్ చేయడం ఆపాలి. పరస్పర ప్రయోజనాలు, సమానత్వం, గౌరవప్రదంగా ఉండేలా చర్చలు జరగాలి. వాణిజ్య యుద్ధాన్ని అమెరికానే ప్రారంభించింది." అని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ అన్నారు.

ట్రంప్ ప్రారంభించిన టారిఫ్ యుద్ధం ఇటీవల ఇరు దేశాల మధ్య తీవ్ర ప్రతీకార చర్యలకు దారి తీస్తోన్న విషయం తెలిసిందే. బోయింగ్ విమానాల కొనుగోలును చైనా నిలిపివేయగా, చైనాకు ఎగుమతి చేసే హెచ్20 ఎఐ చిప్స్‌పై యుఎస్ ఆంక్షలు విధించింది. ట్రంప్ నిర్ణయంతో ఆ దేశ చిప్ కంపెనీల షేర్లు కుదేలు అవుతున్నాయి. చైనాకు ఎగుమతి చేసే చిప్స్‌ను నిలిపివేస్తే తమకు 5.5 డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఎన్విడియా ఆందోళన వ్యక్తం చేసింది. ట్రంప్ చర్యలతో ఎన్విడియా షేర్లు కుదేలు అవుతోన్నాయి. మరోవైపు అమెరికా దిగుమతి చేసుకునే కార్లపై సుంకాలకు కొద్ది రోజులు మినహాయింపు ఇవ్వనున్నట్లు ట్రంప్ తెలిపారు. సరఫరా గొలుసును సరి చేసుకోవడానికి కార్ల తయారీ కంపెనీలకు కొంత సమయం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

**చైనా జిడిపి ఉరకలు..**

చైనా స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) పరుగులు పెడుతోంది. ప్రస్తుత ఏడాది మార్చితో ముగిసిన తొలి త్రైమాసికంలో ఆ దేశ జిడిపి 5.4 శాతం పెరిగింది. నిపుణులు ముందుగా 5.1 శాతం వృద్ధి అంచనా వేయగా.. అంతకు మించి రాణించడం విశేషం. గతేడాది తొలి త్రైమాసికంలోనూ 5.4 శాతం వృద్ధి చోటు చేసుకున్నప్పటికీ.. ఇటీవలి అమెరికా టారిఫ్ పరిణామాలు, ట్రంప్ విధానాలు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని నిపుణులు అంచనా వేశారు. మార్చిలో రిటైల్ అమ్మకాలు, వినిమయం 5.9 శాతం పెరిగింది. ఫ్యాక్టరీ ఉత్పత్తి 7.7 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

## బ్యాంకింగ్ షేర్లకు లాభాలు

**ముంబయి :** దలాల్ స్ట్రీట్ వరుసగా మూడో రోజూ లాభాల్లో సాగింది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో బుధవారం ఉదయం స్తబ్దుగా ప్రారంభమైన మార్కెట్లు ఆ తర్వాత బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి వెళ్లాయి. ఈ ఏడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ ఆరేళ్ల కనిష్టానికి చేరడం, ఆర్‌బిఐ మరోమారు వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలు దలాల్ స్ట్రీట్‌కు మద్దతును అందించాయి. ఈ నేపథ్యంలోనే తుదకు బిఎస్‌ఇ సెన్సెక్స్ 309.40 పాయింట్లు లేదా 0.40 శాతం పెరిగి 77,044కు చేరింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 109 పాయింట్ల లాభంతో 23,437 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.2.13 లక్షల కోట్లు పెరిగి రూ.415 లక్షల కోట్లకు చేరింది. బ్యాంకింగ్ స్టాక్స్ 1.5 శాతం పెరిగాయి. ఇండుస్‌ఇండ్ బ్యాంక్ 7 శాతం, యాక్సిస్ బ్యాంక్ 4.3 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 0.6 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్ 0.6 శాతం చొప్పున లాభపడ్డాయి.

సెన్సెక్స్-30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అమెరికా మరోమారు చైనాపై టారిఫ్‌లు పెంచిందన్న వార్తలు ఇతర ఆసియన్ మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి.

కర్లాం నుంచి చీపురుపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయానికి ర్యాలీ నిర్వహిస్తున్న పౌల్ట్రీ కార్మికులు

## కదం తొక్కిన పౌల్ట్రీ కార్మికులు

- ఎమ్మెల్యే కళా వెంకటరావు కార్యాలయానికి 18 కిలో మీటర్ల సామూహిక రాయభారం
- తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

**ప్రజాశక్తి-చీపురుపల్లి (విజయనగరం జిల్లా)**

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కర్లాం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వెంకట రామ పౌల్ట్రీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కదం తొక్కారు. తొలగించిన కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, స్థానికులకే 75 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సామూహిక రాయభారం పేరిట సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సుమారు 18 కిలో మీటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. కర్లాం నుండి చీపురుపల్లిలోని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు టివి రమణ, స్థానిక నాయకులు అంబల్ల గౌరు నాయుడు మాట్లాడుతూ.. వెంకటరామ పౌల్ట్రీ యాజమాన్యం కార్మికుల బతుకులతో ఆటలాడుకుంటోందని అన్నారు. కొంతకాలంగా కార్మికులు పౌల్ట్రీ నుండి వస్తున్న కంపును భరిస్తూ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పౌల్ట్రీ అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. అలాంటిది 25 మంది కార్మికులను అన్యాయంగా విధుల నుండి తొలగించడం దుర్మార్గమని అన్నారు. కార్మికులపై అనాలోచిత నిర్ణయాలు తీసుకున్న పౌల్ట్రీ యాజమాన్యాయంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక యువతను కాదని వేరే రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి పౌల్ట్రీలో పనులు చేయించు కుంటున్నారని, ఇది సరైన పద్దతి కాదని తెలిపారు. చట్ట ప్రకారం స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చీపురుపల్లిలో ఎమ్మెల్యే లేకపోవడంతో ఆయన కుమారుడు టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాం మల్లిక్ నాయుడును సిఐటియు నాయకులు, కార్మికులు కలిసి తమ సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, పౌల్ట్రీ కార్మిక నాయకుడు ఇప్పిలి గురునాయుడు, టి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాగల్ యుపిఐ పరిష్కారాలకు ఎన్‌పిసిఐ ఆమోదం

**హైదరాబాద్ :** యుపిఐ ఆధారిత చెల్లింపుల పరిష్కారాల సేవలకు గాను తమ సంస్థకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఆమోదం తెలిపిందని జాగల్ ప్రీపెయిడ్ ఓసియన్‌సర్వీసెస్ వెల్లడించింది. దీంతో తమ వేదికకు థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్ (టిపిఎపి)గా వ్యవహారించడానికి అనుమతులు లభించినట్లయ్యిందని పేర్కొంది. ప్రొపెల్, సేవ్, జోయెర్, ఇఎంఎస్ వేదికల్లోని 30 లక్షల మంది ఖాతాదారులకు మద్దతు లభించనుందని జాగల్ ఛైర్మన్ రాజ్ పి నారాయనమ్ పేర్కొన్నారు.

## విప్రో లాభాల్లో 26 శాతం వృద్ధి

**బెంగళూరు :** ప్రముఖ ఐటి సేవల కంపెనీ విప్రో ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 26 శాతం వృద్ధితో రూ.3,570 కోట్ల నికర లాభాలు సాధించింది.

ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.2,835 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.22,208 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన త్రైమాసికంలో 1 శాతం పెరిగి రూ.22,504 కోట్లకు చేరింది. 2024-25లో స్థూలంగా రూ.89,090 కోట్ల ఆదాయంతో రూ.13,140 నికర లాభాలు సాధించినట్లు వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మెగా డీల్స్‌ను సాధించామని విప్రో సిఇఒ, ఎండి శ్రీని పలియా పేర్కొన్నారు. క్లయింట్ సంతృప్తి స్కోర్ పెరిగిందన్నారు.

# బంగారం కొనలేం...!

- 10 గ్రాములు @98,100

**న్యూఢిల్లీ :** సామాన్యులు బంగారం కొనలేని స్థాయికి ఎగిసింది. తులం బంగారం దాదాపు లక్ష రూపాయల చేరువలో నమోదయ్యింది. భారత్ అమలు చేస్తోన్న దిగుమతి సుంకాలకు తోడు అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావడంతో పసిడి ధరలకు రెక్కలు వస్తోన్నాయి. బుధవారం ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1650 పెరిగి రూ.98,100కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పసిడిపై రూ.1650 ఎగిసి రూ.97,650గా పలికింది. పసిడి బాటలోనే వెండి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కిలో వెండిపై రూ.1900 పెరిగి రూ.99,400కు చేరింది. అంతర్జాతీయంగా ఒక్క ఔన్స్ పసిడి ధర 3,318 డాలర్ల గరిష్టాన్ని తాకింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అనిశ్చితిలో ఉన్నప్పుడు ధనవంతులు సురక్షిత పెట్టుబడిగా బంగారంపై పెట్టుబడులు పెడతారు. దీంతో అపరంజి ధరలు ఎగిసిపడుతున్నాయి. మరోవైపు డాలర్ విలువ తగ్గడం కూడా పసిడికి డిమాండ్‌ను పెంచుతోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీగా టారిఫ్‌లు విధించనున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా చైనాపై వేస్తోన్న హెచ్చు సుంకాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితిని నెలకొల్పింది. ఈ వాణిజ్య యుద్ధం పసిడి ధరలకు ఆజ్యం పోయడంతో పాటుగా ఈ పరిణామాలు ఎటు దారి తీస్తాయోనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు.

## ఐసిఐసిఐ బ్యాంక్ వడ్డీ రేట్లు తగ్గింపు

**ముంబయి :** ప్రయివేటు రంగంలోని దిగ్గజ విత్త సంస్థ ఐసిఐసిఐ బ్యాంక్ తన డిపాజిట్ దారులకు షాకిచ్చింది. తమ సేవింగ్స్ అకౌంట్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. పొదుపు ఖాతాలపై వడ్డీ రేటులో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించినట్లు పేర్కొంది. సవరించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 16 నుంచే అమల్లోకి వచ్చాయని పేర్కొంది. సేవింగ్ ఖాతాల్లో రూ.50 లక్షల లోపు వరకు నిల్వ ఉంటే కేవలం 2.75 శాతం వడ్డీని చెల్లించనుంది. గతంలో ఇది 3 శాతంగా ఉంది. ఇప్పటికే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించాయి.

సంపాదకీయం

# పాఠాల్లో ప్రచారమా!

చరిత్ర లేనివాళ్లు చరిత్రను వక్రీకరిస్తారు. తాము లేని చరిత్రలోకి తామే అధినాయకులైనట్టు అడ్డదారిన జొరబడతారు. ఇందుకు అడ్డొచ్చే అసలు చరిత్రను తొలగించే దుష్కృత్యానికి తెగిస్తారు. పాఠ్య పుస్తకాల కాషాయీకరణ, చరిత్ర వక్రీకరణ రెండు దశల్లో జరుగుతోంది. నిజ చరిత్రకు మసిపూయడం, తగ్గించటం, తొలగించటం మొదటి దశ అయితే- తాము లబ్ధి పొందే అంశాలను పుస్తకాల పుటల్లోకి ఎక్కించటం రెండో దశ. భారతీయ జనతా పార్టీ ఏలుబడిలో 2014 నుంచి ఈ రెండు ప్రయత్నాలూ పకడ్బందీగా జరుగుతున్నాయి. జాతీయ విద్య, పరిశోధనా మండలి (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యాన ప్రచురితమయ్యే పాఠ్య పుస్తకాల్లో ఈ తరహా మార్పులు ప్రతి ఏటా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వ పథకాలను పాఠ్యాంశాల్లో చేర్చటం ద్వారా లబ్ధి పొందాలని బిజెపి తలపెట్టింది. ఏడో తరగతి పాఠ్య పుస్తకాల్లో అవగాహన, అభ్యాసం పేరుతో కేంద్ర పథకాలను ఏకరువు పెట్టి, వాటి గురించి ప్రచారం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాఠాలనే కాదు, ఇతరత్రా విషయాలనూ తెలుసుకోవాలంటూ ఈ మార్పుల గురించి ఎన్‌సిఇఆర్‌టి అకడమిక్ కో ఆర్డినేటర్ కీర్తి కపూర్ పరిచయ వాక్యాలు రాశారు. మేకిన్ ఇండియా, డిజిటల్ భారత్, ఏక్ భారత్, గోశాల వంటి అంశాలపై మోడీ ప్రభుత్వ ఘనతలను ఏకరువు పెట్టారు. ఇతర విషయాలను తెలుసుకోవటమంటే - విద్యార్థులను ప్రభుత్వ పథకాల ప్రచారానికి వినియోగించుకోవటమా? శాస్త్రీయ పరిశోధనలో నిలవని అభిప్రాయాలను, నమ్మకాలను పసివాళ్ల మీద రుద్దటమా?

పాఠ్య పుస్తకాల్లో తనకు అనుకూలమైన మార్పులను చొప్పించే పనిని మోడీ ప్రభుత్వం చాలా కాలంగా చేస్తోంది. ఎప్పటికప్పుడు విద్యావేత్తలు, మేధావుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా వాటిని లక్ష్యపెట్టకుండా ముందుకెళుతోంది. ఉన్నత విద్యా సంస్థల ముఖ్య స్థానాల్లో ఆరెస్సెస్ నేపథ్యమున్న వ్యక్తులను కూచోబెట్టి, పాఠ్య పుస్తకాలను కాషాయీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో మత సామరస్యాన్ని బోధించే పాఠాలను ఒకటొక్కటిగా అటకెక్కించారు. భగత్‌సింగ్ భావాలను; మత వివక్ష గురించి ఫూలే, అంబేద్కర్ చెప్పిన సంగతులను పాఠాల్లోంచి తొలగించారు. స్వాతంత్య్ర పోరాటంలో వీసమెత్తు పాత్ర లేని సావర్కర్ వంటి లొంగుబాటు నేతలను గొప్ప యోధులుగా చిత్రీకరించే బోధనలను బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. 3, 6 తరగతుల పాఠ్య పుస్తకాల నుంచి రాజ్యాంగ ప్రవేశికను తొలగించారు. పదో తరగతి సైన్సు పాఠ్యాంశాల్లోంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించి, తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. జీవుల పుట్టుక - వికాసాల గురించి ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి గొప్ప మూలమలుపు అయిన డార్విన్ సిద్ధాంతాన్ని మతవాదులు తిరస్కరించటం మామూలే! ఆ సిద్ధాంతం తమ మత విశ్వాసాల పేకమేడలను కూల్చి పడేస్తుందని వాళ్ల భయం! "అసత్యమైన జీవ పరిణామ సిద్ధాంతాన్ని విద్యాలయాల్లో బోధించకూడదు" అని సాక్షాత్తూ బిజెపి మంత్రి సత్యపాల్ సింగ్ వాక్రూచ్చిన తరువాతే ఆ పాఠం తొలగించటం గమనార్హం.

12వ తరగతి పొలిటికల్ సైన్సులో బాబ్రీ మసీదు అంశానికి సంబంధించిన పాఠాన్ని వాస్తవాలకు విరుద్ధంగా మార్చేశారు. బాబ్రీ మసీదు అన్న మాటను పూర్తిగా ఎత్తేసి, మూడు గోపురాల నిర్మాణంగా పేర్కొన్నారు. అది రామ జన్మభూమి అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్టుగా అసత్యాన్ని జోడించారు. 11వ తరగతి సాంఘిక శాస్త్రం నుంచి రెండేళ్ల క్రితం జమ్మూ కాశ్మీర్ విలీన సందర్భాన్ని తొలగించారు. మన దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్ గురించి పాఠాన్ని పక్కన పడేశారు. ఏ వివక్ష, పక్షపాతం లేని పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యార్థుల్లో తప్పుడు భావాలు నాటే దిశగా పాఠ్య పుస్తకాల కూర్పు జరుగుతూ ఉంది. విద్యార్థుల నెత్తిన తమ పథకాల ప్రచారం మోపే కుయుక్తి కూడా ఇందులో భాగమే! ఏటా ఐదు కోట్ల మంది చదివే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో అహేతుకం, అశాస్త్రీయం, అసత్యాలతో కూడిన పాఠాలను ప్రవేశపెడితే రేపటి పౌరులు ఎలా తయారవుతారు? ఇది ఆందోళన కలిగించే పరిణామం. దీనిని వ్యతిరేకించటం ఆలోచనాపరులందరి కర్తవ్యం.

మహనీయుల మాట

**విముక్తి ప్రసాదించే వారంటూ ఎవరూ ఉండరు. ప్రజలే తమను తాము విముక్తి చేసుకుంటారు.**
**- చే గువేరా**

---

వ్యాఖ్య

# ఒపిఎస్ పునరుద్ధరణ కోసం పోరాడదాం

ఆర్. ఇళంగోవన్

గత ఆగస్టులో కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూనిఫైడ్ ఫెన్షన్ స్కీం-యు.పి.ఎస్)ను అమలు చెయ్యాలని తీర్మానించింది. అప్పట్లోనే సిఐటియు ఇది 'మోసపూరిత పథకం' అని విస్పష్టంగా ప్రకటించింది. 2025 జనవరి 25వ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యు.పి.ఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను పరిశీలిస్తే సిఐటియు నాడు చేసిన ప్రకటన అక్షర సత్యమని రుజువయ్యింది. తాజా గెజిట్ నోటిఫికేషన్‌లోని రెగ్యులేషన్లు చదివితే ఈ పథకం ఎంత మోసపూరితమైనదో అర్థమవుతుంది. ఈ పథకం పూర్తిగా 'స్వయం నిధుల'తో ఏర్పాటవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అంటే ప్రభుత్వం ఈ పథకానికి ఎలాంటి నిధులు కేటాయించదని స్పష్టం అవుతుంది. ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే రిటైరయిన ఉద్యోగులకుగానీ, వారి కుటుంబాలకుగానీ సంప్రదాయ రూపంలో పెన్షన్ చెల్లించరు. ఆ యా ఉద్యోగులు ఈ పథకం కింద దాచుకున్న వ్యక్తిగత జమల మొత్తాన్నే నెలసరి పెన్షన్‌గా విభజించి చెల్లిస్తారు.

నేషనల్ పెన్షన్ స్కీం కింద ఉద్యోగులు తమ మూల వేతనం ప్లస్ కరువు భత్యం మీద 10 శాతం మొత్తాన్ని చెల్లిస్తే ప్రభుత్వం తన వాటాకి 14 శాతం మొత్తాన్ని చెల్లిస్తుంది. ఇలా నెల నెలా 24 శాతం మొత్తంగా చేసిన జమలు, మార్కెట్లో మదుపు చేసిన మూలంగా పెరిగిన మొత్తం ఏదన్నా ఉంటే ఈ రెండు మొత్తాలే ఈ ఉద్యోగికి ఉన్న సంపద. రిటైర్మెంట్ నాటికి ఇందులో 60 శాతం సొమ్మును ఉద్యోగి వెనక్కి తీసుకోవచ్చు. మిగిలిన 40 శాతాన్ని 'యాన్యుటి పథకాల్లో' మదుపు చేసి నెలకు ఇంత మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లిస్తారు. దీని మీద కరువు భత్యం చెల్లింపులు ఉండవు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌లో ఉన్నట్లు 1/3వ వంతు పెన్షన్ అమ్ముకుని ఏక మొత్తం స్వీకరించడానికి ఉండదు. అలాగే 80 ఏళ్ల వయసు తర్వాత అదనపు పెన్షన్ చెల్లించే అవకాశమూ లేదు. పే కమిషన్ అనంతరం పెన్షన్‌ని 'రివైజ్' చేసేదీ ఉండదు. ఒకవేళ పెన్షనర్ మరణిస్తే అతని/ఆమె కుటుంబానికి యాన్యుటీల రూపంలో బిగబట్టిన 40 శాతం మొత్తాన్ని తిరిగి చెల్లించేసి చేతులు దులిపేసుకుంటారు. ఏ రకంగా చూసినా నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్) పాత పెన్షన్ పథకంతో పోలిస్తే నష్టదాయకమైనదే. మోడీ ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారం ద్వారా ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్)లో ఉద్యోగి వాటా అదే 10 శాతంగా ఉంటుంది. కానీ యాజమాన్యం వాటా 14 నుండి 10 శాతానికి తగ్గించారు. ఈ 20 శాతం మొత్తాన్ని అసలు మొత్తం హారతి కర్పూరంలా హరించుకుపోయినా ఎవరూ బాధ్యత వహించని రీతిలో మార్కెట్‌లో మదుపు చేస్తారు. ఈ పెట్టుబడి మీద లాభం వస్తే ఉద్యోగి నిధికి జమ చేస్తారు. ఈ పెన్షన్ నిధులను పి.ఎఫ్.ఆర్.డి.ఎ సూచించిన ఏవైనా మూడు క్యాటగిరీలలో ఉద్యోగి ఇచ్చిన అభ్యర్థన మేరకు జత చేస్తారు. ఉద్యోగి తన సర్వీసు మొత్తంలో మూడు సార్లు ప్రతి దఫా 20 శాతం మొత్తానికి మించకుండా స్వంత అవసరాల కోసం 'విత్ డ్రా' చేసుకోవచ్చు.

**"అరవయ్యేళ్ళ తరువాత రిటైరయిన ఉద్యోగులకు నిర్దేశిత మొత్తాలను పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే పాత పెన్షన్ పథకంలో అయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైరయ్యే నాటికి పదేళ్ళ సర్వీసు పూర్తి చేసినా లేక ఇరవయ్యేళ్ళ సర్వీసు పూర్తి చేసి వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నా చివరి నెల జీతంలో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏకీకృత పెన్షన్ పథకంలో పాతికేళ్ళ పాటు సర్వీసు చేస్తేగానీ చివరి 12 నెలల జీతం సగటులో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లించరు. పాతికేళ్ళ పాటు సర్వీసు చేసినంత మాత్రాన ఆటోమేటిగ్గా 50 శాతం మొత్తం పెన్షన్‌గా వస్తుందనే గ్యారంటీ లేదు."**

ఈ ఏకీకృత పెన్షన్ పథకానికి ప్రభుత్వం తన వాటాగా 8.5 శాతం నిధులు చెల్లిస్తుంది. ఇది కార్పస్ నిధిగా ఉంటుంది. ఇందులో కొంత మొత్తాన్ని పి.ఎఫ్.ఆర్.డి.ఎ కొత్తగా సూచించిన 'బెంచ్ మార్క్ కార్పస్ ఫండ్'కి జమ చెయ్యాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఎ ఈ కార్పస్ కింద నిధులు సేకరించడానికి వేసిన లెక్కలన్నీ ఏకపక్షంగా, ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి.

అరవయ్యేళ్ళ తరువాత రిటైరయిన ఉద్యోగులకు నిర్దేశిత మొత్తాలు పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే పాత పెన్షన్ పథకంలో అయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైరయ్యే నాటికి పదేళ్ళ సర్వీసు పూర్తి చేసినా లేక ఇరవయ్యేళ్ళ సర్వీసు పూర్తి చేసి వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నా చివరి నెల జీతంలో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లిస్తారు. అదే మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏకీకృత పెన్షన్ పథకంలో పాతికేళ్ళ పాటు సర్వీసు చేస్తేగానీ చివరి 12 నెలల జీతం సగటులో 50 శాతం మొత్తాన్ని పెన్షన్‌గా చెల్లించరు. పాతికేళ్ళ పాటు సర్వీసు చేసినంత మాత్రాన ఆటోమేటిగ్గా 50 శాతం మొత్తం పెన్షన్‌గా వస్తుందనే గ్యారంటీ లేదు.

ఆ రకంగా 50 శాతం పెన్షన్ రావాలంటే పాతికేళ్ళ సర్వీసు పూర్తి చెయ్యడంతో పాటు రిటైరయిన ఉద్యోగి ఖాతాలో నిల్వ ఉన్న నిధి పి.ఎఫ్.ఆర్.డి.ఎ నిర్దేశించిన 'బెంచ్ మార్క్ కార్పస్' మొత్తానికి సమానంగా ఉండాలి. ఒకవేళ ఉద్యోగి నిల్వ ఖాతా ఈ బెంచ్ మార్క్ కార్పస్‌కు ఎంత తక్కువ అయితే అంత మొత్తాన్ని ఉద్యోగి చెల్లిస్తేనే పెన్షన్ చెల్లిస్తారు. దానికి తోడు సదరు ఉద్యోగి తన వ్యక్తిగత కార్పస్' నుండి నిధులన్నీ 'పూల్ కార్పస్' లోకి బదిలీ చెయ్యడానికి అంగీకరించాలి. ఒకసారి ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నుండి నిధులు 'పూల్ కార్పస్' లోకి మళ్ళితే ఆ నిధులు సదరు ఉద్యోగికి గానీ లేదా ఉద్యోగి మరణానంతరం నామినీకి గానీ చెల్లించరు. అంటే పాతికేళ్ళ పాటు ఉద్యోగి రూపాయి రూపాయిగా కూడబెట్టుకున్న నిధులను 'పూల్ కార్పస్' పేరిట స్వాహా చేసేస్తారు. ఇంతకన్నా దుర్మార్గం వేరొకటి ఉంటుందా?

ఒకవేళ ఉద్యోగి వ్యక్తిగత కార్పస్‌లో మొత్తం బెంచ్‌మార్క్ కార్పస్‌లో 80 శాతంగా ఉంటే సదరు ఉద్యోగికి అందులో 50 శాతం అంటే 80లో సగం 40 శాతమే పెన్షన్ లభిస్తుంది. ఉద్యోగి వ్యక్తిగత కార్పస్‌లో హెచ్చుతగ్గులకు కారణం ఆ నిధులను మార్కెట్‌లో పెట్టుబడులుగా పెట్టడమే కదా. నష్టాలు వస్తే ఆ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి కదా. కానీ ప్రభుత్వాలు ఏ మాత్రమూ బాధ్యత వహించడానికి సిద్ధంగా లేదు. అదేంటి కనీస పెన్షన్ రూ.పదివేలు గ్యారెంటీగా చెల్లిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించిందిగా అనేగా మీ సందేహం. దానికీ ఒక తిక్క లెక్క ఉంది. ఏ రిటైరైన ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నిధి బెంచ్ మార్క్ కార్పస్ నిధికి సమానంగా ఉన్నదో అలాంటి ఉద్యోగులు తమ వ్యక్తిగత కార్పస్ ఖాతాలో వున్న మొత్తాన్ని పూల్ కార్పస్‌కి బదిలీ చేయడానికి అంగీకరిస్తేనే కనీస నెలసరి పెన్షన్ రూ.పది వేలు చెల్లిస్తారు. కానీ సదరు ఉద్యోగి వ్యక్తిగత కార్పస్ నుంచి పూల్ కార్పస్‌కి బదిలీ అయిన నిధుల మొత్తంలో నయా పైసా కూడా సదరు ఉద్యోగికి గానీ, తన మరణానంతరం నామినీకి గానీ చెల్లించరు. అదీ కనీస పెన్షన్ రూ.పది వేలు పథకంలోని మతలబు.

ఏకీకృత పెన్షన్ పథకంలో ఉద్యోగి తన భవిష్యత్ నిధి మొత్తం నుండి సర్వీసు మొత్తంలో మూడు సార్లు, ఒక్కోసారి 20 శాతానికి మించకుండా సొంత అవసరాల కోసం విత్‌డ్రా చేసుకోవచ్చున్న వెసులుబాటు ఉన్నది కదా. అలా ఉద్యోగి ఎవరన్నా మూడుసార్లుగా 20 శాతం చొప్పున మొత్తం 60 శాతం నిధిని వెనక్కి తీసుకుంటే మిగిలిన మొత్తంలో 40 శాతాన్నే పెన్షన్‌గా చెల్లిస్తారు. ఇలాంటి సందర్భాల్లో కనీస పెన్షన్ రూ.పది వేలు చెల్లించాలి అనే నిబంధన వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేస్తున్నది. ఇంకా నిర్ధారిత పాతికేళ్ళ కన్నా సర్వీసు తక్కువగా ఉంటే పైన పేర్కొన్న షరతులు అన్నీ సంపూర్ణంగా నెరవేర్చబడి ఉంటే ఆ ఉద్యోగికి దామాషా రేటున పెన్షన్ వస్తుంది. ఇన్ని లొసుగులున్న మూలానే మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ పథకాన్ని సిఐటియు వ్యతిరేకిస్తున్నది. ఈ పథకంలోని మరికొన్ని వివరాలను కూడా పరిశీలిద్దాం.

రిటైరయ్యే నాటికి కనీసం పదేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉంటే గానీ పెన్షన్ చెల్లింపులకు అర్హత ఉండదు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నవారికి కనీస సర్వీసుతో నిమిత్తం లేకుండా పెన్షన్ చెల్లిస్తారు. ఈ రెండు కేసులలో ఉద్యోగికి అర్హమైన పెన్షన్‌లో 60 శాతం మాత్రమే చెల్లిస్తారు. కనీస పెన్షన్ రూ.పది వేలు చెల్లింపు క్లాజు ఇక్కడ కూడా వర్తించదు.

ఏకీకృత పెన్షన్ పథకంలో ఉన్న ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ (విఆర్‌ఎస్) చెయ్యాలన్నా పాతికేళ్ళ కనీస సర్వీసు ఉండాలి. అదే పాత పెన్షన్ పథకం (ఒపిఎస్)లో అయితే 20 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన ఏ ఉద్యోగికి అయినా విఆర్‌ఎస్ తీసుకునే హక్కు వుంది. యుపిఎస్ స్కీంలో పాతికేళ్ళ సర్వీసు పూర్తయ్యి విఆర్‌ఎస్ తీసుకున్నవారికి అరవయ్యేళ్ల వయసు దాటిన తర్వాతే పెన్షన్ చెల్లిస్తారు.

ఏకీకృత పెన్షన్ పథకంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం డిఎ/డిఆర్ ప్రకటించినప్పుడల్లా పెన్షన్ మీద డిఆర్ వస్తుందని కొందరు పొరబాటుగా భావిస్తున్నారు. 2025 జనవరి ఒకటో తేదీ నాటికి డిఎ/డిఆర్, మూల వేతనం/పెన్షన్ మీద 55 శాతానికి చేరుకుంది. అయినా ఈ పెరుగుదల యుపిఎస్ ఉద్యోగులకు వర్తించదు.

ఏకీకృత పెన్షన్ పథకంలో ఫ్యామిలీ పెన్షన్ చెల్లిస్తారా లేదా? నేషనల్ పెన్షన్ స్కీంలో మాదిరి 'ఇన్‌వాలిడ్ పెన్షన్' చెల్లింపులు ఉంటాయా లేవా? అనే అంశంపై స్పష్టత లేదు. అయితే ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో 11వ పేరా ఇలా పేర్కొంటుంది. "ఏ ఉద్యోగి అయినా ఈ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకంలో చేరితే ఇందులో పేర్కొన్న సదుపాయాలు మినహా తదనంతర కాలంలో ఇతరత్రా రాయితీలు కానీ, మార్పులుగానీ, ఆర్థిక ప్రయోజనాలు గానీ, తదనంతర కాలంలో రిటైర్ అయ్యే ఉద్యోగులకు అందే పెన్షన్‌తో సమాన చెల్లింపులు చెయ్యమని అడగడానికి గానీ, ఒకసారి ఈ పథకంలో చేరాక వేరే స్కీంలోకి మారడానికి గానీ అవకాశం ఉండదు. సదరు క్లాజు ఏకపక్షంగా ఉండడమే కాదు. ఉద్యోగుల హక్కులను కూడా నియంత్రిస్తుంది.

ఈ కొత్త పథకంలో చేరిన ఉద్యోగులకు ప్రతి ఆరు నెలల సర్వీసుకు మూలవేతనం ప్లస్ డిఎ లో 10 శాతం చొప్పున లెక్కగట్టి చివర్లో ఏకమొత్తంగా చెల్లిస్తామని చెబుతున్నారు. ఈ లెక్కన చూసినా పాతికేళ్ళ సర్వీసు పూర్తి చేసి రిటైరయిన ఉద్యోగులకు 5 నెలల జీతం ఏకమొత్తంగా చెల్లిస్తారన్న మాట. ఇది చేపకు ఎర వెయ్యడం వంటిది మినహా వేరొకటి కాదు. ఏకీకృత పెన్షన్ పథకంలో ఉన్న లొసుగులను కప్పిపెట్టి ఉద్యోగులను ఈ పథకం వైపునకు మళ్లేలా చేయడానికి మోడీ ప్రభుత్వం వేసిన మోసపూరిత ఎత్తుగడ తప్ప మరొకటి కాదు ఇది.

## ఉద్యోగుల ముందున్న ఆప్షన్లు

ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి సర్వీసులో ఉన్న ఉద్యోగులు యుపిఎస్ పథకంలో చేరదల్చుకుంటే ఫారం ఎ-2 ఇవ్వాలి. ఈ పథకంలో చేరదలచుకున్నవారు నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పిఎస్)లో కొనసాగుతున్నట్లే...2025 ఏప్రిల్ ఒకటో తేదీ తర్వాత ఉద్యోగంలో చేరేవారు ఎన్‌పిఎస్ - యుపిఎస్‌లలో ఏదో ఒక స్కీమ్ ఎంచుకోవాలి.- ఆలిండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ యుపిఎస్ పథకంలో చేరకూడదని నిర్ణయించుకున్నది. యుపిఎస్, ఎన్‌పిఎస్‌లు రెండింటినీ వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించాలని ఆ సంఘం నిర్ణయించుకుంది. అన్ని రంగాల్లోని యూనియన్‌లకు ఇది మార్గ నిర్దేశంగా పరిగణించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే పథకాన్ని ఆ యా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసుకోవచ్చని మోడీ ప్రభుత్వం నిర్దేశించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల లక్షల కోట్ల రూపాయల భవిష్య నిధిని స్టాక్ మార్కెట్‌కి మళ్ళించాలనే దురుద్దేశం తప్ప మోడీ ప్రభుత్వానికి ఉద్యోగులను ఉద్ధరించాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. కోటి మందికి పైగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ మోసకారి పెన్షన్ విధానానికి వ్యతిరేకంగానూ, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఏకోన్ముఖంగా పోరాటానికి సిద్ధం కావాలి. ఫైనాన్షియల్ రంగంలోని బ్యాంకు, ఇన్సూరెన్స్ ఉద్యోగులు, అధికారులు కూడా ఈ పోరాటంలోకి కలిసి రావాలి. ఉద్యోగ విరమణానంతరం గౌరవప్రదంగా జీవించే హక్కు కోసం ఉద్యోగ కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన తరుణమిది.

*/వ్యాసకర్త దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు నాయకుడు /*

---

సెటైర్

# 'నీ పప్పు, నా పొట్టు' అను పి-4

**సుబ్రమణ్యం**

**"సిఎం గారు పి-4 లోని 'పి' లు ఏమిటో స్పష్టం చేసేరా? పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టిసిపేషన్ అని మాత్రం అన్నారు. ఇందులో పబ్లిక్ అంటే ఎవరు? ప్రజలే కదా? మరి పీపుల్ అంటే ఎవరు? అదీ ప్రజలే కదా? గతంలో పి-3 అనిచెప్పి ప్రజల సంపదమీద కార్పొరేట్లకి పెత్తనం కట్టబెట్టేరు. ఇప్పుడు మరో పి కలిపినా జరిగేది మాత్రం అదే. అందుకే మీరు అమాయకంగా నూకాలమ్మ మాదిరిగా ఆశలకు, ప్రచారార్భాటాలకు లోబడకుండా, నిదానంగా ఆలోచించి మనకి వచ్చేదేమిటి? మనం ఇవ్వాల్సిందేమిటి? అసలు ప్రాజెక్టు వివరాలు ఏమిటి? ఎవరు పూచీ పడతారు? వంటి అన్ని విషయాలనీ తెలుసుకుని నిర్ణయం తీసుకోండి. అమరావతి రైతుల్లాగా మింగలేక, కక్కలేక మిగిలిపోకండి."**

ఓ వైపు గొల్లుమంటూ సంతలో గోల. అంత గోలనీ మించిపోయేలా నూకాలమ్మ అరుపులు. ఏవైపోయిందో ఏవిటోనని అక్కడికి వెళ్ళేను. అక్కడ నూకాలమ్మ శివాలెత్తిపోయినట్టు అరుస్తోంది. ఎదురుగా చంద్రమ్మ నిమ్మకు నీరెత్తినట్టుగా చుట్టను నోట్లో అడ్డపొగ పెట్టుకుని ఆస్వాదిస్తోంది. చుట్టూ చేరినవాళ్ళందరూ నోళ్ళిప్పడం లేదు.

నన్ను చూడగానే నూకాలమ్మ "నివ్వే సెప్పు నేయం సూరిబాబూ! ఈ జెష్ట ఎంత పని జేయిస్సిందో!" అంటూ వచ్చింది. అసలు గొడవేంటో చెప్పమన్నాను.

"అది కాదు బాబూ! నిన్న సందేళ కాడ ఇంటికొచ్చి నాకాడ బత్తాతో బత్తాడు పప్పు, పొట్టు కలిసిపోయున్నాయి, నీకాడ కూడా ఉన్నాయా అనడిగింది బాబూ. ఎందుకన్నాను. "ఏం నేదు. ఒక్కత్తినే కూసుని పప్పు బాగుసేసుకోడానికి సికాగ్గుందే. ఇద్దరవూం కూకుని బాగుసేసీసుకుందాం, నా బత్తాని అట్రానా?" అనడిగింది.

నానేమో అప్పటికే పొట్టు అంతా తీసీసేను. అయినా బత్తాడు ఉందంది కదా అని అట్రమ్మన్నాను. ఇంటికొచ్చి నీ బుట్ట అట్రా అంది. అట్టుకొచ్చేను. దాన్ని నేల మీద పోసినాది. ఆ పైన దాని బత్తా మూట ఇప్పి అందులో ఉన్నదంతా పోసీసినాది. తీరా సూత్తే ఏముంది? అదంతా పొట్టే. పప్పుబద్ద ఒక్కటీ నేదు. నానిదేటని అడిగీలోపే అంతా కలగలిపీసినాది బాబూ ! ఆ తర్వాత అదే ఓ చేట అట్టుకొచ్చి ఆ పొట్టునంతా ఎగరేసీసినాది. మరింకేటి మిగిల్నాది? నా బుట్టడు పప్పు మాతరం అక్కడుంది. అందులోంచి సగం తన సంచీలోకెత్తుకుని లెగిసినాది. సగం సగం పంచుకోవాలి కదా అని అప్పటికి నానూరుకున్నాను. బుర్ర తక్కువ ముండని. కాని ఇస్కూలు నుండి ఇంటికొచ్చిన నా మనవరాలడిగింది. బుట్టలో పప్పు సగానికి తగ్గిపోయిందేటమ్మా అని. నానూ, సెంద్రమ్మా కలిసి బుగసేసి పంచుకున్నాం అని సెప్పాను.

అప్పుడది అడిగింది: "ఏటి పంచుకున్నావే? నీ పప్పు అదొట్టుకెల్లింది. దాని పొట్టు నీకంటగట్టింది. ఆ పాటి బుర్ర లేదేటే నీకు?"

"అప్పుడు నాకెలిగినాది. ఈ సెంద్రమ్మ నాకు సేసిన మోసం ఏంటో అరదం అయినాది. ఇప్పుడు సంతలో దొరకబుచ్చుకుని అడిగితే ఏటంటన్నాదో ఇను నివ్వే"

సెంద్రమ్మ నిదానంగా చుట్ట తీసి, "బాబూ! నివ్వే సెప్పు దరమం. ఇద్దరవూ కలిసి పంచుకుందాంరా అని నానడిగాను. అందుకు అదొప్పుకుందా లేదా? సెప్పమను. ఒప్పుకున్నాక ఇప్పుడీ ఇగటాలేటి? ఒప్పందవైంపోనాక దానికి మడిసన్నవోడు కట్టుబడివుండాల. అద్గదీ సంగతి" అని మళ్ళీ చుట్ట నోట పెట్టింది. కడుపు నిండా మేకను ఆరగించిన పులి ఎంత నిశ్చింతగా పడుక్కుంటుందో అంత నిశ్చింతగానూ సెంద్రమ్మ కనపడుతోంది.

"బత్తాడు ఉంది నాకాడ అంటే అందులో సగవన్నా పప్పుండకపోదా అనుకున్నాను బాబూ! పేద ముండని, ఆ పాటి ఆశుండదా బాబూ! కాని అందులో ఏ పప్పూ నేదు. అంతా పొట్టే. దానిని కూడా ఇది సేటట్టుకుని గాలికెగరేసీసినాది. తీరా సూత్తే బుట్ట సగానికి కాలీ అయిపోనాది." అంటూ బావురుమంది నూకాలమ్మ. అప్పుడు అక్కడ చేరిన పెద్దమనుషులందరమూ కలిసి నూకాలమ్మ పప్పును వెనక్కి ఇచ్చేయమని చంద్రమ్మకి చెప్పేం.

"ఎందుకివ్వాల? ఒప్పందవన్నాక ఒప్పందవే. దానికి తిరుగునేదు. అదొప్పుకుందో నేదో దాన్నడగండి." అంటూ అడ్డం తిరిగింది చంద్రమ్మ. ఏం చేయాలో మాకు తోచలేదు.

ఈ లోపు అక్కడికి మా మేస్టరుగారొచ్చేరు. తగువంతా ఆయనకి చెప్పేం. కొంతసేపు ఆలోచించి మేస్టరు ఇలా చెప్పేడు: "ఒప్పందం అంటే దానికి ఇరుపక్షాలూ కట్టుబడి వుండాల్సిందే. అయితే చెరిసగం పంచుకోవాలని అనుకున్నది కేవలం పప్పును మాత్రమేనా? లేక పొట్టును కూడానా? ఒకవేళ పొట్టును కూడా పంచుకోవాలని అనుకుంటే దానిని కూడా పూర్తి చేయాలి. ఇప్పుడా పొట్టునంతటినీ చంద్రమ్మ ఎగరగొట్టేసింది కాబట్టి దాన్నంతటినీ పోగేసి నూకాలమ్మ వాటా దానికివ్వాలి. లేదా దానికి బదులు పట్టుకుపోయిన పప్పునైనా తిరిగి ఇవ్వాలి" అన్నారు. అందరం చప్పట్లు కొట్టేం. దొరికిపోయిన చంద్రమ్మ పప్పును తిరిగి ఇవ్వక తప్పలేదు.

అందరం మేస్టరుగారిని అభినందించేం. అప్పుడాయన :"నూకాలమ్మ సంగతి సరే. చంద్రమ్మది కూడా ఈ ఊరే కాబట్టి మనం న్యాయం చేయగలిగేం. కాని ప్రభుత్వం చెప్తున్న పి-4 సంగతేమిటి? మన సర్పంచ్ గారు కూడా మన ఊళ్ళో పి-4 ను అమలు చేస్తానని ప్రకటించేడు కదా? " అనడిగేరు.

ఆ పప్పుకి, ఈ పి-4కి సంబంధం ఏమిటని అడిగేం.

"సౌర విద్యుత్తు ప్రాజెక్టు మన ఊళ్ళో కడతాం అని అన్నారు. దానికి కనీసం 100 ఎకరాల భూమి కావాలి. ఆ భూమిని పి-4 ప్రాతిపదికన సమీకరిస్తాం అని అన్నారు. అంటే భూములివ్వాల్సింది మనమే కదా. ఆ భూములు మన పేరనే ఉంటాయి కాని ఒప్పందం ప్రకారం వాటిమీద పెత్తనం ప్రాజెక్టు వోనరు చెలాయిస్తాడు. ఒప్పందం కనీసం 30 ఏళ్ళు ఉంటుంది. నీ భూమిని ఇస్తే దానికి బదులు వోనరు నీకు లాభాల్లో వాటా ఇస్తాడు. ఆ లాభాలెప్పుడు వస్తాయో, ఎంత వస్తాయో, అందులో మన వాటా ఎంతో, ఒకవేళ నష్టాలే వస్తే అప్పుడేమౌతుందో ఎవరైనా చెప్పగలరా? మన సర్పంచి చెప్పగలడా? అసలాయనకైనా తెలుసా? ఇప్పుడు అమరావతి రైతులు పూలింగ్ కింద భూములిచ్చి నానా అవస్థలూ పడుతున్నారా లేదా?" అని మేస్టరుగారు వివరించేడు.




అప్పుడు నేనడిగేను. "మరి సిఎం గారు పి-4తో రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలిస్తాం అంటున్నాడు కదండీ? మీరేమో వేరేగా చెప్తున్నారు? ఆయనేమో పి-4 మీద తెలిసీ తెలియని వాళ్ళేదో మాట్లాడుతూంటారు, మీరు వాటిని పట్టించుకోకండి అని కూడా ప్రకటించేరు" అన్నాను.

"సూరిబాబూ! సిఎం గారు పి-4 లోని 'పి' లు ఏమిటో స్పష్టం చేసేరా? పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టిసిపేషన్ అని మాత్రం అన్నారు. ఇందులో పబ్లిక్ అంటే ఎవరు? ప్రజలే కదా? మరి పీపుల్ అంటే ఎవరు? అదీ ప్రజలే కదా? గతంలో పి-3 అనిచెప్పి ప్రజల సంపదమీద కార్పొరేట్లకి పెత్తనం కట్టబెట్టేరు. ఇప్పుడు మరో పి కలిపినా జరిగేది మాత్రం అదే. అందుకే మీరు అమాయకంగా నూకాలమ్మ మాదిరిగా ఆశలకు, ప్రచారార్భాటాలకు లోబడకుండా, నిదానంగా ఆలోచించి మనకి వచ్చేదేమిటి? మనం ఇవ్వాల్సిందేమిటి? అసలు ప్రాజెక్టు వివరాలు ఏమిటి? ఎవరు పూచీ పడతారు? వంటి అన్ని విషయాలనీ తెలుసుకుని నిర్ణయం తీసుకోండి. అమరావతి రైతుల్లాగా మింగలేక, కక్కలేక మిగిలిపోకండి." అన్నారు మేస్టరుగారు.

---

పాట

## అడవిని రక్షించుకో...

**పల్లవి:** తల్లి తల్లడిల్లెరా
అడవి తల్లి తల్లడిల్లెరా
ఒడిలో బిడ్డను పీక నులమగ
కసాయి చేతులు కమ్మివేయగ

**అను పల్లవి:**
ఆదివాసీ మేలుకో
అమీ-తుమీ తేల్చుకో
అల్లూరి వారసుడా
అడవిని రక్షించుకో...

**చరణం:**
ఇనుప డేగలు వాలుతున్నవి
ఖనిజాల మీద కళ్లు పడ్డవి
గిరులు తరులు నాశమవగా
విషపు దుమ్ము అలుముకొనగా

**చరణం 2**
అభివృద్ధి పేరుతో టూరిజం
కార్పొరేట్లకు సంతర్పణం
అడవి బిడ్డల పేగు బంధం
తెంచ నెంచే పాలకవర్గం

**చరణం 3**
కొండ కోనల కడుపు చీల్చి
ఖనిజ సంపద వెలికి తీయ
మడుగు వదిలిన చేపలల్లే
గిరి పుత్రుల బ్రతుకు చెల్లె

**చరణం 4**
లేళ్ళు పిట్టలు వణుకుతున్నవి
పులులు నెమళులు గొల్లుమన్నవి
జీవధారల ఊట ఆగే
జీవజాతుల గొంతు ఎండే

**చరణం 5**
వన్ ఆఫ్ సెవెంటీ చట్టం
గిరిజన రక్షణ కవచం
నిర్వీర్యం చేసే ప్రభుత్వ యత్నం
తుత్తునియలు చేస్తేనే బతుకు భద్రం

**- బి. దశరథ**

**మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps @gmail.com**

## నిధులు దుర్వినియోగం చేశారనే పిల్‌పై విచారణ

ప్రజాశక్తి-అమరావతి

పేషీ సిబ్బందికి జీతాల చెల్లింపు పేరుతో గతంలోని ఏపీ విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల అసిస్టెన్స్ కార్పొరేషన్ (ఏపీడీఏఎస్ సీసీ) ఛైర్మన్ జి కోటేశ్వరరావు నిధులను దుర్వినియోగం చేశారంటూ దాఖలైన పిల్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. కోటేశ్వరరావు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని వచ్చిన ఫిర్యాదును అప్పటి మహిళా శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఎఆర్ అనురాధ అర్ధాంతరంగా మూసివేశారని పిల్‌లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపేలా రాష్ట్రానికి ఉత్తర్వులివ్వాలంటూ విజయవాడకు చెందిన సిటిజెన్ ట్రస్ట్ ప్రెసిడెంట్ కె దామోదరరావు వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. వాదనల తర్వాత హైకోర్టు, అప్పటి ఏపీడీఏఎస్ సీసీ ఛైర్మన్‌ను ప్రతివాదిగా చేర్చాలని పిటిషనర్‌ను ఆదేశించింది. విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

# రాజధాని రైతుల్లో అలజడి

- విస్తరణ వార్తలతో కలవరం
- 44 వేల ఎకరాల సమీకరణకు కసరత్తు
- ఇంకా నిర్ణయం జరగలేదన్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని నిర్మాణంలో భాగంగా మరో 40 వేల ఎకరాలను భూ సమీకరణ ద్వారా తీసుకుంటారనే ప్రచారంపై గుంటూరు జిల్లాలోని వివిధ మండలాల రైతుల్లో అలజడి ప్రారంభమైంది. అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమై దాదాపు పదేళ్లవుతుంది. నిర్మాణాలు ఇంతవరకు ఒక కొలిక్కి రాలేదు. టిడిపి ప్రభుత్వం రాజధాని నిర్మాణం ప్రారంభించి వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్మాణాలను పూర్తిగా వదిలేసింది. దీంతో, ఎక్కడి నిర్మాణాలు అక్కడే నిల్చిపోయాయి. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణాలను తిరిగి ప్రారంభించింది. శాశ్వత ప్రాతిపదికన చేపట్టనున్న నిర్మాణాలన్నీ ప్రస్తుతం టెండర్ల దశలోనే ఉన్నాయి. 2015 జనవరిలో ప్రారంభమైన భూ సమీకరణలో 37,941 ఎకరాలకుగాను 34,689 ఎకరాలను సిఆర్‌డిఎకు రైతులు అప్పగించారు. ఇంకా 3,252 ఎకరాలు ఇవ్వడానికి దాదాపు వెయ్యి మంది రైతులు సుముఖత వ్యక్తం చేయలేదు. భూ సమీకరణలో తీసుకున్న 34,689 ఎకరాలతోపాటు ప్రభుత్వ భూములు మరో 17 వేల ఎకరాలు కూడా రాజధాని వినియోగించుకునేందుకు సిఆర్‌డిఎ తన అధీనంలోకి తీసుకుంది. మొత్తంగా 51 వేల ఎకరాల రాజధాని సిద్ధం చేశారు. రాజధాని నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు అవుతుందని, అందువల్ల తాము నిర్మాణం చేయలేమని గత వైసిపి ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ఆర్థిక సమస్యల నేపథ్యంలో పది వేల ఎకరాలు మిగులు భూములు ఉన్నాయని, వీటిని విక్రయించి రాజధాని నిర్మించవచ్చని అప్పట్లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు.... వైసిపి ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. రాజధాని నిర్మాణం సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు అని వైసిపి హయాంలో చంద్రబాబునాయుడు పదేపదే చెప్పే వారు. కాని, ఇప్పుడు ఆకస్మికంగా 50 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం చేపడితే మిగిలేది కేవలం రెండు వేల ఎకరాలు మాత్రమేనని ప్రచారం చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. రాజధానిలో చాలినంత భూమి ఉందని పారిశ్రామికవేత్తలకు చెబుతూ వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ విస్తరణ పేరుతో 44 వేల ఎకరాలు అవసరం అని చెప్పడం వెనుక మతలబు ఏమిటని భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులు ప్రశ్నిస్తున్నారు. తొలివిడత భూ సమీకరణలో రైతుల నుంచి భూములు తీసుకున్న సిఆర్‌డిఎ మూడేళ్లలో అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగిస్తామని రైతులకు హామీ ఇచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఆ అంశం నెరవేరలేదు. ప్లాట్లు ఎప్పటికి అప్పగిస్తారన్నది ఇప్పటికీ అయోమయంగానే ఉంది. ఇప్పటికే చాలామంది రైతులు తమ భూములను ఇతరులకు విక్రయించుకున్నారు. దాదాపు ఆరు వేల ఎకరాలు చేతులు మారినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాజధాని నిర్మాణం పూర్తయి తమ ప్లాట్లకు మంచి ధర వస్తుందని ఆశించిన రైతులకు అదనపు భూ సమీకరణ అంశం పిడుగుపాటి వార్తలా మిగిలింది. మళ్లీ 44 వేల ఎకరాలు తీసుకుంటే భూములను ఎప్పటికి అభివృద్ధి చేస్తారు? అంత ఆర్థిక స్తోమత ప్రభుత్వం వద్ద ఉందా? అనేవి చర్చనీయాంశంగా మారాయి. 44 వేల ఎకరాల భూముల సమీకరణ వార్తల నేపథ్యంలో రాజధాని రైతుల్లో అలజడి ప్రారంభమైన నేపథ్యంలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఒక వివరణ ఇస్తూ, అమరావతిలో రెండో విడత భూసేకరణకు సంబంధించి ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని తెలిపారు. అంతర్జాతీయ ఎయిర్ పోర్టు కోసం 30 వేల ఎకరాల భూమి అవసరమవుతుందని, ఇప్పటి వరకు రాజధాని గ్రామాల్లో తీసుకున్న 33 వేల ఎకరాల్లో నిర్మాణాలుపోగా మిగిలేది పది వేల ఎకరాలేనని తెలిపారు. ప్రస్తుతం 68 నిర్మాణాలకు రూ.42,360 కోట్ల ప్రతిపాదనలతో పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు

- డిజిటల్ గ్రీన్ సంస్థతో మంత్రి కొండపల్లి సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో: తక్కువ ఖర్చుతో నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు రైతులకు సాంకేతిక సహకారం అందిస్తుందని డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. బుధవారం ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను సంస్థ ప్రతినిధులు నిధి బాసిన్, అనిరుద్ధ బ్రహ్మారా, కందిమళ్ల నరేంద్ర కలిశారు. వ్యవసాయదారులను సాంకేతిక డేటా ద్వారా సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు. రైతులు పరస్పర అవగాహన పెంపొందించేలా పలు సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు. గత 15 ఏళ్ల డిజిటల్ గ్రీన్ దేశంలోనూ, ఇథియోపియా, కెన్యాలో చురుకుగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఏపిలో నాలుగు లక్షల మంది మిరప, పసుపు, టమోటా, వరికలు, జీలకర్ర, పండ్లు, చిరుధాన్యాల రైతులకు మద్దతు ఇస్తున్నామని మంత్రికి తెలిపారు. కంపెనీ తరఫున రైతుల కోసం ఫార్మర్ చాట్, ఇ-ఫార్మ్ ఎఫ్‌పిఒ అప్లికేషన్లు అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

**వేలం వాయిదా ప్రకటన**

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెం.H 948, మ్యూజియం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ
ఫోన్: 0866-2433379, 2411555, 9247818008

బ్యాంకునకు గట్టి జ్యోతి, భర్త: రామకృష్ణ వారి లోను నెం. 012213008633 ఇంటి నెం.41-1/20-14A నందు గల స్థిరాస్తులను బకాయి వసూలుకై ది.02-04-2025 న ప్రచురించిన వేలము ప్రకటనను అనుసరించి ది.18-4-2025 న నిర్వహించ వలసిన వేలము ది. 19-4-2025 నకు వాయిదా వేయబడినది.

తేది:16-4-2025
విజయవాడ
సం/- సేల్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
**పంచాయతీరాజ్ శాఖ**
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన

నెం.01/టి2/2025-26, తేది:15.04.2025

గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గములో యం.పి లాడ్స్ మరియు జిల్లా పరిషత్ నిధుల క్రింద మంజూరైన 8 పనులకు అంచనా విలువ రూ. 81.50 లక్షలకు టెండర్లు ది. 22.04.2025 నుండి ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
DIPRNo.16132/CL/ADVT/1/1/2021-22 (పి.ఆర్) పి.ఐ.యు డివిజన్, గుంటూరు

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ
**స్పెషల్ అగ్రి ఫైనాన్స్ బ్రాంచి (గొల్లపూడి),** డోర్.నెం.6-04, గ్రామపంచాయితీ రోడ్డు, వన్ సెంటర్, గొల్లపూడి, విజయవాడ రూరల్, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521225.

**డిమాండ్ నోటీసు**
NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002
FOR ENFORCEMENT OF SECURITY INTEREST

**ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): శ్రీమతి కాకుమాను నాగ అనూష అలియాస్ మునగాల నాగ అనూష,** భర్త: శంకర్ హరి కృష్ణ, డి.నెం. 76-16-27ఏ/1, ఫ్లాట్ నెం.బి-202, ఊర్మిళా నగర్, సంస్కృతి ఫంక్షన్ హాల్ దగ్గర, భవానీపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012 మరియు **శ్రీమతి కాకుమాను నాగ అనూష అలియాస్ మునగాల నాగ అనూష,** భర్త: శంకర్ హరి కృష్ణ, సిరి ఐకానిక్ టవర్స్, బ్లాక్ ఏ, ఫ్లాట్ నెం.2, మొదటి అంతస్తు, డి.నెం.2-78 సమీపంలో, గోడౌన్స్ దగ్గర, గొల్లపూడి గ్రామం, విజయవాడ, ఏపి.

| నేచర్ ఆఫ్ లిమిట్ | మంజూరు చేయబడిన మొత్తం (రూ. లక్షల్లో) | బకాయి మొత్తం (రూ.) |
|---|---|---|
| Home Loan (105716650000019) | రూ. 25,00,000/- | రూ. 23,56,090/- |

**దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:** కృష్ణాజిల్లా, విజయవాడ, గొల్లపూడి గ్రామం, సిరి ఐకానిక్ టవర్స్, బ్లాక్ ఏ, మొదటి అంతస్తులో ఆర్.సి.సి రూఫ్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నెం. 2, 905 చ.అ.ల ప్లింత్ ఏరియాతో పాటు కామన్ ఏరియా మరియు 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా, అన్ని సాధారణ సౌకర్యాలతో ఆర్.ఎస్.నెం.30లో ఉంది. సిరి ఐకానిక్ టవర్స్ అని పిలువబడే మొత్తం 3504.24 చ.గ.ల స్థలంలో విభజించబడని, పేర్కొనబడని వాటా 41 చ.గ.లు, గోడౌన్స్ దగ్గర, గొల్లపూడి గ్రామం మరియు పంచాయితీ, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521125, శ్రీమతి కాకుమాను నాగ అనూష అలియాస్ మునగాల నాగ అనూష, భర్త: శంకర్ హరి కృష్ణ గారి పేరున కలదు. **స్థలం హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** సర్వే నెం. 30 యొక్క ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** కారిడార్.

**అమ్మా/ అయ్యా,**
**విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.**

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హోమ్ లోన్ అకౌంట్** క్రింద మా **స్పెషల్ అగ్రి ఫైనాన్స్ బ్రాంచి,** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.08-02-2025**న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదీన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము రూ. 23,56,090/- మరియు ది.10.10.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ...

తేది :12-02-2025
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు

## కందుకూరి జయంతి, వర్ధంతులను
# ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలంటూ నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రముఖుల వర్ధంతి, జయంతులను అధికారికంగా నిర్వహిస్తామంటూ ప్రభుత్వం ఇటీవల విడదల జేసిన జాబితాలో కందుకూరికి చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. శ్యామల సెంటర్ నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు ఈ ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా కందుకూరి వీరేశలింగం 177వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ.. నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 11న రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించే ప్రముఖుల జయంతి, వర్ధంతుల జాబితాను విడుదల చేసిందన్నారు. ఆ జాబితాలో కందుకూరికి చోటులేకపోవడం విస్మయాన్ని కలిగించిందని తెలిపారు.

వీరేశలింగం జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, మహిళా సంఘం, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడింది)
సర్ఫాసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
రిజిస్టర్డ్ కార్యాలయం: ... యెరవాడ, పూణె-411014.

| క్ర.సం | రుణగ్రహీత, సహ రుణగ్రహీతలు, హామీదారుల పేరు మరియు చిరునామా | సెక్యూర్డ్ ఆస్తి వివరాలు | డిమాండ్ నోటీసు తేదీ / బకాయి మొత్తం |
|---|---|---|---|
| 2 | తాడిని శ్రీనివాసరావు ... LAP021920000000528283 | పల్నాడు జిల్లా, గుంటూరు ... | 09-04-2025 రూ.7,35,906/- ... @ 16.35% ... |
| 3 | ... HL0005310000000504153 | ... | 09-04-2025 రూ.26,66,996/- ... @ 12.6% ... |
| 4 | ... LAP021920000005021921 HF0219H19100015 | గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా ... | 09-04-2025 ... |

ప్రదేశం : విజయవాడ
తేది : 17.04.2025
సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## కరువు మండలాల్లో విద్యార్థులకు

- మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేయాలనే పిల్‌పై విచారణ

ప్రజాశక్తి-అమరావతి

వేసవి సెలవుల సమయంలో రాష్ట్రంలోని కరువు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఉత్తర్వులు జారీ చేయాలనే పిల్‌ను హైకోర్టు బుధవారం విచారించింది. కాకినాడకు చెందిన హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ కీతినీడి అఖిల్ శ్రీ గురుతే దాఖలు చేసిన పిల్‌లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, ప్రధానమంత్రి పోషణ మార్గదర్శకాల ప్రకారం కరువు మండ లాల్లోని పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ధర్మా సనం అభిప్రాయపడింది. ప్రభుత్వం వివరాలు ఇవ్వకపోతే తదుపరి విచారణకు చీఫ్ సెక్రటరీ ఆన్‌లైన్ ద్వారా విచారణకు హాజరుకావాలని ఉత్తర్వులు జారీ చేస్తామని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది.

# పాస్టర్ మృతి పట్ల కౌంటర్ దాఖలు చేయండి

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల అనుమానస్పద మృతి పట్ల దాఖలైన కేసులో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డిజిపి, సిట్ డిఎస్‌పి, సిబిఐలకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం నోటీసులిచ్చింది. పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి ఘటనపై అనుమానాలు ఉన్నాయని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కెఎ పాల్ వేసిన పిల్, ఇదే తరహాలో రాజమండ్రికి చెందిన దాడి నాగేశ్వరరావు మరో పిల్‌ను కలిపి బెంచ్ విచారించింది. పోస్టుమార్టం నివేదికతోపాటు సిసిటివి ఫుటేజ్, ఇతర సాక్ష్యాలన్నింటినీ భద్రపరిచేలా పోలీసులకు ఉత్తర్వులివ్వాలని పాల్ కోరారు. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా తప్పుగా చెబుతున్నారని, తప్పుడు వీడియోలతో మృతిపై సందేహాలు రేకెత్తేలా చేశారని, ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్ ప్రణతి వాదిస్తూ, ప్రవీణ్ మద్యం తాగి బైక్ నడిపి ప్రమాదానికి గురై మరణించారని చెప్పారు. కౌంటర్ వేస్తామని చెప్పడంతో విచారణ వాయిదా పడింది.

## అంతర్ జిల్లా బదిలీలు చేపట్టాలని ఎపిటిఎఫ్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలు నిర్వహించాలని ఎపిటిఎఫ్ కోరింది. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. కొన్నేళ్లుగా అంతర్ జిల్లా బదిలీలు జరగక ఉపాధ్యాయ దంపతులు, కుటుంబాలు తీవ్ర మనోవేదనతో ఉన్నారని వివరించారు. అంతర్ జిల్లా బదిలీల నిర్వహణపై శశిధర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టేందుకు ఆర్థిక, సాధారణ శాఖను సంప్రదించి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

**HDFC BANK** | **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
శాఖ: బ్లాక్-జి, 3వ అంతస్తు, మైండ్ స్పేస్ టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్-500081.
టోల్: 18002100018/040-66588491, సిఐఎన్: L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

**స్వాధీనతా నోటీసు**

...ద్వారా ఆమోదించబడిన విలీనం పథకం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ... సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ("సదరు యాక్ట్") క్రింద మరియు ... చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి దిగువ ... మొదలైనవాటితో సహా సదరు నోటీసు/ల తేదీ నుండి 60రోజుల్లోగా ... చున్నారు.

| క్ర.సం | రుణగ్రహీతలు/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధుల పేరు | బకాయి మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనత తేదీ | స్థిరాస్తులు/సెక్యూర్డ్ అసెట్స్ వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | ... (రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2023 నాటికి బకాయి రూ.45,55,202/- ... | 20-MAR-2023 | 16-ఏప్రిల్-2025 (భౌతిక స్వాధీనత) | రంగారెడ్డి జిల్లా ... |

ప్రదేశం : హైదరాబాద్
తేది : 16-ఏప్రిల్-2025
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరుపున సం/- అధీకృత అధికారి

**ADITYA BIRLA CAPITAL** | **ఆదిత్య బిర్లా క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీసు: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్-362266
కార్పొరేట్ ఆఫీసు: ... హబ్ మాల్ దగ్గర, గోరేగామ్ (ఈస్ట్), ముంబయి-400063, మహారాష్ట్ర.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) యొక్క రూల్ 3తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ది చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద

క్రింది సంతకందారు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL) యొక్క అధీకృత అధికారిగా, చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తోచదవగల చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో మరియు చట్టం క్రింద సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోపు** సంబంధిత నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సేవలను తప్పించుకుంటున్నారని / తప్పిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తారు, కాబట్టి నిబంధనల ప్రకారం అఫిక్స్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ అమలు చేయబడుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ క్రింద సంగ్రహించబడ్డాయి:
పైన పేర్కొన్న వాటికి సంబంధించి, సంబంధిత నోటీసు/ల తేదీ నుండి **60 రోజులలోపు, ABCL** చెల్లించాలని పేర్కొన్న రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న వారి పేర్లకు వ్యతిరేకంగా, దిగువ కాలమ్ (డి)లో పేర్కొన్న తేదీల నుండి చెల్లింపు మరియు /లేదా రియలైజ్ అయ్యే తేదీ వరకు, రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు / వ్రాతలతో చదవండి, ఏదైనా ఉంటే, పేర్కొన్న రుణగ్రహీత ద్వారా అమలు చేయబడింది. రుణం యొక్క బకాయితిరిగి చెల్లించడానికి హామీగా, ఈ క్రింది సెక్యూర్డ్ అసెట్(లు) వరుసగా పేర్కొన్న రుణగ్రహీత ద్వారా ABCLకి తనఖా పెట్టబడ్డాయి.

| క్ర సం | రుణగ్రహీతల పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేది / పూర్తి బకాయిల మొత్తం | స్థిరాస్తికి సంబంధించిన వివరణ |
|---|---|---|---|
| 1. | 1) మెసర్స్ సుప్రీం ట్రేడర్స్, దీని ప్రొప్రైటర్ షేక్ ఖాజా వలి ద్వారా, డోర్ నెం.8-20-9/4, పెద్ద సత్తార్ స్ట్రీట్, వించిపేట్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001. మొబైల్- 9908972795 / ఇమెయిల్ ఐడి: supreme.traders090@gmail.com 2) షేక్ ఖాజా వలి, తండ్రి షేక్ బజీద్, డి.నెం. 8-18-11, నూకల వారి వీధి, వించిపేట్, విజయవాడ (అర్బన్), కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001 . మొబైల్- 8008498000 / ఇమెయిల్ ఐడి : Supreme.traders090 @gmail.com, ఇంకా వద్ద: షేక్ ఖాజా వలి, తండ్రి షేక్ బజీద్, డోర్ నెం.8-20-9/4, పెద్ద సత్తార్ స్ట్రీట్, వించిపేట్, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520001. 3) షేక్ బజీద్, తండ్రి షేక్ మహబూబ్ అలీ, డి.నెం.8-18-11, నూకలవారి వీధి, వించిపేట్, విజయవాడ (పట్టణ), కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001. మొబైల్- 9490498000. ఇంకా ఇక్కడ: షేక్ బజీద్, తండ్రి షేక్ మహబూబ్ అలీ, డోర్ నెం.8-20-9/4, పెద్ద సత్తార్ స్ట్రీట్, వించిపేట్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001. 4) షేక్ సూఫియా బేగం, భర్త షేక్ బజీద్, డి.నెం.8-18-11, నూకల వాన్ స్ట్రీట్, వించిపేట్, విజయవాడ (అర్బన్), కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001. మొబైల్- 9110505840. ఇంకా ఇక్కడ: షేక్ సూఫియా బేగం, భర్త షేక్ బజీద్, డోర్ నెం.8-20-9/4, పెద్ద సత్తార్ స్ట్రీట్, వించిపేట్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520001. రుణ ఖాతా నెంబర్: ABVJWSTS000000584259. | 11.04.2025 & 05.04.2025 / Rs. 69,02,543.04 as on 09.04.2025 | ఎన్.టి.ఎస్.నెం.175, వించిపేట, మున్సిపల్ వార్డ్ నెం.13, ప్రస్తుత వార్డ్ నెం.36, రెవెన్యూ వార్డ్ నెం.8, బ్లాక్ నెం.8, అసిస్ట్ నెం. 69851, ప్రస్తుత అసిస్ట్ నెం.107302834 (అసిస్ట్ నెం.10111) పాత డోర్ నెం.8-20-16, ప్రస్తుత డోర్ నెం.8-16-68, మధురవారు వీధి, వించిపేట్, విజయవాడ, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, ఎన్.టి.ఆర్.జిల్లా పరిధిలోని అన్ని ఈస్‌మెంట్ హక్కులతో అందులోని ఆర్‌సిసి రూఫ్ (గ్రౌండ్ & 1వ అంతస్తుల నివాస బిల్డింగ్‌తోసహా నివాస సైట్ యొక్క 115.60 చ.గ.లు లేదా 96.713చ.మీ.ల విస్తీర్ణంలోని ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** పెద్ద సత్తార్ రోడ్డుగా పిలువబడే మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** కోనం, **పడమర:** మధురవారి వీధిగా పిలువబడే మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** గొల్లపాలెం గట్టు రోడ్డుగా పిలువబడే మున్సిపల్ రోడ్డు. |

తదుపరి వడ్డీతో పాటు, పైన పేర్కొన్న సంబంధిత డిమాండ్ నోటీసులలో ప్రత్యేకంగా పేర్కొన్న రేటులో అదనపు వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, చెల్లింపు మరియు /లేదా రియలైజేషన్ తేదీ వరకు జరిగిన ఛార్జీలు మొదలైనవి. పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు ABCLకి చెల్లింపు చేయడంలో విఫలమైతే, ABCL పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి(లు) / స్థిరాస్తి(లు)పై పూర్తిగా రిస్క్‌లో కొనసాగుతుంది. ఖర్చులు మరియు పర్యవసానాలకు సంబంధించి చెప్పబడిన రుణగ్రహీత / చట్టపరమైన వారసుడు(లు) / చట్టపరమైన ప్రతినిధి(లు).
పేర్కొన్న రుణగ్రహీత / లీగల్ వారసుడు(లు) / లీగల్ రిప్రెజెంటేటివ్(లు) ABCLయొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న సురక్షిత ఆస్తి(లు) / స్థిరాస్తి(లు), విక్రయం ద్వారా, లీజు ద్వారా లేదా బదిలీ చేయడం ఈ చట్టం ప్రకారం నిషేధించబడింది. దయచేసి ఇది సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) సెక్షన్ 13(2) ప్రకారం చివరి నోటీసు అని దయచేసి గమనించండి. రుణగ్రహీత(లు)కి వ్యతిరేకంగా పైన పేర్కొన్న ఏదైనా లేదా అన్ని హక్కులను పూర్తిగా వారి రిస్క్, బాధ్యత &ఖర్చుల వద్ద ఉపయోగించుకునే హక్కు ABCLకి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

సం/-
ప్రదేశం: విజయవాడ, ఆంధ్రప్రదేశ్ — అధీకృత అధికారి
తేది: 17-04-2025 — ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

**IKF FINANCE** | **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంకు ఇ మెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నం.: 0866-2474633.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు**
అనుబంధం-4-ఎ (రూల్ 6(2) మరియు 8(6)కు నియమలను చూడండి)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6)కు నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, వాటిని **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి, పట్టికలో పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు మిగతా బకాయిలను రాబట్టుట కొరకు ఇ-వేలంలో **"ఎక్కడ ఏది", "ఎలా ఉన్నది అక్కడనే" మరియు "అది అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు వాటిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు, వేలం తేది మరియు సమయం అనునవి క్రింద ఇవ్వబడినవి:

**రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారుల పేరు: (1) ఎ.పి. స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్-మ్యూచువల్లీ ఎయిడెడ్ కార్పొరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్,** రిజి.నం.ఎఎంసి/కెఎన్ఎ/డిసిఓ/2016/122, దీని చైర్మన్/ప్రెసిడెంట్ ద్వారా ప్రాతినిధ్యం : అడ్డాల సుబ్బరాజు, డో.నం. 54-16-3/3, ప్లాట్ నం.48, రోడ్డు నం.3, లయోలా గార్డెన్స్ కాలనీ, లయోల డిగ్రీ కాలేజి ఎదురు, విజయవాడ-520008. 2. సెక్రెటరీ **ఎ.పి. స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్-మ్యూచువల్లీ ఎయిడెడ్ కార్పొరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్,** డో.నం.54-16-3/3, ప్లాట్ నం.48, రోడ్డు నం.3, లయోల గార్డెన్స్ కాలనీ, లయోల డిగ్రీ కాలేజి ఎదురు, విజయవాడ-520008. 3. అడ్డాల సుబ్బరాజు, తండ్రి. రాణి సత్యనారాయణ రాజు, డో.నం.16-2-227/212, సర్దార్ పటేల్ నగర్, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ-500085. 4. నాదెండ్ల విశ్వనాథ్ నాయుడు, తండ్రి. ఎన్.లక్ష్మయ్య నాయుడు, డో.నం.9-17/ఎ, చిన్నగొర్పాడు గోర్పాడు, పెద్దగొర్పాడు, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్-517112. 5. వి.నరసింహారావు వందవాసు, తండ్రి. పూర్ణ చంద్రరావు వందవాసు, డో.నం.1-5-15/3, ప్రశాంత్ నగర్ కాలనీ, పాత ఆల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500010.
**మొత్తం బకాయి : రూ.10,69,58,436/- (పది కోట్ల అరవై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) 14.04.2025** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మకం/భౌతికం) : భౌతిక స్వాధీనత

**స్థిరాస్తుల వివరణ**

కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామ పంచాయతీ, నవపోతవరం గ్రామం, ఇంజనీరింగ్ కాలేజి రోడ్డు వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.3/5B, 4/1A, 4/1B, 4/2A(P), 4/2B(P), 4,56(P)5/3(P), 6/7, 6/12(P), 10/1, 5, 5/14/1A, 5/1B, 5/2, 15/1A, 15/1B, 15/1C, 15/2A, 15/2B, 15/2C, 16/1(P), 20/1B2, 20/1B3, 20/2A, 20/2B(P), 21/1, 21/2, 21/3, 21/4, 21/5, 21/6, 21/7, 23/1(P), 23/2, 28/1, 28/2, 28/3, 28/4, 29/1A, 29/18, 29/2, 30, 3, 6/8 మరియు 62(P), "శ్రీహరిపురం గవర్నమెంట్ ఎంప్లాయీస్ కాలనీ" లో ఎమ్ఎయు61-డిపిఓవిఐజె (ఎల్‌ఎడి)/3/2019 ఆమోదించిన లే అవుట్ ప్లాన్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్

**ITEM NO.1**: Plot No.1/A-1875.07 Sq.Yards, Plot No.1/B-1115.86 Sq.Yards, Plot No.1/C-1189.86 Sq.Yards
**ITEM NO.2:** Plot No.257-5623.57 Sq.Yards — **ITEM NO.3:** Plot No.196-421.55 Sq.yards
**ITEM NO.4:** Plot No.448-660.44 Sq.yards — **ITEM NO.5:** Plot No.214-267.55 Sq.yards
**ITEM NO.6:** Plot No.215- 277.83 Sq.yards — **ITEM NO.7**: Plot No.637-165.08 Sq.yards
**ITEM NO.8:** Plot No.765-180.94 Sq.yards — **ITEM NO.9:** Plot No.788-236.47 Sq.yards
**ITEM NO.10:** Plot No.789-362.84 Sq.yards — **ITEM NO.11:** Plot No.792-176.03 Sq.yards
**ITEM NO.12:** Plot No.795-176.03 Sq.yards — **ITEM NO.13:** Plot No.797-176.03 Sq.yards
**ITEM NO.14:** Plot No.798-176.03 Sq.yards — **ITEM NO.15:** Plot No.800-176.03 Sq.yards
**ITEM NO.16:** Plot No.813-272.44 Sq.yards — **ITEM NO.17:** Plot No.814-301.08 Sq.yards
**ITEM NO.18:** Plot No.820-165.08 Sq.yards — **ITEM NO.19:** Plot No.821-165.08 Sq.yards
**ITEM NO.20:** Plot No.822-165.08 Sq.yards — **ITEM NO.21:** Plot No.823-165.08 Sq.yards

| రిజర్వు ధర, | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|
| Item No.1: Plot No.1/A - Rs.1,31,25,490/- Plot No.1/B - Rs. 78,11,020/- Plot No.1/C - Rs. 83,29,020/- | Item No.1: Plot No.1/A - Rs.13,12,549/- Plot No.1/B - Rs. 7,81,102/- Plot No.1/C - Rs. 8,32,902/- |
| Item No.2: Plot No.257 - Rs.3,93,64,990/- | Item No.2: Plot No.257- Rs.39,36,499/- |
| Item No.3: Plot No.196 - Rs. 37,93,950/- | Item No.3: Plot No.196 - Rs. 3,79,395/- |
| Item No.4: Plot No.448 - Rs. 59,43,960/- | Item No.4: Plot No.448 - Rs. 5,94,396/- |
| Item No.5: Plot No.214 - Rs. 24,07,950/- | Item No.5: Plot No.214 - Rs. 2,40,795/- |
| Item no.6: Plot No.215 - Rs. 25,00,470/- | Item No.6: Plot No.215 - Rs. 2,50,047/- |
| Item No.7: Plot No.637- Rs. 14,85,720/- | Item No.7: Plot No.637 - Rs. 1,48,572/- |
| Item No.8: Plot No.765 - Rs. 16,28,460/- | Item No.8: Plot No.765 - Rs. 1,62,846/- |
| Item No.9: Plot No.788 - Rs. 21,28,230/- | Item No.9: Plot No.788 - Rs. 2,12,823/- |
| Item No.10: Plot No.789 - Rs. 32,65,560/- | Item No.10: Plot No.789 - Rs. 3,26,556/- |
| Item No.11: Plot No.792 - Rs. 15,84,270/- | Item No.11: Plot No.792 - Rs. 1,58,427/- |
| Item No.12: Plot No.795 - Rs. 15,84,270/- | Item No.12: Plot No.795 - Rs. 1,58,427/- |
| Item No.13: Plot No.797 - Rs. 15,84,270/- | Item No.13: Plot No.797 - Rs. 1,58,427/- |
| Item No.14: Plot No.798 - Rs. 15,84,270/- | Item No.14: Plot No.798 - Rs. 1,58,427/- |
| Item No.15: Plot No.800 - Rs. 15,84,270/- | Item No.15: Plot No.800 - Rs. 1,58,427/- |
| Item No.16: Plot No.813 - Rs. 24,51,960/- | Item No.16: Plot No.813 - Rs. 2,45,196/- |
| Item No.17: Plot No.814 - Rs. 27,09,720/- | Item No.17: Plot No.814 - Rs. 2,70,972/- |
| Item No.18: Plot No.820 - Rs. 14,85,720/- | Item No.18: Plot No.820 - Rs. 1,48,572/- |
| Item No.19: Plot No.821 - Rs. 14,85,720/- | Item No.19: Plot No.821 - Rs. 1,48,572/- |
| Item No.20: Plot No.822 - Rs. 14,85,720/- | Item No.20: Plot No.822 - Rs. 1,48,572/- |
| Item No.21: Plot No.823 - Rs. 14,85,720/- | Item No.21: Plot No.823 - Rs. 1,48,572/- |
| బిడ్ పెంపుదల : రూ.25,000/- ; | ఇఎమ్‌డి డిపాజిట్: 06.05.2025న లేదా అంతకు ముందు |

**వేలం తేది : 07.05.2025**
**వేలం సమయాలు**

- Timings: 10.30 am to 11.00 am, Item No.1: Plot No. 1/A- 1/B- 1/C, Item No.2:
- Timings: 11.00 am to 11.30 am, Item No.3, Item No.4, Item No.5, Item No.6, Item No.7
- Timings: 11.30 am to 12.00 pm, Item No.8, Item No.9, Item No.10, Item No. 11, Item No. 12,
- Timings: 12.00 pm to 12.30 pm, Item No.13, Item No.14, Item No.15, Item No.16, Item No.17
- Timings: 12.30 pm to 01.00 pm, Item No.18, Item No.19, Item No.20, Item No.21.

డిపాజిట్ చేయాల్సిన బయానా (ఇఎమ్‌డి) వివరాలు : ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్ చేయవలెను: ఖాతా నం: 11520200015059, ఐఎఫ్ఎస్‌సి : ఎఫ్‌డిఆర్ఎల్ 0001152, బ్యాంకు పేరు : ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002, నం.ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా).
సంప్రదించాల్సిన వ్యక్తి మరియు పరిశీలించు తేది: శ్రీ డి.శ్రీనివాసరావు, మొబైల్ నం.9866509585, తేది: 28.04.2025 నుండి 03.05.2025 వరకు ఏదేని పనిదినమున ఉ.11.00గం.ల నుండి సా.4.00గం.ల మధ్య.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & షరతుల కొరకు, దయచేసి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు http://auctions@ikffinapp.com ను పరిశీలించండి.

తేది:16.04.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

## హోమ్ ట్రయాంగిల్‌కు అనూహ్య స్పందన

- మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

మెప్మా ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన హోమ్ ట్రయాంగిల్ సేవల ద్వారా సభ్యులు సంతృప్తికరమైన లబ్ధి పొందుతున్నారని, అందరూ వీటిని వినియోగించుకోవాలని మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్ సూచించారు. బుధవారం తాడేపల్లిలోని మెప్మా కార్యాలయంలో హోమ్ ట్రయాంగిల్ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. మహిళలు ఆర్థికాభివృద్ధి, సుస్థిర జీవన విధానం ఎలా పొందాలనే అంశంపై వారికి తగు సూచనలు చేశారు. ఈ సెక్టార్లో ఎలక్ట్రిషియన్లు, బ్యుటీషియన్లు, ప్లంబర్లు, బార్బర్లు కార్పెంటర్లు కేటగిరిలో ఇప్పటికే 12,500 మంది నమోదయ్యారని తెలిపారు. ప్రస్తుతం దీనిలో 4,500కు పైగా సేవలను ప్రజలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సేవల ద్వారా రోజుకు రూ.1000 నుండి రూ.1500కు పైగా సంపాదన వస్తోందని సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తేజ్ భరత్ తెలిపారు. మిగిలిన వారికీ దీనిపై శిక్షణ ఇచ్చి వారికి లబ్ధి చేకూరేలా మెప్మా కార్యాచరణ రూపొందించిందని వివరించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య దొరుకుతుందని ఆయన వివరించారు.

## హిందూ ధర్మంపై ముఖ్యమంత్రికి గౌరం లేదు

- వైసిపి నేత మల్లాది విష్ణు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

హిందూ ధర్మంపై సిఎం చంద్రబాబుకు గౌరవం లేదని, టిడిపి హయాంలో పెద్దయెత్తున ఆలయాలను ధ్వంసం చేశారని వైసిపి నేత మల్లాది విష్ణు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి పాలకులు తిరుమల పవిత్రతను మంటగలుపుతున్నారని అన్నారు. జగన్ హయాంలో హిందూ ధర్మ రక్షణకు చిత్తశుద్ధితో కృషి చేశారని అన్నారు. అయినా ఆయనపై మతం పేరుతో కూటమి పార్టీలు బురద జల్లుతున్నాయన్నారు. దీనిలో భాగంగానే హోంమంత్రి అనిత ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.

## అంచనాలను మించి పెరిగిన చైనా వృద్ధిరేటు !

**బీజింగ్ :** ఈ ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికంలో చైనా ఆర్థిక వ్యవస్థ 5.4శాతం మేరా వృద్ధి చెందిందని బుధవారం వెల్లడైన డేటా పేర్కొంది. అంచనాలను అధిగమించి ఈ వృద్ధి రేటు సాధించినట్లు పేర్కొంది. అయితే అమెరికాతో వాణిజ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో పరిస్థితులు కొంత మేరా ఇబ్బందికరంగా మారుతున్నాయి. మరిన్ని ఉద్దీపన చర్యలు తీసుకునేలా చైనాపై ఒత్తిడి తెస్తున్నాయి. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే తొలి త్రైమాసికంలో చైనా స్థూల దేశీయోత్పత్తి 5.1శాతం మేరా వృద్ధి చెందుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. ఈ ఏడాది దాదాపుగా 5శాతం ఆర్థిక వృద్ధి సాధించాలని బీజింగ్ లక్ష్యంగా పెట్టుకుంది. సుదీర్ఘ కాలంగా ఆస్తుల విలువ క్షీణించడం, దేశీయ డిమాండ్ మందకొడిగా వుండడం, పైగా చైనా ఉత్పత్తులపై ట్రంప్ టారిఫ్‌లు వంటి కారణాల వల్ల ఈ లక్ష్యమే చాలా బృహత్తరమైనదని విశ్లేషకులు పేర్కొన్నారు. త్రైమాసికాల ప్రాతిపదికన చూసినట్లైతే, జనవరి-మార్చి కాలానికి జిడిపి 1.2శాతం మేరా వృద్ధి చెందింది.

ఇది, 1.4శాతం మేరా పెరుగుతుందని అంచనా వేయగా, తగ్గింది. కానీ అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 1.6శాతం పెరిగింది. వృద్ధికి తోడ్పాటునివ్వడానికి చైనాకు విధానపరమైన అవకాశాలు వున్నాయని అధికారులు పదే పదే చెబుతున్నారు. వడ్డీ రేట్లు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. బ్యాంకులు తమ వద్ద రిజర్వ్‌లో వుంచుకునే నగదు మొత్తం - రిజర్వ్ రిక్వైర్‌మెంట్ రేషియోను సరైన సమయంలో తగ్గిస్తామన్నారు.

# గిరిజన భూముల్లో భూ స్వాములు పాగా!

- వందల ఎకరాలు అన్యాక్రాంతం
- స్పందించని రెవెన్యూ యంత్రాంగం

సమస్యపై అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు (ఫైల్‌ఫొటో)

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

గిరిజన భూములపై భూస్వాముల కన్ను పడింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా రెండు వేల ఎకరాల్లో భూస్వాములు ఎంచక్కా కబ్జా చేసి పాగా వేశారు. ఉన్న ఎకరా అరెకరా పొలాన్ని భూస్వాములు ఆక్రమించుకోవడంతో గిరిజనులు సముద్రతీరంలోని చేపల వేటకు, అటవీ ఉత్పత్తులను అమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. వీరికి అండగా నిలవాల్సిన రెవెన్యూ యంత్రాంగం పెత్తందారుల కొమ్ముగాస్తోంది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో రిజర్వు ఎమ్మెల్యే ఉన్నప్పటికీ వారికి న్యాయం జరిగిన పాపాన పోలేదు.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారిసత్రం మండలం తనియాలి పంచాయతీ పరిధిలో తనియాలి ఎస్‌టిలు 200 కుటుంబాలు ఉన్నాయి. 42 మందికి 1976లో సిజిఎఫ్‌ఎస్ సొసైటీ కింద వంద ఎకరాలను ఇచ్చారు. సర్వే నంబర్ 1/1-309, 24.1/2లలో పట్టాలను వీరికి ఇవ్వాల్సి ఉంది. అదే మండలంలోని మినుములమూడి పంచాయతీలో వంద గిరిజన కుటుంబాలు ఉన్నాయి. ఒక్కొక్కరికి ఎకరం చొప్పున ప్రభుత్వం ఇచ్చింది. వీరికి పట్టాలను ఇవ్వలేదు. చందనమూడి సర్పంచి వంద ఎకరాలను కబ్జా చేశారు. ఈ అక్రమణలపైన గిరిజనులు ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ కుంభా రవిబాబును 2022లో కలిసారు. ఇప్పటికీ న్యాయం జరగలేదు.

కల్లూరు పంచాయతీ ఎస్‌టి కాలనీలో 40 కుటుంబాలు ఉన్నాయి. సర్వే నంబర్ 1 కింద 36 ఎకరాలు ఉన్నాయి. ఇవన్నీ గిరిజన భూములే. అదే గ్రామంలో 1976లో ఎస్‌టిల కోసం 500 ఎకరాలు కేటాయించారు. ఎస్‌టిలకు కేటాయిస్తే, అప్పటినుంచి అనుభవిస్తున్నది భూస్వాములే. భూస్వాములు బోర్లు, బావులు వేసుకుని శనగ, కాకర, బెండ వంటి కూరగాయలు పండించుకుని లాభాలార్జిస్తున్నారు. అదే గ్రామం పక్కన పురాతన శివాలయం పక్కన నాలుగు కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నాయి. తమ పంట పొలాల్లో ఇల్లు కట్టుకుంటారా? అంటూ 40 గుడిసెలకు అగ్గిపెట్టి కాల్చేశారు. ఇప్పటికీ దొరవారిసత్రం పోలీసు స్టేషన్‌లోనే ఈ కేసు 'నడుస్తూ' ఉంది. అదే నియోజకవర్గంలో చిట్టమూరు మండలం చిల్లకూరు పంచాయతీ పరిధిలో ఎస్‌టిలు 45 మందికి రెండు ఎకరాల చొప్పున 90 ఎకరాలను ఇవ్వాలని ఆర్‌డిఓ పదేళ్ల క్రితం ఆదేశాలు జారీ చేశారు.

ఇప్పటికీ వీరికి భూములు దక్కలేదు. తహశీల్దార్ వీరికి భూములు ఇచ్చేందుకు వివక్ష చూపిస్తున్నారు. సర్వే నంబర్ 1050లో 500 ఎకరాలు గిరిజన భూములున్నాయి. గత 40 సంవత్సరాలుగా పండ్లఫలం పొందుతున్నారు. గత 15ఏళ్లుగా ఫారెస్టు అధికారులు ఇది అటవీ భూములని వారిపై దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరింపులకు గురిచేస్తుండటం గమనార్హం.

## నిధుల నివేదికలను కమిటీకి సమర్పించండి

- శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:**

మాట్లాడుతున్న శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ జోగేశ్వరరావు

చిత్తూరు జిల్లాలో శాసనసభ అంచనాల కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ జోగేశ్వరరావు పేర్కొన్నారు. శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు భూమా అఖిల ప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారధి వాల్మీకి, పాశం సునీల్ కుమార్, ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్సీలు వరాహ వెంకట సూర్యనారాయణ రాజు, వరుదు కల్యాణితోపాటు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ హాజరయ్యారు. కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ.. శాఖల వారీగా నివేదికలను పూర్తి సమాచారంతో కమిటీకి సమర్పించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నిధుల కింద కేటాయించే వాటిలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉద్యానశాఖ ద్వారా మామిడి, టమాట, పూల సాగు ఉందని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నామని, వైద్య ఆరోగ్యశాఖ శాఖకు సంబంధించి ఏరియా ఆస్పత్రులు, సిహెచ్‌సిలు, పిహెచ్‌సిలలో ప్రస్తుతం కేటాయిస్తున్న నిధులను పెంచాలని కమిటీ దృష్టికి కలెక్టర్ తీసుకువచ్చారు. కమిటీ సభ్యులు పార్థసారథి వాల్మీకి మాట్లాడుతూ... పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్‌అండ్‌బి శాఖలకు సంబంధించి గతంలో కేటాయించిన పనులను నియోజకవర్గాల వారీగా జాబితాను కమిటీకి సమర్పించాలన్నారు. గతంలో మంజూరు చేసిన పనులను ఇంకా పూర్తి చేయకపోవడానికి కారణాలను మద్దిపాటి వెంకటరాజు అడిగి తెలుసుకున్నారు. భూమా అఖిలప్రియ మాట్లాడుతూ.. గతంలో చేసిన పనులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించాలని, శాఖల వారీగా కాకుండా పథకాల వారీగా మంజూరైన నిధులు, ఖర్చు చేసిన నిధులకు సంబంధించి నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ గుర్తింపు

**ప్రజాశక్తి- గుడిపల్లి:**

ద్రావిడ విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రమాణాలకు ఐఎస్ఓ సర్వేలెన్స్ సర్టిఫికేషన్లను సాధించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని, మూడు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐఎస్ఓ సర్వైలెన్స్ ధృవీకరణలను పొందిందని ఉపకులపతి, ప్రొఫెసర్ దొరస్వామి ప్రకటించారు. సంస్థాగత ఉత్కృష్టతను నిలబెట్టడంలో విశ్వవిద్యాలయ సభ్యుల నిబద్ధతకు అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయం నిర్వహణను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో విభాగాల కృషిని వారు ప్రశంసించారు. ప్రొఫెసర్ దొరస్వామి మాట్లాడుతూ.. ఈ సర్టిఫికేషన్లు విద్యా నాణ్యత, పర్యావరణ బాధ్యత, శక్తి సామర్థ్యం పట్ల విశ్వవిద్యాలయం అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఈ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ సంస్థల ద్వారా కఠినమైన సర్వేలెన్స్ ఆడిట్ తర్వాత ఈ సర్టిఫికేషన్లు మంజూరు చేయబడ్డాయని, ఇందులో విశ్వవిద్యాలయం వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు, కార్యనిర్వహణ పద్ధతులు మూల్యాంకనం చేయబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిట్ భౌతికంగా నిర్వహించాలి

- ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాల ఆడిట్ భౌతికంగా నిర్వహించాలని, నూతనంగా చేపడుతున్న కార్యక్రమాలు, ఆడిట్‌పై ఆర్‌పిలకు శిక్షణ ఇవ్వాలని ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మెప్మా ఎమ్‌డి తేజ్ భరత్‌ను, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎస్ రమాదేవి తదితరులు తాడేపల్లిలోని మెప్మా కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఆర్‌పిలతో సరుకులు విక్రయించే పని నిలుపుదల చేయాలని కోరారు. యాప్‌లో వినియోగంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎఫ్ఆర్ఎస్, జిపిఎస్, ఫొటోలు అప్‌లోడ్ విధానానికి అధిక సమయం పడుతుందని తెలిపారు. సిగ్నల్స్ సక్రమంగా ఉండటం లేదన్నారు. నెట్, సర్వర్ సమస్యలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ పనికి మొబైల్స్ సపోర్ట్ చేయకపోవడం వల్ల ట్యాబ్‌లు ఇవ్వాలని కోరారు. గుంటూరు జిల్లాలో ఆర్‌పిలకు టార్గెట్‌లు ఇచ్చి సరుకులు విక్రయించే పద్ధతులు నిలిపివేయాలని కోరారు. వేతనాలు పెంచాలన్నారు. ఆగిన లాగిన్స్ పునరుద్ధరించా లని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పంద హామీలను నెరవేర్చాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు సిహెచ్ సత్యవరలక్ష్మి, ఝాన్సీ, రాష్ట్ర కమిటీ సభ్యులు విఎల్ భారతి, బి రమణ, వి సత్యవతి, బషీరున్నీసా తదితరులు ఉన్నారు.

## సాంకేతిక విద్యకు సమస్యలే అడ్డంకి

- మంజూరు కాని లెక్చరర్ పోస్టులు.. డెప్యుటేషన్‌పై కొనసాగింపు
- ఇదీ జిఎంఆర్ పాలిటెక్నికల్ కళాశాల పరిస్థితి

**ప్రజాశక్తి-సీతంపేట**

పదో తరగతి పూర్తయ్యాక పాలిటెక్నికల్‌లో చేరే వారి ప్రతి ఏటా పెరుగుతూ వస్తోంది. పాలిటెక్నిక్‌లో చేరేందుకు విద్యార్థులు శిక్షణ సైతం పొందుతున్నారు. ఇదివరకే దరఖాస్తులూ చేసుకున్నారు. ఈ నెల 30న పాలీసెట్ ప్రవేశ పరీక్ష రాయడానికి విద్యార్థులు సిద్ధమవుతున్నారు. జులై మొదటి వారంలో పాలిటెక్నికల్ కౌన్సిలింగ్, రెండో వారంలోనే తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో పాలిటెక్నికల్ కళాశాలను అన్ని సదుపాయాలతో తీర్చిదిద్ది ఉండాల్సి ఉంది. కానీ, సీతంపేటలోని జిఎంఆర్ గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నికల్ కళాశాల అందుకు భిన్నంగా ఉంది. 2014 పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటు చేశారు. సీతంపేట ఐటిడిఎ సమీపంలో పాత భవనాల్లో పాలిటెక్నికల్ కళాశాలను 2018 వరకు నడిపించారు. ఆ తర్వాత మండల కేంద్రంలో నౌగూడ సమీపంలో రెండంతస్తుల భవనం నిర్మించారు. ఇప్పటికీ రెండో అంతస్తు భవనం ఫ్లోరింగ్, విద్యుత్తు పనులు పూర్తికాలేదు. దీంతో ఏడేళ్లుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

జిఎంఆర్ పాలిటెక్నికల్ కళాశాలలో డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్ రెండు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్క కోర్సుకు 54 సీట్లు చొప్పున రెండు కోర్సులకు 108 సీట్లు కేటాయించారు. ప్రస్తుతం 47 మంది విద్యార్థులు ఇక్కడ పాలిటెక్నికల్ విద్యనభ్యసిస్తున్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులకు రెసిడెన్షియల్ సదుపాయం కూడా కల్పించారు. గిరిజన విద్యార్థులకు 75 శాతం, ఇతర విద్యార్థులకు 25 శాతం అవకాశం కల్పించారు.

**వేధిస్తున్న బోధకుల కొరత**

మెకానికల్ ఇంజనీరింగ్‌కి నలుగురు లెక్చరర్లు ఉండాలి. ముగ్గురు డెప్యుటేషన్‌పై కొనసాగుతున్నారు. సివిల్ ఇంజనీరింగ్‌కి నలుగురు బోధకులు ఉండాలి. ఇద్దరితోనే, అది కూడా డెప్యుటేషన్‌పైనే నెట్టుకొస్తున్నారు. పాలిటెక్నికల్ మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ సబ్జెక్టులు ఉంటాయి. ఈ సబ్జెక్టులను సిఆర్‌టిలు శ్రీకాకుళం జిల్లా టెక్కలి పాలిటెక్నికల్ కళాశాలలో మూడు రోజులు, సీతంపేట పాలిటెక్నికల్ కళాశాలలో మూడు రోజులు బోధిస్తారు.

ప్రస్తుతం ప్రిన్సిపల్ బివిఎస్ఎన్ మూర్తి డెప్యుటేషన్‌పైనే ఒఎస్‌డిగా కొనసాగుతున్నారు. కళాశాల మంజూరు చేసి 11 ఏళ్ల గడుస్తున్నా పోస్టులు మంజూరు కాకపోవడం గమనార్హం. ఇక బోధనేతర సిబ్బంది గురించి చెప్పనవసరం లేదు. కార్యాలయ సిబ్బంది అంతా అవుట్ సోర్సింగ్, డెప్యుటేషన్‌పై కొనసాగుతున్నారు.

## వీడని విష జ్వరాలు

- మన్యంలో రోజురోజుకూ పెరుగుతున్న బాధితులు

**ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం**

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మన్యంలో విష జ్వరాలు వీడటం లేదు. విద్యార్థుల నుంచి పెద్దల వరకు జ్వరాల బారిన పడుతున్నారు. వేసవి ఉష్ణోగ్రతలు అత్యధిక స్థాయిలో ఉండడంతో చిన్నారులు, వృద్ధులపై ప్రభావం చూపుతున్నాయి. వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, కాళ్ల పీకడం, తలనొప్పి వంటి లక్షణాలతో గిరిజనులు బాధపడుతూ ఆస్పత్రుల్లో చేరుతున్నారు. భద్రగిరిలో రోజువారి ఒపి 200 వరకు నమోదు అవుతుంది. ఏజెన్సీకి కేంద్ర బిందువుగా ఉన్న భద్రగిరి ప్రభుత్వ ఆస్పత్రి 50 పడకలుగా రూపాంతరం చెందినా, రోగులకు 35 మంచాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇవి ఎటూ చాలని పరిస్థితి. రోగులు పెరుగుతున్న కొద్దీ ఒక్కొక్క మంచంపై ఇద్దరు, ముగ్గురికి వైద్యం అందిస్తున్నారు. సీరియస్ కేసులు వస్తే పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం వంటి దూరప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారు. ఆస్పత్రిలో 12 మంది వైద్యులు ఉండాలి. కానీ, ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఆస్పత్రి సమీపంలోని రూ.9.90 కోట్లతో నూతనంగా వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. భవన నిర్మాణం పూర్తయితే మెరుగైన, అన్ని రకాల సేవలు అందించడానికి వీలుంటుంది. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి సేవలు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

- రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : మంత్రి అనగాని

**ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)**

రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, భవిష్యత్తులో భూ వివాదాలు లేకుండా చర్యలు చేపడుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. విశాఖ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీసర్వేపై గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. గ్రామ సభలలో వచ్చిన వినతులు, రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్‌లో వచ్చే దరఖాస్తులలో ఆర్ఓఆర్, రీ సర్వే, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, 22ఎ నుండి తొలగింపులు, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని పరిశీలించి రీ ఓపెన్ కాకుండా పరిష్కరిస్తున్నామని మంత్రికి జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ వివరించారు. విశాఖలో 22ఎ లో ఇళ్లపై వినతులు ఎక్కువగా వస్తున్నాయని, ప్రత్యేకంగా వాటిపై దృష్టి పెట్టినట్లు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీశంకర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు శ్రీలేఖ, సంగీత్‌మాదూర్, మండల రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీడి కార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వాలు

- బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ జి.ఓబులు

**ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్**

తాడిపత్రి ప్రాంతంలో వేలాదిమంది బీడి కార్మికులు ఏళ్ల తరబడి జీవనం సాగిస్తున్నా వారి సంక్షేమంపై ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ జి.ఓబులు విమర్శించారు. బీడి కార్మికులకు ఇళ్ల స్థలాలు, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ... తాడిపత్రి ప్రాంతంలో ఇప్పటికే బీడి కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. రోజంతా కష్టపడి బీడిలు చుట్టినా కుటుంబం గడిచేందుకు సరిపడా కూలి రావడం లేదన్నారు. వీరికి ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ఇప్పటికీ కాగితాలకే పరిమితం అయ్యిందన్నారు. పక్క రాష్ట్రాల్లో బీడి కార్మికులకు పింఛన్, ఇఎస్ఐ, పిఎఫ్ లాంటి సదుపాయాలు ఉన్నాయన్నారు. మన రాష్ట్రంలో ఇలాంటివి అమలు చేయకపోవడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బీడి కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, ఇతర సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వ స్థలాలలో బీడి కార్మికుల ఇళ్ల స్థలాలు వేసుకుంటామని తెలియజేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జగన్‌మోహన్ రెడ్డి, నాయకులు రామాంజనేయులు, నరసింహారెడ్డి, కెవిపిఎస్ నాయకులు రామ్మోహన్, ఏపీ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బిబి రహీం, బసిరున్, రమీజా, ఆరిఫా, రసూల్ బీ, షఫియా ఏపీ బీడీ కార్మిక సంఘం తాడిపత్రి డివిజన్ కన్వీనర్ ఉమా గౌడ్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను చూపుతున్న పోలీసులు

## అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్టు

- 36 తులాల బంగారు నగలు స్వాధీనం

**ప్రజాశక్తి -అనంతపురం క్రైం**

అంతర్ జిల్లాల చైన్ స్నాచర్లను అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి పి.జగదీష్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు..అనంతపురం రాజీవ్ కాలనీకి చెందిన కె.పంపాచారి అలియాస్ నరేష్, రాయల్ నగర్‌కి చెందిన షేక్ షాకీర్, సుఖదేవనగర్‌కు చెందిన కంబం నాగార్జున అలియాస్ చిన్న, ప్రియాంక నగర్‌కు చెందిన షేక్ ఫజిల్ అహ్మద్ అలియాస్ షేక్ పజిజ్ అహ్మద్ కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో కె.పంపాచారి, షేక్ షాకీర్ ఇద్దరూ కార్పెంటర్లుగా పని చేస్తుండగా... కంబం నాగార్జున, షేక్ ఫజిల్ అహ్మద్ ఆటో డ్రైవర్లుగా పని చేస్తున్నారు. వీరంతా పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి అప్పులపాలయ్యారు. ఈ అప్పులు తీర్చేందుకు సులువుగా డబ్బు సంపాదించడం కోసం మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు దొంగలించడం మొదలు పెట్టారు. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. పక్కా సమాచారంతో అనంతపురం సమీపంలోని రాచానపల్లి, రాయల్ నగర్, సుఖదేవనగర్‌లలో నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.32.40 లక్షల విలువ చేసే 36 తులాల బంగారు నగలు, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం, సత్యసాయి, కర్నూలులో వీరిపై కేసులు నమోదైనట్లు ఎస్‌పి తెలిపారు.

### జగన్ హెలికాప్టర్ ఘటనపై

# విచారణకు పైలెట్ గైర్హాజరు

- న్యాయవాదితో కలిసి కో పైలెట్ హాజరు
- మూడున్నర గంటలపాటు కొనసాగిన విచారణ
- వైఎస్.జగన్ పర్యటన వివాదంపై కొనసాగుతున్న విచారణ

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదీన సత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సమయంలో భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించిందని వైసిపి ఆరోపణ చేసింది. ప్రధానంగా హెలికాప్టర్ వద్ద సరైన భద్రతా ఏర్పాట్లు లేవని ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ రోజు హెలికాప్టర్ విషయంలో ఏ లోపాలు జరిగాయన్నది గుర్తించేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. హెలికాప్టర్ నడిపిన పైలెట్ అనిల్‌కుమార్, కో పైలెట్ శ్రేయన్ జైన్‌కు ఇదివరకే నోటీసులిచ్చారు. బుధవారం నాడు విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. ఈ నోటీసులు అందుకున్న పైలెట్ అనిల్‌కుమార్, కో పైలెట్ శ్రేయన్ జైన్ ఇద్దరిలో కో పైలెట్ ఒక్కరే హాజరయ్యారు. పైలెట్ అనిల్‌కుమార్ మాండేటరీ లీవులో ఉన్నందున హాజరుకాలేదని సమాచారం. కో-పైలెట్ శ్రేయన్ జయన్ ఆయన తన న్యాయవాది రత్నదీప్ ముఖర్జీతో కలసి చెన్నేకొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో జరిగిన విచారణకు బుధవారం ఉదయం 11 గంటలకు హాజరయ్యారు. ఆయన్ను రామగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, డిఎస్‌పి హేమంత్ కుమార్ సమక్షంలో విచారణ చేపట్టారు. సుమారు మూడున్నర గంటలపాటు విచారణ కొనసాగింది. ఈ విచారణలో వందకుపైగా ప్రశ్నలను కో పైలెట్‌ను అడిగినట్టు సమాచారం. హెలికాప్టర్‌ను ఎవరు బుక్ చేశారు.. మొదలుకుని ఎవరి అనుమతితో తిరుగు ప్రయాణమయ్యారన్న ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా తిరుగు ప్రయాణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించినట్టు సమాచారం. హెలికాప్టర్‌లో ప్రయాణికులు కూర్చొనే వైపు ఉన్న అద్దం పగలడంతో ఆయన్ను తీసుకెళ్లలేదని కో పైలెట్ చెప్పినట్టు తెలుస్తోంది. మరి హెలికాప్టర్ మరమ్మత్తుల్లేకుండా ఏ రకంగా వెళ్లిందని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అక్కడుంటే హెలికాప్టర్‌కు మరింత ప్రమాదం జరుగుతుందని భావించి పైలెట్ నిర్ణయం మేరకు తీసుకెళ్లినట్టు కో పైలెట్ సమాధానం చెప్పినట్టు సమాచారం. ఈ ప్రశ్నలకు కొంత వరకు పోలీసులు సంతృప్తి చెందినట్టు తెలుస్తోంది. పైలెట్‌కు మరోమారు నోటీసులు అందించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అదే విధంగా హెలికాప్టర్ కంపెనీకే కాకుండా పర్యటన సందర్భంగా బుక్ చేసిన ట్రావెల్ ఏజెన్సీకి కూడా నోటీసులిచ్చేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

## దళితుల భూఆక్రమణపై విచారణ తప్పా?

- గిరిజన మంత్రి సంధ్యారాణి

**ప్రజాశక్తి-సాలూరు**

పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం మోసూరు సర్పంచ్ దళితుల భూములను ఆక్రమించారని ఫిర్యాదు వస్తే విచారణ చేపట్టడం తప్పెలా అవుతుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మోసూరు సర్పంచ్ దళితుడైనంత మాత్రాన దళితులకు అన్యాయం చేస్తుంటే ప్రశ్నించడం తప్పు కాదన్నారు. సర్పంచ్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపితే తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. కరాసువలస కస్తూరిబా పాఠశాలను తాను ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు ఓ విద్యార్థిని కడుపు కాలిపోతోందని చెప్పినట్లు తెలిపారు. విద్యార్థినుల ఆకలి తీర్చే విధంగా భోజనం పెట్టకపోతే విచారణ జరిపించాలని ఆదేశించానని చెప్పారు. వారిలో 50మందికి పైగా గిరిజన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విచారణ జరిపించాలని ఆదేశిస్తే తప్పు ఎలా అవుతుందని అన్నారు. ఇలాంటి తప్పులు రాజారెడ్డి రాజ్యాంగంలో సాధ్యమవుతుందేమో కానీ అంబేద్కర్ రాజ్యాంగంలో సాధ్యం కాదన్నారు. మున్ముందు కూడా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేస్తానని, తప్పు జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాను మంత్రిగా ఏ అధికారినీ నాలుగైదు గంటలు నిరీక్షించేలా చేయలేదని మాజీ మంత్రి రాజన్నదొరనుద్దేశించి వ్యంగ్యంగా అన్నారు. తిరుపతి దర్శనం టికెట్లు అమ్ముకునే అలవాటు తనకు లేదని మాజీ మంత్రి పుష్పశ్రీవాణిని ఉద్దేశించి మాట్లాడారు. వైసిపి అబద్ధపు ప్రచారాలతో ప్రజల్ని గందరగోళంలో పెట్టాలని చూస్తోందని, మత రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తిరుమలలో గోవుల హత్య జరిగిందని అసత్య ప్రచారం చేయడం దారుణమని మంత్రి సంధ్యారాణి చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నిమ్మాది తిరుపతిరావు, గుల్ల వేణుగోపాల్ నాయుడు, ఆముదాల పరమేష్, ఎఎంసి ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## టీ స్టాల్ కార్మికుడికి రూ.115 కోట్ల ఐటీ నోటీసు

**న్యూఢిల్లీ :** గుజరాత్‌లోని ఓ టీ దుకాణంలో పనిచేస్తున్న కార్మికుడికి ఆదాయపన్నుశాఖ షాక్ ఇచ్చింది. రూ.115 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీ చేసింది. ఆసీఫ్ మహమ్మద్ అనే వ్యక్తి గిర్ సోమనాథ్‌లోని ఒక హోటల్‌లో 25 ఏళ్లుగా పనిచేస్తున్నాడు. నెలకు రూ.10 వేల జీతంతో జీవిస్తున్నాడు. బ్యాంక్ ఖాతాలో రూ.475 నగదు ఉన్న తనకు రూ.115 కోట్లు చెల్లించాలని నోటీసులు రావడం చూసి ఆందోళనకు గురయ్యాడు. ఇప్పటి వరకు మూడు సార్లు ఆదాయపన్ను శాఖ నుంచి ఈ తరహాలో నోటీసులు వచ్చినట్లు తెలిపారు.

## వచ్చే వారంలో భారత్‌కు జేడీ వాన్స్

**న్యూఢిల్లీ :** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. తన కుటుంబంతో సహా వాన్స్ వచ్చే వారంలో భారత్‌కు రానున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకూ భారత్‌లో వాన్స్ కుటుంబం పర్యటించనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో వాన్స్ భేటీ కానున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ, వైట్‌హౌస్ బుధవారం వెల్లడించాయి. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే. దీంతో ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌ను కూడా వాన్స్ కుటుంబం సందర్శించే అవకాశం ఉంది.

## రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నికకు షెడ్యూల్

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది. ఎన్నికైన రాజ్యసభ సభ్యుని పదవీకాలం 2028 జూన్ 21 వరకు ఉంటుంది. వైసిపి రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్రంలో ఒక స్థానం ఖాళీ అయిన సంగతి తెలిసిందే.

# మే 20న గ్రామీణ హర్తాళ్

- అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘాల వేదిక పిలుపు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

ఈ ఏడాది మే 20న గ్రామీణ హర్తాళ్ నిర్వహిస్తున్నట్లు అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘాల వేదిక పిలుపు ఇచ్చింది. ఆ రోజున గ్రామీణ ప్రాంతాల్లోని పని ప్రదేశాల్లో అన్ని రకాల కార్యకలాపాలను బంద్ చేయాలని పేర్కొంది. బుధవారం నాడిక్కడ అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘాల వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, బికెఎంయు నేతలు జిఎస్ గోరియా, విఎస్ నిర్మల్, ఎఐఆర్ఎల్ఎ నేత ప్రసేన్‌జిత్ కుమార్ పాల్గొన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల వేదిక పిలుపు ఇచ్చిన అఖిల భారత సమ్మెకు మద్దతు ఇవ్వాలని, గ్రామీణ కార్మికులు, పేదల డిమాండ్లపై గ్రామీణ బంద్ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

బుధవారం జరిగిన అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘాల వేదిక సమావేశం దృశ్యం

2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో తిరోగమన సంస్కరణలు, విధానాలను అమలు చేస్తుందని సమావేశంలో వక్తలు విమర్శించారు. కోవిడ్ సమయంలో మూడు నల్ల వ్యవసాయ చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నించిందని, వీటిని అఖిల వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల సమాఖ్య పెద్ద ఎత్తున తిరస్కరించడంతో మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఇది మొత్తం శ్రామిక ప్రజలపై బానిసత్వం లాంటి షరతులను విధిస్తుందని, ఈ కోడ్‌లతో పరిశ్రమల్లో, కార్పొరేట్ కార్యాలయాల్లోని కార్మికులకు దాదాపు అన్ని హక్కులు హరించబడతాయని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే, ఆహార సంక్షోభాన్ని తగ్గించడానికి, గ్రామీణ జీవనోపాధిని స్థిరీకరించడానికి, వేతనాలను పెంచడానికి ఎటువంటి ఖచ్చితమైన చర్యలను లేవని పేర్కొన్నారు. దేశ ఆహార భద్రతకు వెన్నెముకగా ఉన్న వ్యవసాయ కార్మికులు ప్రభుత్వ విధాన ప్రాధాన్యతల్లో కనిపించకుండా ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ కేటాయింపులు అంతాంతమాత్రంగానే ఉన్నాయని అన్నారు. గ్రామీణ నిరుద్యోగం ఉందని, కూలి బకాయిలను చెల్లింపులను విస్మరిస్తున్నారని అన్నారు. ఈ విధానాలన్నీ గౌరవప్రదమైన పని హక్కును నిర్వీర్యం చేస్తాయని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పేదరికాన్ని మరింత తీవ్రతరం చేస్తాయని అన్నారు. ఈ విధానాలు కేవలం కేంద్ర ప్రభుత్వం దగ్గరే ఆగిపోకుండా బిజెపి, బిజెపి భాగస్వామ్య రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా విస్తరించాయన్నారు.

ఒకవైపు ప్రభుత్వం ఈ తిరోగమన విధానాలను అమలు, మరోవైపు ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అన్ని ప్రగతిశీల సంఘాల ఐక్యతను అణిచివేసేందుకు ఆర్ఎస్ఎస్ ప్రోత్సహిస్తున్న హిందుత్వవాదం మరో వైపు ఉందన్నారు. ఈ పరిస్థితిలో శ్రామిక వర్గాల ప్రజలు, రైతులు, గ్రామీణ పేదలందరూ ఏకం కావాల్సిన అవసరం గతంలో కంటే ఇప్పుడు చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ నేపథ్యంలో మే 20న జరిగే గ్రామీణ హర్తాళ్‌లో పాల్గొని, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ శ్రామిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పాలని పిలుపునిచ్చారు.

ఎంఎ బేబీతో చైనా రాయబారి జు ఫీహాంగ్

## భారత్ చైనా సంబంధాలు బలపడాలి

- సిపిఎం కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన చైనా రాయబారి
- ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబికి అభినందనలు

**ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో**

న్యూఢిల్లీలోని సిపిఎం ప్రధాన కార్యాలయాన్ని చైనా రాయబారి జు ఫీహాంగ్, దౌత్యవేత్తలు జౌ గువోహుయ్, గువో డోంగ్‌డాంగ్ బుధవారం సందర్శించారు. సిపిఎం నూతన ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియా, చైనా మధ్య సంబంధాలు బలపడాలని సిపిఎం నేతలు, చైనా నేతలు అభిప్రాయపడ్డారు. రెండు దేశాల మధ్య సత్సంబంధాలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పురాతన నాగరిత ఉన్న రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత పెరగాలన్నారు. ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జి జింగ్ పింగ్ మధ్య చర్చలు ఆహ్వానించదగినదని అన్నారు. రెండు దేశాల మధ్య, రెండు దేశాల ప్రభుత్వాల మధ్య, రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాల బలోపేతం అవసరమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.అరుణ్ కుమార్ ఉన్నారు.

## హిందూయేతరులను దేవాలయాల నిర్వహణకు అనుమతిస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందని ఆయన కోర్టుకు తెలిపారు. వక్ఫ్-అలల్-ఔలాద్‌ను సృష్టించినప్పుడు మహిళల వారసత్వ హక్కులను నిరాకరించరాదని అన్నారు. దీనిపై ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకోగలదు? అంటూ కపిల్ సిబాల్ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.

దీంతో.. హిందువులకు సంబంధించిన వారసత్వ విషయాల్లో కూడా ప్రభుత్వం చట్టం చేసిందని, ముస్లిం సమాజం కోసం కూడా పార్లమెంట్ చట్టం చేసిందని, ఇందులో తప్పేముందని సిజెఐ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. ఆర్టికల్ 26 అనేది సెక్యులర్ అని, ఇది అన్ని మతాలకు వర్తిస్తుందని సిజెఐ వ్యాఖ్యానించారు. దీనికి బదులిస్తూ.. ఇస్లాంలో వారసత్వం వ్యక్తి మృతి తరువాత జరుగుతుందని, కానీ ప్రభుత్వం వ్యక్తి మృతికి ముందే వారసత్వం వస్తుందని చెబుతుందని కపిల్ సిబాల్ వాదించారు. ప్రభుత్వ ఆస్తిగా గుర్తించిన లేదా ప్రకటించిన ఆస్తిని కొత్త చట్టం అమలులోకి వచ్చిన తరువాత వక్ఫ్‌గా పరిగణించరాదని కొత్త చట్టంలో ఉందని కపిల్ సిబాల్ తెలిపారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను నియమించారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కొత్త చట్టం అమలులోకి వస్తే ముస్లింలకు చెందిన రక్షిత స్మారకం స్థలాన్ని కూడా ఇకపై వక్ఫ్ స్థలంగా పేర్కొనలేమని తెలిపారు. ఎవరైనా వక్ఫ్‌ను స్థాపించాలనుకుంటే, అతను ఐదేళ్లు ఇస్లాంను పాటిస్తున్నాడని నిరూపించుకోవాల్సి ఉందని, ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని, సవరణ తరువాత హిందువులు కూడా భాగం కావొచ్చని.. ఇది ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు. ఈ సందర్భంగా జామా మసీదు అంశాన్ని సైతం ధర్మాసనం ముందు కపిల్ సిబల్ లేవనెత్తారు. అయితే, జామా మసీదుతో పాటు అన్ని పురాతన స్మారక చిహ్నాలును కాపాడబడతాయని సిజెఐ పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ జెపిసి అన్ని వర్గాలతో సంపూర్ణంగా చర్చలు జరిపామని అన్నారు. వక్ఫ్ అనేది కేవలం చారిటీకి సంబంధించినది మాత్రమేనని పేర్కొన్నారు. హిందూ ధార్మిక సంస్థలను కూడా ప్రభుత్వాలే నిర్వహిస్తున్నాయని అన్నారు. హిందూయేతర అధికారులు హిందూ ధార్మిక సంస్థలను నిర్వహిస్తున్నారని తెలిపారు. వక్ఫ్ బై యూజర్ ద్వారానే అనేక మసీదులను ఏర్పాటు చేశారని, రిజిస్టర్ చేసుకోవడంలో మసీదులకున్న అభ్యంతరం ఏంటీ అని ప్రశ్నించారు. దీనికి ధర్మాసనం జోక్యం చేసుకొని హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారని, వందల ఏళ్ల నాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటు చేసుకోవడం బాధాకరమని పేర్కొంది. అయితే, ఈ వక్ఫ్ బిల్లు చట్టబద్ధతపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. గురువారం మధ్యంతర తీర్పు ఇస్తామని చెప్పింది. పిటిషనర్ల తరపున కపిల్ సిబాల్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వి, రాజీవ్ ధావన్, హుజేఫా అహ్మదీ, సియు సింగ్, సంజయ్ హెగ్డే, రాజీవ్ సక్దేర్, నిజాం పాషా, షాదన్ ఫరాసత్, పి.విల్సన్ తదితరులు వాదనలు వినిపించారు. కాగా, మరోవైపు ఈ పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని బిజెపి పాలిత రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. కొత్త చట్టాన్ని సమర్థిస్తూ అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఈ పిటిషన్లు దాఖలు చేశాయి. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం సైతం కేవియెట్ దాఖలు చేసింది.

# ఉర్దూ పరాయి భాష కాదు

- అది ఇక్కడ పుట్టిందే
- దానిని ఏ మతంతోనూ ముడిపెట్టలేము
- సుప్రీంకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ :** మహారాష్ట్రలోని పాటూర్ మున్సిపల్ కౌన్సిల్ సైన్‌బోర్డులపై మరాఠీ భాషను మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. వాటిపై ఉర్దూ భాషలో కూడా రాయడాన్ని సమర్థించింది. రాజ్యాంగంలో మరాఠీ, ఉర్దూలకు ఒకే రకమైన ప్రతిపత్తి ఉన్నదని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ సుధాన్షు ధులియా, కె.వినోద్‌చంద్రన్‌తో కూడిన సుప్రీం బెంచ్‌తీర్పు చెప్పింది. హిందీని హిందువులకు, ఉర్దూను ముస్లింలకు చెందిన భాషగా వలస పాలకులు ముడిపెట్టారని విమర్శించింది. 'ఉర్దూ ఉద్ధాన పతనాల గురించి చర్చించడానికి ఇది సందర్భం కాదు. కానీ హిందీ, ఉర్దూ భాషల కలయిక అడ్డంకిని ఎదదుర్కొంది. హిందీ మరింతగా సంస్కృతీకరించబడింది. ఉర్దూ పర్షియన్‌గా మారింది' అంటూ పాటూర్ పట్టణ మాజీ కౌన్సిలర్ వర్షతై సంజయ్ భగాడే దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. పాటూర్ మున్సిపల్ కౌన్సిల్ సైన్‌బోర్డులను ఉర్దూలో రాయడాన్ని సవాలు చేస్తూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. 'హిందీ, ఉర్దూ భాషలను వలస పాలకులు మత ప్రాతిపదికన విభజించారు. ఇప్పుడు హిందీ హిందువుల భాషగా, ఉర్దూ ముస్లింల భాషగా మారింది. ఇది వాస్తవికత నుండి, భిన్నత్వంలో ఏకత్వం నుండి, సార్వత్రిక సోదరభావం అనే భావన నుండి వెనక్కి మళ్లడమే అవుతుంది' అని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఉర్దూకు భారతదేశంలోనే మూలాలు ఉన్నాయని, దానిని ఏదో ఒక నిర్దిష్ట మతంతో ముడిపెట్టలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 'ఉర్దూ విషయంలో అనుసరిస్తున్న పక్షపాత వైఖరి అది మనకు పరాయిది అనే భావన నుండి వచ్చింది. మరాఠీ, హిందీ మాదిరిగానే ఉర్దూ కూడా ఆంగ్లో-ఆర్యుల భాష. కాబట్టి అది పరాయిది అనే అభిప్రాయం తప్పు. అది ఈ భూమిలో పుట్టిన భాషే' అని తెలిపింది. 'ఆలోచనలు పంచుకోవడానికి, తమలో తాము సంభాషించుకోవడానికి వివిధ సాంస్కృతిక నేపథ్యాలు ఉన్న వ్యక్తుల అవసరార్థం మన దేశంలో ఉర్దూ అభివృద్ధి చెందింది. ఆ భాషలో అనేక మంది లబ్దప్రతిష్టులైన కవులు ఉన్నారు' అని గుర్తు చేసింది. 2022వ సంవత్సరపు చట్టం ప్రకారం ఉర్దూ వాడకంపై నిషేధమేమీ లేదని, రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ ప్రకారం మరాఠీ, హిందీ భాషలకు సమాన స్థానం ఉన్నదని తెలిపింది.

## గవర్నర్‌తో ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ భేటీ

- వార్షిక నివేదిక అందజేత

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డివిజి శంకరరావు బుధవారం రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. 2023-24 వార్షిక నివేదికను గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ.. కమిషన్ షెడ్యూల్డ్ తెగల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతుందని, వారి సంక్షేమం కోసం అవసరమైన ప్రాంతాల్లో పర్యటనలు జరిపి ఆయా ప్రాంతాల్లోని అధికారులకు అవసరమైన మేరకు సూచనలు ఇవ్వడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉత్తర్వుల నెంబరు 3ను రద్దు చేయడం ద్వారా ప్రభావితమయ్యే షెడ్యూల్డ్ తెగల సామాజిక ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఒక సర్వే నిర్వహించాలని కోరామన్నారు. పెరుగుతున్న విద్యా సదుపాయాల వల్ల షెడ్యూల్డ్ తెగల్లో విద్యాధికులు అధికమవడమే కాకుండా నిరుద్యోగిత కూడా పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో బ్యాక్‌లాగ్ పోస్టులన్నీ సత్వరమే గుర్తించి భర్తీ చేయాలని సూచించామన్నారు. వీటికి అనుబంధంగా వృత్తి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కూడా యువత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సాంకేతిక విద్యార్హతను పొందిన షెడ్యూల్డ్ తెగల యువత కేవలం ఉద్యోగాలపై ఆధార పడకుండా ఎంటర్ ప్రన్యూర్స్‌గా ముందుకు రావాలన్నారు. ఔత్సాహిక యువతకు పారిశ్రామిక రాయితీలు కల్పించి ప్రోత్సహించాలని సూచించినట్లు శంకరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో టూరిజం షెడ్యూల్డ్ ఏరియాల్లో ఎక్కువగా ఉందని, టూరిజం అంతిమ ఫలాలు షెడ్యూల్డ్ ఏరియాలోని ప్రజలకు చెందాలన్నారు. టూరిజం ద్వారా వచ్చే ఆదాయం స్థానిక సంస్థలకు దామాషా పద్ధతిలో కేటాయింపులు జరపాలని గవర్నర్‌ను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. కమిషన్‌కు నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలపై ఫిర్యాదులు అందాయని, వీటిపై సత్వరమే విచారణ జరిపి నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయడంపైనా సూచనలను నివేదించామన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో కమిషన్ సెక్రటరీ కె రామశేషు, డిప్యూటీ డైరెక్టర్ కె సాంబయ్య ఉన్నారు.

## నిధుల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

అసమానతలు పెరిగాయని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయాన్ని సాధించేందుకు ఎస్‌సి సబ్‌ప్లానుకు పూర్తి నిధులను కేంద్రమే కేటాయించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసానికి నిధులు కేటాయించాలని కోరారు.

ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖపట్నం స్టీలు ప్లాంటును ప్రైవేటీకరణ అమలు నిలిపి గనులు, నిధులు కేటాయించి ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న కడప స్టీలు ప్లాంటును కేంద్రమే నిర్మించాలని, విద్యా, వైద్య సంస్థలకు నిధులు కేటాయించాలని, విశాఖపట్నంలో రైల్వేజోన్ పనులను వేగవంతం చేయాలని కోరారు.

## తదుపరి సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్

(మొదటిపేజీ తరువాయి)

మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. 1985 మార్చి 16న న్యాయవాద వృత్తిలో చేరారు. 1987 నుంచి 1990 వరకూ ముంబయి హైకోర్టులో ఆయన లా ప్రాక్టీస్ చేశారు. 1992లో నాగపూర్ బెంచ్ అసిస్టెంట్ గవర్నమెంట్ లాయర్‌గా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. 2003లో హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులై 2005లో శాశ్వత న్యాయమూర్తి అయ్యారు. 2019లో ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

# వ్యర్థ రహిత దిశగా కేరళ అడుగులు

- హరిత కర్మ సేనతో చెత్త సేకరణ
- స్థానిక సంస్థల ద్వారా ఉపాధి కల్పన

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల కవితకు కాదేది అనర్హం అన్నారు మహాకవి శ్రీశ్రీ. అలానే సంపద సృష్టించేందుకు కాదేది అనర్హమని కేరళలోని వామపక్ష ప్రభుత్వం నిరూపిస్తోంది. చెత్త నుంచి కూడా అక్కడి ప్రభుత్వం సంపద సృష్టిస్తోంది. ఆ రాష్ట్రంలో బ్రహ్మపురం డంపింగ్ యార్డు వద్ద జరిగిన ప్రమాదంతో అప్రమత్తమైన ఆ రాష్ట్ర ప్రభుత్వం మరోచోట అలాంటి సంఘటన జరగకూడదని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే రాష్ట్రాన్ని వ్యర్థ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తోంది. వేల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ పర్యావరణ రక్షణకు పాటుపడుతోంది. హరిత కర్మ సేన(గ్రీన్ యాక్షన్ ఫోర్స్) పేరుతో 37 వేల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తోంది.

**హరిత కర్మ సేన పనేమిటీ?**

రాష్ట్రంలో ఉన్న హరిత కర్మ సేన(మహిళలు) ప్రతి ఇంటి నుంచి సేంద్రీయ, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను విడివిడిగా సేకరిస్తారు. ఈ చెత్త సేకరణకు అక్కడి స్థానిక సంస్థలు కొంత డబ్బులను అందిస్తాయి. ఇలా చెత్త సేకరణ ద్వారా ప్రతి ఒక్కరూ నెలకు సుమారు రూ.15 వేల వరకు ఆదాయం అర్జిస్తున్నారు. వీరికి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, వాహనాలు, యూనిఫాం, గుర్తింపు కార్డులను స్థానిక సంస్థలే అందిస్తాయి. చెత్త సేకరణ కోసం ప్రతి ఇంటి నుంచి స్థానిక సంస్థలు రూ.100 వసూలు చేస్తాయి. సేకరించిన వ్యర్థాలను దగ్గర్లోని స్థానిక సంస్థల ఆధ్వర్యంలో నడిచే చెత్త నిర్వహణ ప్లాంట్లకు తరలిస్తారు.

చెత్త నిర్వహణ ప్లాంట్‌లో పనిచేస్తున్న మహిళలు

**రోడ్డు నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు**

కర్మచారుల నుంచి సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను రెండుగా విభజిస్తారు. రీసైకిల్ (మరలా ఉపయోగించే) అయ్యే ప్లాస్టిక్, ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌గా విభజిస్తారు. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్‌ను సేకరించి మిషన్ల ద్వారా చిన్న ముక్కలుగా చేస్తారు. వీటిని తారురోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తారు. అదేవిధంగా సిమెంట్ తయారుచేసే కంపెనీలకు గానీ అందిస్తారు. ఈ కంపెనీల్లో ఈ ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా సిమెంట్‌ను తయారుచేస్తారు. ప్రస్తుతం ప్లాస్టిక్ కాలుష్యం అత్యంత తీవ్రమైన పర్యావరణ సమస్యల్లో ఒకటిగా ఉంది. ఇలాంటి వినూత్న పరిష్కారాలు ఈ వ్యర్థాలను విలువైన వనరుగా మారుస్తున్నాయి. అలాంటి ఒక పరిష్కారమే రోడ్డు నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించడం. దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా ఖర్చు కూడా తగ్గుతోంది.

**సేంద్రీయ వ్యర్థాలతో ఎరువు**

సేంద్రీయ వ్యర్థాలను ఎరువుగా మార్చే విధానాన్ని కూడా కేరళ ప్రభుత్వం చేస్తోంది. సేంద్రీయ వ్యర్థాలను సేకరించి అక్కడి ప్లాంట్లకు పంపుతోంది. వీటిని అక్కడ కొన్ని రసాయనాలతో శుద్ధికరణ చేస్తోంది. ఈ ఎరువు తయారు కావడానికి సుమారు 45 రోజుల సమయం పడుతోంది. 100 కేజీల వ్యర్థాలకు కేవలం 15 కేజీలు మాత్రమే వస్తుంది. ఈ వ్యర్థాల ద్వారా వచ్చిన ఎరువును పట్టణాల్లో ఉండే వారు మొక్కల పెంపకం కోసం ఉపయోగిస్తున్నారు. ఈ ఎరువును పంపిణీ చేసేందుకు వారికి ఒక బుట్టను స్థానిక సంస్థలు అందిస్తాయి.

**మురుగునీటి శుద్ధి**

నగరంలో ఉన్న మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయ, భవన నిర్మాణ రంగాల్లో ఉపయోగిస్తోంది. నగరంలోని మురుగునీటికి శుద్ధి చేసే ప్లాంట్‌కు పంపుతారు. ఇక్కడ ఏడు దశల్లో శుద్ధికరణ జరుగుతోంది. వివిధ దశల్లో నీటి నుంచి వచ్చే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో పాటు ఇసుక వంటివాటిని వేరు చేస్తోంది. చివరి దశలో క్లోరినేషన్ చేస్తోంది. వీటిని వ్యవసాయంతోపాటు భవన నిర్మాణ రంగాల్లో ఉపయోగిస్తోంది.

**బ్రహ్మపురం అగ్నిప్రమాదంతో అప్రమత్తం**

కేరళ రాష్ట్రం కొచ్చిలో ఉన్న బ్రహ్మపురం డంపింగ్ యార్డులో 2023 మార్చి 2న పెద్దయెత్తున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మొత్తం 110 ఎకరాల్లో ఈ యార్డు ఉంది. ఈ అగ్ని ప్రమాదం అదుపులోకి రావటానికి సుమారు 12 రోజులు పట్టింది. ఈ సమయంలో చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడ్డారు. ఈ సంఘటనతో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. మరోసారి ఇలా జరగకుండా ఉండాలని ధృడంగా నిశ్చయించుకుంది. చెత్తను ఒకేచోట చేర్చకుండా ఉండటంతో పాటు, వచ్చిన చెత్తను ఏం చేయాలో ఆలోచించి ఈ కార్యక్రమాలను రూపొందించింది. అంతకముందు కేరళ వ్యాప్తంగా 59 డంపింగ్ యార్డులు ఉన్నాయి. ఇప్పుడు వీటిల్లో 24 యార్డులను మొత్తం ఖాళీ చేయించింది. మిగిలిన 35ను కూడా ఖాళీ చేయిస్తోంది.

## రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

కూడా మరింత ఎక్కువ సాయం కావాల్సి ఉంటుందని వివరించారు.

**ఇన్ని సవాళ్లు ఎప్పుడూ చూడలేదు**

తాను నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేశానని, అయితే ఇంత ఆర్థిక సవాళ్లు, కష్టాలు ఎప్పుడూ చూడలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం తహసీల్దార్ కార్యాలయాలు కూడా తాకట్టు పెట్టిందని, పాతికేళ్లకు మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**వృద్ధికి ఇక్కడ అనుకూలం**

రాష్ట్రంలో అతి పెద్ద సముద్ర తీరం అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, మూడు ప్రధాన పారిశ్రామిక కారిడార్లు, బ్లూ ఎకానమీ, ఆరు పెద్ద పోర్టులు, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్‌ల వంటి ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉందని వివరించారు. అలాగే హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాలకు అమరావతి అందుబాటులో ఉందని, అందుకే ఈ నాలుగు నగరాలను కలుపుతూ అభివృద్ధికి చర్యలు తీసుకుంటే వికసిత్ భారత్ కూడా సాధ్యమవుతుందని చంద్రబాబు వివరించారు.

**విభజనతో ఇక్కట్లు**

విభజనతో రాష్ట్రం సమస్యలు ఎదుర్కొంటోందని వివరించారు. గతంలో ఉమ్మడి ఎపికి కీలక ఆదాయ వనరుగా ఉన్న హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు వెళ్లిపోవడంతో రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ సంస్థలు, విద్యా వైద్య సంస్థలు, కార్పొరేషన్ల ఆస్తులు, ఆదాయం, షెడ్యూల్ 10లోని 142 సంస్థల 39,191 కోట్ల ఆస్తుల పంపకం వంటివి ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని వివరించారు. ప్రతి నెలా కచ్చితంగా చేయాల్సిన వ్యయమే అధికంగా ఉండడం, ఆ వ్యయం రాష్ట్ర సొంత ఆదాయం కన్నా ఎక్కువగా ఉండడం వల్ల కూడా సమస్యలు పెరుగుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఆదాయ లోటు గణనీయంగా పెరిగిపోతోందని ఆర్థికసంఘం దృష్టికి బాబు తీసుకువెళ్లారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,28,146 కోట్లుగా లోటు ఉంటే 2030 నాటికి 1,43,640 కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు ఆర్థిక సంఘానికి వివరించారు.

**స్థానిక సంస్థలకు వెయిటేజి**

**గ్రామీణ స్థానిక సంస్థలకు ఇచ్చే గ్రాంట్లకు నిర్దిష్టమైన**

వెయిటేజి అమలు చేయాలని చంద్రబాబు కోరారు. జనాభాకు 70 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు 20 శాతం, భౌగోళికానికి 10 శాతంగా వెయిటేజి ఉండాలని సూచించారు. పట్టణాల్లో తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, రవాణా, వీధి లైట్లు వంటి వాటికి 19,871 కోట్లు కావాల్సి ఉంటుందని, 2026-2031 మధ్య కాలంలో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు 16,181 కోట్లు అవసరమవుతాయని కోరారు.

**అమరావతికి 47 వేల కోట్లు**

రాష్ట్రంలో రాజధాని నిర్మాణానికి 47 వేల కోట్ల కేటాయించాలని చంద్రబాబు కోరారు. 2027 నాటికి రాజధాని నిర్మాణానికి పూర్తి చేసేందుకు ఈ నిధులు ఉపయుక్తంగా ఉంటాయని వివరించారు. అలాగే రాష్ట్రంలో మరో కీలకమైన ఆరు అంశాలకు అదనపు సాయం కావాలని చంద్రబాబమ అభ్యర్థించారు. పోలవరం-బనకచర్ల, తాగునీటి ప్రాజెక్టులు, ఐదు పర్యాటక హబ్‌లు (అమరావతి, విశాఖ, తిరుపతి, రాజమండ్రి, అరకు)తోపాటు తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్, క్వాంటమ్ వ్యాలీ, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్, రీజనల్ గ్రోత్ సెంటర్లకు సాయం అందించేలా చూడాలని కోరారు.

## అమెరికా నిధుల కోతతో మృత్యు ముంగిట ఆఫ్ఘన్ చిన్నారులు !

**వాషింగ్టన్ :** అమెరికా నిధుల కోత కారణంగా ఆఫ్ఘన్ చిన్నారులు మృత్యువాత పడనున్నారని యుఎస్ ఎయిడ్ అధికారి ఒకరు హెచ్చరించారు. ఆఫ్ఘనిస్తాన్‌తో సహా పలు దేశాలకు విదేశీ సాయమందించే కాంట్రాక్టులను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. ఆఫ్ఘనిస్తాన్‌లో సగానికి పైగా జనాభాకు బతకడానికి మానవతా సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అకస్మాత్తుగా నిధులను నిలిపివేయడంతో మార్చిలో అమెరికా నిధులతో చేపట్టిన కార్యకలాపాలన్నింటినీ యాక్షన్ అగైనెస్ట్ హంగర్ ఆపు చేసింది. అయితే, అత్యంత కీలకమైన సేవలందించే ఈశాన్య బాదక్‌షాన్ ప్రావిన్స్‌లో అలాగే రాజధాని కాబూల్‌లో కూడా తన సొంత బడ్జెట్‌తో ఈ సేవలను కొనసాగించింది. ఆ సేవలను కూడా ఈ నెల్లో ఆపేశారు. కాబూల్‌లో ఇలా రోగులకు ఆహారం అందించే యూనిట్ ఈ వారం మూతపడుతోంది. రోగులెవరూ అందులో లేరు. అమెరికా నిధుల కోత కారణంగా సిబ్బంది కాంట్రాక్టులు నిలిచిపోయాయి.

తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడే చిన్నారులకు యుద్ధ ప్రాతిపదికన ఆహారం అందించకపోతే వారు మృత్యు ముంగిట నిలబడే ముప్పు చాలా ఎక్కువగా వుందని యాక్షన్ అగైనెస్ట్ హంగర్ ఆఫ్ఘనిస్తాన్ డైరెక్టర్ కొబో రిట్‌వెల్డ్ మీడియాకు చెప్పారు. ఆకలి అనే ఈ మహమ్మారిపై మనం పోరాటం జరపకపోతే ప్రజలు ఆ ఆకలిబాధలతోనే చనిపోతారని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది తీవ్రమైన పోషకాహారం లోపంతో ఆఫ్ఘనిస్తాన్‌లో 35లక్షలకు పైగా చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఇది 20శాతం పెరిగింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఘర్షణలు, తాలిబన్‌తో 20ఏళ్ళకు పైగా సాగిన యుద్ధం, పెరిగిన దారిద్ర్యం, వాతావరణ ముప్పులు ఇవన్నీ కలిసి ఆఫ్ఘనిస్తాన్ తీవ్రమైన మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి దోహదపడ్డాయి. గతేడాది అమెరికా అందించిన మొత్తం సాయంలో 43శాతం ఆఫ్ఘనిస్తాన్‌కే అందింది.

## అమెరికా వీడి వెళ్లాలనుకుంటే డబ్బు, విమాన టిక్కెట్

- ట్రంప్ ఆఫర్

**వాషింగ్టన్ :** అమెరికాలో అక్రమంగా నివసిస్తూ, తమకు తాముగా దేశం విడిచి వెళ్లాలనుకునే ఇమ్మిగ్రెంట్లకు కొంత డబ్బు ఇచ్చి, విమాన టిక్కెట్‌ను కొనిపెట్టాలనుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. ఒకవేళ అలా వెళ్ళిన వారిలో ఎవరైనా మంచిగా వుంటే వారిని తిరిగి సక్రమ పద్ధతిలో వెనక్కి తీసుకురావాలని కూడా అనుకుంటున్నట్లు చెప్పారు. ఫాక్స్ నోటిసియాస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంగళవారం ట్రంప్ పై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెద్ద ఎత్తున అక్రమంగా నివసిస్తున్నవారిపై ట్రంప్ ప్రభుత్వం కొరడా ఝళిపిస్తోంది. దేశం నుండి హంతకులను బయటకు వెళ్ళగొట్టడంపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. తమకు తాముగా దేశం విడిచి వెళ్ళే కార్యక్రమానికి సంబంధించి ట్రంప్ కొన్ని వివరాలు తెలియచేశారు. వారికి స్టయిఫండ్ ఇవ్వాలనుకుంటున్నాం. కొంత నగదు, విమాన టిక్కెట్ ఇస్తాం. ఒకవేళ వారు మంచిగా వుంటే వారితోకలిసి పనిచేయాలనుకుంటే సాధ్యమైనంత త్వరగా వారిని సక్రమ పద్ధతుల్లో తిరిగి దేశంలోకి రప్పించుకుంటామని ట్రంప్ చెప్పారు. ట్రంప్‌ను ఇంటర్వ్యూ చేస్తున్న వ్యక్తి రాచెల్ కంపోస్ డఫీ ఈ సందర్భంగా ఒక వీడియో చూపించారు. 20ఏళ్ళకు పైగా అమెరికాలో అక్రమంగా జీవిస్తున్న మెక్సికన్ వ్యక్తిని ఆ వీడియోలో చూపిస్తూ ఆ వ్యక్తి పిల్లలందరూ అమెరికన్ పౌరులేనని తెలిపారు. ఇలా అక్రమంగా ఈ దేశంలో వుంటున్నవారు ఎవరైనా నేరాలు చేస్తే వారిని వారి దేశాలకు పంపేయాలని ఆ వ్యక్తి వ్యాఖ్యానించాడు. ఆ వ్యక్తిని మీరు దేశం నుండి పంపివేస్తారా అని ప్రశ్నించగా, లేదు, అతను ప్రమాదంలో వున్నాడని అనుకోవడం లేదని ట్రంప్ బదులిచ్చారు.

**మీకోసం**

వంట నూనెను నిల్వ ఉంచే డబ్బాలో గానీ, బాటిల్‌లో గానీ నాలుగు లేదా ఐదు లవంగాలను వేసి ఉంచితే నూనె వాసన రాకుండా ఉంటుంది.

**జీవన సౌరభం**

లక్ష్య సాధనలో అంతరాయాలు కలిగే కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ ముందుకు పోవాలి.

JEEVANA జీవన the family

## తెలివి

సీతారామాపురం అనే గ్రామంలో సత్యం అనే పశువుల వ్యాపారి నివసించే వాడు. ఊరిలో సత్యమంటే అందరికీ నమ్మకం. పశువులు గురించి సత్యంకు మంచి అవగాహన ఉంది. ఊరిలో ఎవరు పశువులు కొనాలన్న, అమ్మాలన్న సత్యంను ఆశ్రయించేవారు. ప్రతిఫలంగా అతనికి కొంత ధనం ఇచ్చేవారు.

ఒకసారి ఆ ఊర్లో మోతుబారి రైతు ధర్మయ్య కూతురికి పెళ్లి నిశ్చయం అయ్యింది. సమయానికి డబ్బులు అందక పోవడంతో ధర్మయ్య తన దగ్గరున్న పాడి గేదెలను అమ్మాలనుకున్నాడు. సత్యాన్ని సాయం కోరాడు.

ఆ పాడి గేదెలను సత్యం సంతకు తోలుకెళ్లాడు. పదిహేను గేదెలు అమ్ముడయ్యాయి. పెద్దమొత్తంలో సొమ్ము చేతికి వచ్చింది. ఇంతలోనే చీకటి పడింది. వీలైనన్ని గేదెలను అమ్మాలన్న ధ్యాసలో ఉన్న సత్యం చీకటిపడుతున్న విషయం గమనించలేదు. చీకటి పడితే అచ్యుతాపురంలో దొంగల బెడద ఎక్కువ. ఎలాగైనా గేదెలు అమ్మిన డబ్బులు ధర్మయ్యకి భద్రంగా చేర్చాలని సత్యం ఓ ఉపాయం ఆలోచించాడు.

దారి మధ్యలో కొంతమంది బందిపోట్లు సత్యంను అడ్డుకున్నారు. డబ్బులు ఇవ్వమని బెదిరించారు. తన దగ్గర దమ్మిడి లేదని కావాలంటే వెతుక్కోమ్మని సత్యం వాళ్లతో గట్టిగా అన్నాడు. బందిపోట్లు ఎంత వెదికినా సత్యం దగ్గర సొమ్ములు దొరకలేదు. వెళ్లిపొమ్మని వదిలేశారు.

ధర్మయ్య ఇంటికి చేరుకున్న సత్యం, అమ్ముడైన పదిహేను గేదెల సొమ్ముని అతనికి అప్పజెప్పాడు. దారిలో బందిపోట్లు అడ్డగించిన విషయం కూడా చెప్పాడు. అంతా విన్న ధర్మయ్య 'బందిపోట్ల కళ్ళు ఎలా కప్పావు సత్యం?' అని అడిగాడు.

'దారిలో ఇలాంటి ఆపద వస్తుందని ముందుగా నా దగ్గరున్న సొమ్ము ఐదు భాగాలు చేసి ఐదు గేదెల మెడల్లో ఉన్న గంటల్లో కట్టాను. అలా మీ డబ్బు సురక్షితంగా మీకు చేర్చాను' అని సత్యం తాను చేసిన పని గురించి చెప్పాడు. సత్యం తెలితేటలను మెచ్చుకున్న ధర్మయ్య అధిక మొత్తం ముట్టచెప్పాడు.

– రాళ్లబండి సంగం నాయుడు,
జరజాపుపేట, నెల్లిమర్ల,
విజయనగరం,
94909 35258.

## నేను గీసిన బొమ్మ

అవిష కొసరాజు,
1వ తరగతి,
రుస్తోమ్జి ఇంటర్నేషనల్ స్కూల్,
థానె, మహారాష్ట్ర.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

# 'అభివృద్ధి' రాష్ట్రంలో కుల రక్కసి

**భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశమని చెప్పే పాలకులు, గుజరాత్‌ని మాత్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా కీర్తిస్తారు. మోడీ ముఖ్యమంత్రిగా అక్కడ జరిగిన అభివృద్ధి దేశంలో మరెక్కడా జరగలేదని గప్పాలు పలుకుతారు. అయితే వాళ్లు చెప్పే అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాల్లో కాదు; అగ్రకుల అహంకారంతో నిమ్న కులాల అణిచివేత అక్కడ విపరీతంగా పెరిగిపోయింది. కులం పేరుతో షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రజలు నిత్యం వేధింపులకు గురవుతున్నారు. రాష్ట్రంలో 7 శాతం జనాభా మాత్రమే ఉన్న వీరి ఓటు బ్యాంకుపై పాలకులు పెద్దగా ఆసక్తి చూపరు. దీంతో మోడీ గారి ఏలుబడి నుండి వీరిపై దాడులు పెరిగిపోయాయి.**

32 ఏళ్ల శైలేష్‌భాయ్ చెన్వా. దినసరి కూలీ చేసుకుని జీవిస్తున్నాడు. గుజరాత్ ఉత్తర ప్రాంతం ఇదార్ నగరంలోని వడోల్ గ్రామంలో ఉంటాడు. అతను పనికి వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ముఖాన్ని ఓ గుడ్డతో కప్పుకుని వెళుతున్నాడు. అతను వేసుకున్న బనీనుని దాటుకుని ఒంటిపై నీలం రంగు, నల్లగా కమిలిన దెబ్బలు బయటికి స్పష్టంగా కనిపిస్తున్నాయి. అతనేమీ అనారోగ్యంతో బాధపడడం లేదు. అయినా ఆ గాయాలు, ముఖాన్ని దాచుకోవడం వెనుక శైలేష్‌కి జరిగిన ఘోర అవమానం ఉంది.

2025 మార్చి 11న ఎప్పటిలాగే శైలేష్ పనికి వెళ్లాడు. వచ్చేటప్పుడు అగ్రవర్ణ ఠాగూర్ల గుంపు అతన్ని కిడ్నాప్ చేసింది. దారుణంగా కొట్టింది. గాయపర్చింది. ఒళ్లంతా రక్తం కారుతున్న శైలేష్‌కి ఎందుకు తనని కొడుతున్నారో కూడా తెలియదు. బాధతో మూలుగుతున్న అతన్ని చూసి కూడా ఆ గుంపు ఆవేశం తగ్గలేదు. శైలేష్ ఒంటిపై బట్టలన్నీ విప్పించి నగ్నంగా ఊరంతా తిప్పారు. ఆ రోజును తలుచుకుంటూ శైలేష్ ఇలా చెప్పాడు. 'నన్ను బాగా కొట్టి, క్షమాపణ లేఖ రాయించుకున్నారు. ఆ తరువాత నగ్నంగా ఊరేగించారు. ఇంకోసారి ఠాగూర్ మహిళలతో మాట్లాడావో ఊరుకోం అని హుకుం జారీచేశారు. ఒంటిపై బట్టలు లేకుండా ఊళ్లో అందరి ముందూ అలా తిప్పుతుంటే ఎంత బాధనిపించిందో మాటల్లో చెప్పలేను. ఒక జంతువులా భావించేంత నరకం అనుభవించాను. ఆ దారుణాన్ని ఆపడానికి ఎవరూ ముందుకురాలేదు. అందుకే నా ముఖం ఇప్పటికీ ఎవరికీ చూపించలేకపోతున్నాను' అంటున్న శైలేష్ చేసిన నేరం – ఠాగూర్ మహిళతో తలెత్తి మాట్లాడడం.

**పెళ్లి రోజున అవమానం**

కిషన్‌భాయ్ సెన్మాది మరో అనుభవం. 2022లో అతనికి వివాహం నిశ్చయమైంది. ఎంతో సంతోషకరమైన పెళ్లిరోజున జీవితంలో మర్చిపోలేని చేదు అనుభవం అతనికి ఎదురైంది. ఆ పరిస్థితిని కిషన్ ఇలా చెబుతున్నాడు. 'ఆగస్టులో నా పెళ్లి రోజున వధువు ఇంటికి బయల్దేరాను. పూలతో నన్ను అలంకరించారు. మేళతాళాలతో ఊరేగింపు ప్రారంభమైంది. సాంప్రదాయంగా వస్తున్న గుర్రపు స్వారీ ఎక్కి కూర్చున్నాను. అది ఠాగూర్ల కుర్రాళ్లు సహించలేకపోయారు. కులం పేరుతో తిడుతూ బలవంతంగా నన్ను దించేశారు. వాళ్లు నమ్మే మనుస్మృతి, మమ్మల్ని పురుగుల్లా, తెగుల్లా, పరాన్నజీవుల్లా అభివర్ణించింది. అందుకే అలా ప్రవర్తిస్తున్నారు. ఈ వివక్షని ఎన్నాళ్లు భరించాలి? ఇక వారి ఆటలు చెల్లవు..' అంటూ ఆవేశంగా చెబుతున్నాడు.

**కిషన్‌లో ఈ ఆవేశం అప్పుడు లేదు**

ఆ రోజు గుంపు తనపై దాడి చేస్తున్నప్పుడు 'జీవితంలో ఇంకోసారి వాళ్లపై తిరగబడకూడదు' అనుకున్నాడు. కానీ ఆ అవమానం పదే పదే గుర్తుకొచ్చి మనసు తొలిచేస్తున్నప్పుడు నెల తరువాత వాళ్లపై కేసు ఫైల్ చేయాలని పోలీసు స్టేషనుకు వెళ్లాడు. అయితే అక్కడ కిషన్ ఫిర్యాదు తీసుకోవడానికి పోలీసులు సిద్ధంగా లేరు. సామరస్యంగా సమస్యని పరిష్కరించుకోమని తిప్పి పంపేశారు. "మాకు న్యాయం జరగాలంటే కోర్టు గుమ్మం ఎక్కడమే పరిష్కారమని మేం భావించాం" అని కిషన్ నిరాశావాదంతో చెబుతున్నాడు.

గ్రామ పెద్ద 60 ఏళ్ల సుఖాభాయ్ తన కళ్లెదుట ఇట్లాంటి ఎన్నో దారుణాలు చూశానని చెబుతోంది. 'మా బతుకులు హీనంగా తయారయ్యాయి. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. రేపొద్దున అగ్రవర్ణాల వారు మమ్మల్ని చంపేసినా ఎవరికీ పట్టదు' అంటూ ఆమె గద్గద స్వరంతో మాట్లాడింది.

**అమిత్‌షా దత్తత గ్రామంలో ...**

బిలేశ్వర్ గ్రామాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దత్తత తీసుకున్నారు. ఆ గ్రామం ప్రత్యేకతలుగా ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీయల్ భవనాలను చూపిస్తారు. 2024 జనవరి 29న అక్కడో దారుణం జరిగింది. పశువులు పోషించుకునే గీతాబెన్ ఇంటింటికీ వెళ్లి పాలు పితికి అమ్ముకుంటుంది. ఆ రోజు కూడా ఒక ఇంటి దగ్గర పాలు పితుకుతోంది. అక్కడికి దగ్గరలో కొంతమంది ఠాగూర్ కుర్రాళ్లు ఆడుకుంటున్నారు. బర్రెలు బెదురుతాయని వాళ్లని పక్కకి వెళ్లి ఆడుకోమ్మని ఆమె చెప్పింది. అంతే! ఆమెపై వాళ్లు విరుచుకుపడ్డారు. కులం పేరుతో నానా మాటలు అన్నారు. అడ్డువచ్చిన గీతాబెన్ కొడుకును కూడా కొట్టారు. పోలీసుల రాకతో గొడవ సద్దుమణిగింది. అయితే మరుసటి రోజు 200 మందికి పైగా గీతాబెన్ ఉంటున్న కాలనీకి వెళ్లి, ఇళ్లపై దాడులు చేశారు. రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో గీతాబెన్ కుటుంబంతో సహా చాలామందికి గాయాలు అయ్యాయి. 'ఇంత జరిగినా పోలీసులు కేసు ఫైల్ చేయలేదు. అసలు ఇప్పటివరకు దాడిలో పాల్గొన్నవారిని అరెస్టు చేయలేదు. పైగా నేను ఎఫ్ఐఆర్ నమోదు చేసిన గంటల వ్యవధిలోనే ఆ గుంపుతో కౌంటర్ ఎఫ్ఐఆర్ పెట్టించారు' అని గీతాబెన్ చెబుతోంది.

**పశువులని చూస్తే భయం**

ఈ దాడులు ఇప్పుడు, అప్పుడు అని కాదు; ఎప్పుడూ జరుగుతూనే ఉంటున్నాయి అనేందుకు మరో ఉదాహరణ ఉంది. ఇదార్‌లోని చిత్రోడి గ్రామంలో ఉంటున్న పత్తి రైతు సోమ్‌భాయ్ చెన్వా, పశువులని చూస్తే చాలు తెగ భయపడిపోతున్నాడు. ఒక రైతుగా పశువులను ఇష్టపడే స్థితి నుంచి భయపడే స్థితికి పరిస్థితులు దిగజారాయి. ఆర్నెల్ల క్రితం అతని పొలంలోకి అగ్రవర్ణాలకు చెందిన పశువులను తోలారు. ఇదేమిటని సోమ్‌భాయ్ ప్రశ్నించాడు. అదే అతను చేసిన పెద్ద తప్పు. వేధింపులు, దాడులు, కులం పేరుతో దూషించడం నిత్యం సోమ్‌భాయ్ ఎదుర్కొంటున్నాడు. అంతకు ముందు 2019లో 65 ఏళ్ల దహ్యాబెన్ వంకర్‌పై ఠాగూర్ల గుంపు దాడిచేసింది. గాలిపటాల పందెంలో ఆమె మనవడు ఠాగూర్ల కుర్రాళ్లని ఓడించడం ఆమె చేసిన తప్పు. కొంతమంది పెద్దల మద్దతుతో దహ్యాబెన్ కేసు ఫైల్ చేసింది. అయితే ఆరేళ్లు గడుస్తున్నా ఆమెకి న్యాయం జరగలేదు. గతేడాది డిసెంబరులో జరగాల్సిన విచారణ కూడా నిందితులు హాజరుకాలేదని జరగలేదు.

ఇలా గుజరాత్‌లో పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా నిమ్న కులాలపై దాడులు జరుగుతున్నాయి. వేలల్లో ఘటనలు జరుగుతున్నా, వందల్లో కూడా కేసులు నమోదు కావడం లేదు. నమోదైన వాటిలో న్యాయం జరిగేవి అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. అధికారం, డబ్బు, హోదాకి తోడు అగ్రకులం పేరుతో సాటి మనిషిని హింసించడం అక్కడ నిత్యకృత్యమైంది. చట్టం నేరమని చెబుతున్నా, పట్టించుకోని నిర్లక్ష్యం పాలకుల నరనరాన జీర్ణించుకుపోయింది.

## రజనీకాంత్ కోసమే... : శివరాజ్‌కుమార్

'జైలర్' సినిమాను రజనీకాంత్ కోసమే చేశా. చిన్నప్పటి నుంచి ఆయన్ను చూస్తూనే ఉన్నా. ఆయన మా కుటుంబంలోని వ్యక్తిలాగే అనిపిస్తారు. అడగ్గానే ఒక్క క్షణం ఆలోచించకుండా ఒప్పేసుకున్నా. ఆయన నాకు తండ్రిలాంటివాడు. అందుకే ఎంత చిన్న పాత్రయినా సరే రెడీ అని చెప్పాను. కథేంటి కూడా అడగలేదు. వాళ్లే పిలిచి మరీ కథంతా చెప్పారు. ఏదేమైనా సరే, నేను యాక్ట్ చేస్తానని భరోసా ఇచ్చా. కానీ నా లుక్, రోల్ అంత బాగా వర్కవుట్ అయిందనేది నాకిప్పటికీ అర్థం కాదు. సినిమా రిలీజయ్యాక దేశ విదేశాల నుంచి నా ఫ్రెండ్స్ ఫోన్ చేసి అదిరిపోయిందని పొగిడారు. నేను చేసిందే రెండు సీన్లు కదరా అంటుంటే అయినా కూడా సూపర్ అని మెచ్చుకున్నారు. అమ్మతోడు...నేనంత గొప్పగా ఏమి చేశానో నాకిప్పటికీ అర్థం కాదు. సిగరెట్ పట్టుకుని నడిచావ్, టిష్యూ డబ్బా తన్నావు... అంతకుమించి ఏం చేశావ్? అని నా భార్య ఇప్పటికీ దెప్పి పొడుస్తుంది. బహుశా అదే కారణమేమో!. గుడ్ లుక్స్ వల్ల కావొచ్చు. ఈ విషయంలో డైరెక్టర్ నెల్సన్, మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్, నన్ను బాగా చూపించిన కెమెరామెన్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. 'జైలర్ 2'లో కూడా నేను నటిస్తున్నా' అని కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ అన్నారు. రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన 'జైలర్' సినిమా విడుదలై రెండేళ్లయ్యింది. అప్పట్లో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులు కొల్లగొట్టింది. ఈ సినిమాలో అతిథిపాత్రల్లో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ బాగా నటించి మెప్పించారు. కర్నాటకలో జరిగిన ఓ ఈవెంట్‌కు హాజరైన సందర్భంగా మాట్లాడుతూ శివరాజ్ కుమార్ పై విధంగా స్పందించారు.

## 'శంబాల' మేకింగ్ వీడియో

ఆది సాయికుమార్ నటిస్తున్న 'శంబాల' చిత్రం నుండి తాజాగా మేకింగ్ వీడియో విడుదలైంది. ఓ మిస్టిక్ వరల్డ్‌లో రూపొందుతున్న ఈ సినిమాని యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. ఇందులో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించనున్నారు.

## దిల్‌రాజు ఏఐ స్టూడియో

నిరంతరం కొత్తదనానికి ప్రాధాన్యత ఇచ్చే నిర్మాత దిల్‌రాజు మరో సరికొత్త నిర్ణయాన్ని తీసుకున్నారు. సినిమాల్లో అధునాతన టెక్నాలజీని వాడేందుకు వీలుగా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ) స్టూడియో ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటించారు. మారుతున్న టెక్నాలజీ, ట్రెండ్‌కి తగ్గట్టు కొత్తగా సొంత కంపెనీ ప్రారంభించబోతున్నట్లుగా పేర్కొన్నారు. తెలుగు సినిమాల్లో ఏఐ టెక్నాలజీకి సంబంధించిన పనులు చేసే క్వాంటమ్ ఏఐ గ్లోబల్ సంస్థతో కలిసి కొత్తగా స్టూడియోను ప్రారంభించబోతున్నట్లుగా దిల్‌రాజు ఓ వీడియో ద్వారా తెలిపారు. సినిమా ప్రస్థానం మొదలైన 1913 నుంచి ఇప్పటివరకూ ఎలాంటి మార్పులు వచ్చాయనేది ఇందులో చూపించారు. పూర్తివివరాలు మే నాలుగోతేదీన వెల్లడిస్తామని పేర్కొన్నారు. దిల్‌రాజు తాను నిర్మించే సినిమాలతోపాటుగా టాలీవుడ్‌లోని ఇతర చిత్రాల్లో గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ సహా పలు విభాగాల్లో ఏఐ సాంకేతికను ఉపయోగించబోతున్నారు. దీని ద్వారా ఎలాంటి మార్పులు జరగబోతున్నాయనేది త్వరలోనే తెలియనుంది.



## మంచి నిర్ణయమే తీసుకున్నా

**నిధి అగర్వాల్**

'ఈ ఏడాది నాకు తిరిగి పుంజుకున్న సంవత్సరంలా అనిపిస్తుంది. ఎందుకంటే 'హరి హర వీరమల్లు' సినిమా కోసం ఐదేళ్లుగా ఎదురు చూస్తున్నా. దానికి సీక్వెల్ ఉండటం నాకు కలిసొచ్చిన విషయం. ఈ సినిమా ఐదేళ్లుగా నిర్మాణంలో ఉంది. అందువల్ల కొత్త ప్రాజెక్టులపై నేను సంతకం చేయలేకపోయా. అయితే నేను సరైన నిర్ణయం తీసుకున్నానా? లేదా అనేది ఆలోచించిన రోజులు ఉన్నాయి. సినిమా ఆలస్యమైనందున ప్రేక్షకులు నన్ను మరచిపోతారనే భయాన్ని కొందరు ప్రసారం చేశారు. నా చుట్టూ ఉన్న వాళ్లు కూడా అలాంటి ఆలోచనలను ప్రోత్సహించారు. అయినా నేను నా వరకూ సినిమా పూర్తయ్యే వరకూ ఎలాంటి రూమర్స్ గురించి పట్టించుకోకుండా పనిచేస్తున్నా. చిన్నప్పుడు నటి కావాలని కోరుకున్నా. ఇప్పుడు గుర్తింపు వచ్చింది. పెద్ద సినిమాల్లో అవకాశాలు రావటం బోనస్‌గా భావిస్తున్నా' అని కథానాయిక నిధి అగర్వాల్ అన్నారు. పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా, నిధి అగర్వాల్ కథానాయికగా తెరకెక్కుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది. మొదటి పార్టు మే 9న విడుదల కానుంది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే.

## 10 రోజులు కష్టపడ్డా..: తమన్



'పుష్ప 2' కోసం నేను 10 రోజులపాటు కష్టపడ్డా. మూడు వెర్షన్లలో గ్రౌండ్ మ్యూజిక్ ఇచ్చా. టీమ్‌కి అది నచ్చింది కూడా. కాకపోతే ఫైనల్‌గా డిఎస్పీ, సామ్ సీఎస్ ఇచ్చిన మ్యూజిక్‌ను ఓకే చేశారు. అయినా సరే నాకేం బాధ లేదు. అందరి ఒప్పందంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు' అని సంగీత దర్శకుడు తమన్ అన్నారు. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' మూవీ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా ఆదరణకు నోచుకుంది. ఈ సినిమా విడుదలకు ముందు తాను కూడా మ్యూజిక్ ఇచ్చానని తమన్ చెప్పారు. తమన్ పేరు ఎక్కడా లేదు. అసలేమి జరిగిందనేది ఓ ఇంటర్వ్యూలో పై విధంగా తమన్ స్పందించారు.

# ఢిల్లీ సూపర్ గెలుపు

**రాజస్తాన్‌పై విజయంతో మళ్లీ టాప్‌లోకి క్యాపిటల్స్**

**న్యూఢిల్లీ:** ఈ సీజన్ ఐపిఎల్‌లో తొలి సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. రాజస్తాన్ రాయల్స్–ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య బుధవారం జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. సూపర్ ఓవర్‌కు ముందు ఇరుజట్లు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 188పరుగులకే పరిమితమయ్యాయి. తొలుత ఢిల్లీ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 5వికెట్ల నష్టానికి 188పరుగులు చేయగా.. ఛేదనలో భాగంగా రాజస్తాన్ జట్టు 4వికెట్ల నష్టానికి 188పరుగులే చేసింది. 189పరుగుల ఛేదనలో భాగంగా ఢిల్లీ రాజస్తాన్ జట్టు చివరి ఓవర్లో 9పరుగులు చేయాల్సిన దశలో కేవలం 8పరుగులే చేసింది. చివరి బంతికి 2పరుగులు చేస్తే రాజస్తాన్‌దే గెలుపు అనుకున్న దశలో ఢిల్లీ బౌలర్ స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు. రాజస్తాన్ బ్యాటర్లు జైస్వాల్(51), నితీశ్ రాణా(51) అర్ధసెంచరీలతో రాణించినా మ్యాచ్‌ను గెలిపించలేకపోయారు. ఢిల్లీ బౌలర్లు స్టార్క్, అక్షర్, కుల్దీప్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అంతకుముందు ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు అభిషేక్ పోరెల్, కెఎల్ రాహుల్ రాణించారు. అభిషేక్(49) ఒక్క పరుగు తేడాతో అర్ధసెంచరీని మిస్ చేసుకోగా.. కెఎల్ రాహుల్ 38పరుగులతో రాణించాడు. దీంతో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ నిర్ణీత 20ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. రాజస్థాన్ బౌర్లలో ఆర్చర్‌కు రెండు, తీక్షణ, హసరంగ తలో వికెట్ పడగొట్టారు.

అభిషేక్ పోరెల్ (49 పరుగులు)

**పాయింట్ల పట్టిక**

| జట్టు | ఆ | గె | ఓ | పా | నె.ర. |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 6 | 5 | 1 | 10 | +0.74 |
| గుజరాత్ | 6 | 4 | 2 | 8 | +1.08 |
| బెంగళూరు | 6 | 4 | 2 | 8 | +0.67 |
| పంజాబ్ | 6 | 4 | 2 | 8 | +0.17 |
| లక్నో | 7 | 4 | 3 | 8 | +0.08 |
| కోల్‌కతా | 7 | 3 | 4 | 6 | +0.54 |
| ముంబయి | 6 | 2 | 4 | 4 | +0.10 |
| రాజస్తాన్ | 7 | 2 | 5 | 4 | -0.71 |
| సన్‌రైజర్స్ | 6 | 2 | 4 | 4 | -1.24 |
| చెన్నై | 7 | 2 | 5 | 4 | -1.27 |

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్ రన్‌రేట్

**స్కోర్‌బోర్డు...**

**ఢిల్లీ ఇన్నింగ్స్:** ఫ్రేజర్ (సి)జైస్వాల్ (బి)ఆర్చర్ 9, అభిషేక్ పోరెల్ (సి)రియాన్ పరాగ్ (బి)హసరంగ 49, కరణ్ నాయర్ (రనౌట్) హసరంగ/సందీప్ శర్మ 0, కెఎల్ రాహుల్ (సి)హెట్‌మైర్ (బి)ఆర్చర్ 38, స్టబ్స్ (నాటౌట్) 34, అక్షర్ పటేల్ (సి)ధృవ్ జురెల్ (బి)తీక్షణ 34, అశుతోష్ శర్మ (నాటౌట్) 15, అదనం 9. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 188పరుగులు. **వికెట్ల పతనం:** 1/34, 2/34, 3/97, 4/105, 5/146 **బౌలింగ్:** ఆర్చర్ 4–0–32–2, దేశ్‌పాండే 3–0–38–0, సందీప్ శర్మ 4–0–33–0, తీక్షణ 4–0–33–1, హసరంగ 4–0–38–1, రియాన్ పరాగ్ 1–0–6–0.

**రాజస్తాన్ ఇన్నింగ్స్:** జైస్వాల్ (సి)స్టార్క్ (బి)కుల్దీప్ 51, సంజు (రిటైర్డ్ హర్ట్) 31, రియాన్ పరాగ్ (బి)అక్షర్ 8, నితీశ్ రాణా (ఎల్‌బి)స్టార్క్ 51, జురెల్ (రనౌట్) అక్షర్/రాహుల్ 26, హెట్‌మైర్ (నాటౌట్) 15, అదనం 6. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 188పరుగులు. **వికెట్ల పతనం:** 1/76, 2/112, 3/161, 4/188 **బౌలింగ్:** స్టార్క్ 4–0–36–1, ముఖేశ్ 3–0–31–0, మోహిత్ శర్మ 4–0–38–0, విప్‌రాజ్ 1–0–13–0, అక్షర్ 3–0–23–1,కుల్దీప్ 4–0–33–1. స్టబ్స్ 1–0–12–0

**ఐపిఎల్‌లో నేడు**

**ముంబయి ఇండియన్స్ X సన్‌రైజర్స్ హైదరాబాద్**
వేదిక: ముంబయి; రాత్రి 7.30గం॥లకు

## సురుచికి స్వర్ణం

- మను, సౌరభ్‌కూ పతకాలు
- ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్

**లిమా(పెరూ):** ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లో భారత యువ షూటర్లు సత్తా చాటారు. మహిళల విభాగంలో సురుచి ఇందర్ సింగ్, మను భకర్‌తోపాటు పురుషుల విభాగంలో సౌరభ్ చౌదరి పతకాలను చేజిక్కించుకున్నారు. బుధవారం జరిగిన మహిళల 10మీ. ఎయిర్ పిస్టోల్ ఫైనల్లో సురుచి ఇందర్ సింగ్ స్వర్ణ పతకాన్ని, మను బకర్ రజత పతకాల్ని సాధించారు. 18ఏళ్ల సురుచి 582పాయింట్లతో మూడో స్థానంలో, మను 578పాయింట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరారు. ఇక ఫైనల్లో సురుచి 243.6పాయింటతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా.. 1.3పాయింట్ల వ్యత్యాసంతో రెండు ఒలింపిక్ పతకాల విజేత మను రెండో స్థానానికి పరిమితమై రజత పతకానికే పరిమితమైంది. ఇక పురుషుల 10మీ. ఎయిర్ పిస్టోల్ విభాగంలో మను కాంస్య పతకం చేజిక్కించుకున్నాడు. 2022 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లోనూ పతకం సాధించాడు.

## జాతీయ హాకీ ఛాంపియన్ పంజాబ్

- ఫైనల్లో మధ్యప్రదేశ్‌పై గెలుపు

**ఛండీగఢ్:** 15వ జాతీయ సీనియర్ పురుషుల హాకీ టైటిల్‌ను పంజాబ్ జట్టు చేజిక్కించుకుంది. మంగళవారం రాత్రి జరిగిన ఫైనల్లో పంజాబ్ జట్టు 4–1గోల్స్ తేడాతో మధ్యప్రదేశ్‌ను చిత్తుచేసింది. పంజాబ్ తరఫున జుగ్‌రాజ్ సింగ్(30, 49వ ని.)లో రెండు గోల్స్, జస్కర్ సింగ్(38వ ని.), మణిందర్ సింగ్(46వ ని.) ఒక్కో గోల్స్ కొట్టారు. ఇక మధ్యప్రదేశ్ తరఫున ఏకైక గోల్‌ను ప్రతాప్ లక్రా(28వ ని.)లో చేశాడు. పంజాబ్ కెప్టెన్ హార్దిక్ సింగ్ మాట్లాడుతూ.. ప్రారంభం నుంచి ప్రత్యర్థి జట్టుపై దాడి చేయడంతోనే గెలుపు సాధ్యమైందని తెలిపాడు. ఇక ఉత్తరప్రదేశ్ జట్టు 5–1గోల్స్ తేడాతో మణిపూర్‌ను చిత్తుచేసి మూడో స్థానంలో నిలిచింది. యుపి జట్టులో కుష్వాహ్ సౌరభ్(29, 49వ ని.), శరదానంద్(35వ ని.), దీప్ అతుల్(48వ ని.), శివం ఆనంద్(60వ ని.) ఒక్కో గోల్ కొట్టగా.. మణిపూర్ తరఫున ఏకైక గోల్‌ను రబీచంద్రన్ 45వ ని.లో చేశాడు.

## ఒలింపిక్స్ క్రికెట్ వేదికను ప్రకటించిన ఐసిసి

**దుబాయ్:** 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్ వేదికలను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) బుధవారం ప్రకటించింది. దక్షిణ కాలిఫోర్నియాలో ఉన్న పొమోనా సిటీలో క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు ఐసిసి తెలిపింది. సుమారు 128 ఏళ్ల తర్వాత మళ్లీ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మహిళలు, పురుషుల విభాగాల్లో ఆరేసి జట్లు టి20 ఫార్మాట్‌లో పోటీపడనున్నాయి. లాస్ ఏంజిల్స్‌కు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొమోనా సిటీలోని ఫెయిర్‌గ్రౌండ్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ కోసం క్రికెట్ వేదికను ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు ఐసిసి చైర్మెన్ జే షా తెలిపారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68